తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-4-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 64 పేజీలు: 12 వెల: 8.00



2_5-4pg2exHMNWJQE.qxd 05/Apr/26 12:01 AM Page 1





శనివారం కర్ణాటక సింధనూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేష్

# ఓటమే సక్సెస్‌కు సోపానం

>> చేశారని ఆయన గుర్తు చేశారు. వారి రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. "పెద్దాయనను జైలులో పెట్టగానే, మనకు ఈ రాజకీయాలు అవసరమా? అని నా భార్య బ్రాహ్మణి నన్ను అడిగింది అని లోకేశ్ చెప్పారు. 'అందుకు తాను ఒకటే సమాధానం చెప్పానన్నారు. ప్రపంచంలో ఉన్న తెలుగోళ్లంతా మనకు అండగా నిలబడ్డారని బదులిచ్చానని' ఆయన వివరించారు. తెలుగు ప్రజలు ఎక్కడున్నా, వారికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేశ్ భరోసా ఇచ్చారు.

## రాజధానిపై వైసీపీ వైఖరిలో మార్పులేదు: బొత్స



**విజయవాడ,ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని విషయంలో వైసీపీ వైఖరిలో ఏలాంటి మార్పలేదని శాసనమండలిలో ఆ పార్టీ విపక్షనేత బొత్స సత్యనారాయణ మరోసారి స్పష్టం చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపినప్పటికీ... వైసీపీ మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకోదన్నారు.తాము అమరావతి రాజధానికి వ్యతిరేకంగా కాదని,తమ దృష్టిలో అమరావతి తమకు కేవలం శాసన రాజధాని మాత్రమేనని బొత్స స్పష్టం చేశారు.శాసన రాజధానే కీలకంగా గుర్తించబడుతుందన్నారు.శాసనరాజధాని అస్దిత్వాన్ని తాము దెబ్బతీయలేదన్నారు. ఈ విషయంలో టీడీపీ ప్రజలను పక్కదోవ పట్టిస్తుందన్నారు.అమరావతికి ప్రాధాన్యతను ఇస్తూ తద్వారా మూడు రాజధానుల విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. కేవలం అమరావతి కోసమే రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. ఇంత భారీ మొత్తాన్ని ఒకే చోట వెచ్చించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము అమరావతికి వ్యతిరేకం కాదని, కేవలం రాజధాని అభివృద్ధి పేరుతో జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. అమరావతి ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం వేగంగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో తాము ప్రత్యామ్నాయ మార్గాల గురించి ఆలోచించాల్సి ఉంటుందని హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం వికేంద్రీకరణ పేరుతో అమరావతి, విశాఖపట్నం, కర్నూలులను మూడు రాజధానులుగా ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించేందుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత సాధిం చడంతో పాటు, పనులను వేగవంతం చేస్తోంది. అమరావతి రైతులకుక్రమంగా కౌలు చెల్లించిందెవ్వరో ఆలోచించాలన్నారు. అమరావతి మాకు ప్రయారిటీ కాదని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.అమరావతి మాకు శాసన రాజధాని మాత్రమేనని పదే.పదే అన్నారు. అమరావతి పనులను కూటమి ప్రభుత్వం వేగంగా పూర్తి చేయాలని మాజీమంత్రి బొత్స విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు అమరావతిని జాప్యం చేస్తే మేం ఇంకో ఆలోచన చేస్తామని బొత్స పేర్కొన్నారు. అమరావతికి మేం వ్యతిరేకం కాదు కానీ అమరావతి పేరిట జరిగే అవినీతికి మాత్రమే మేం వ్యతిరేకంమని మాజీమంత్రి బొత్స తెలియజేశారు.



## భగ్గుమన్న కంటైనర్: ఆహుతైన ఆటోలు రూ.32 లక్షల ఆస్తి నష్టం

**బంగారుపాళ్యం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మధ్యాహ్నాపు వేళ..భోజనం కోసం ఓ డాబాలో ఆపి వెళ్ళిన కంటైనర్ నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కంటైనర్ పూర్తిగా దగ్ధమైన సంఘటన చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో చోటు చేసుకుంది.సిఐ శ్రీనివాసులు కథనం మేరకు వివరాలిలా..బీహార్ రాష్ట్రానికి చెందిన సుమన్(29) అనే కంటైనర్ లారీ డ్రైవర్ బెంగళూరు నుండి ఆటోలను కంటైనర్ ద్వారా జార్ఖండ్‌కు ఎగుమతి చేస్తున్న నేపథ్యంలో మండలంలోని బెంగళూరు-చెన్నై జాతీయ రహదారి పక్కన కేజీ సత్రం వద్ద హర్యానా డాబాలో కంటైనర్‌ను ఆపి భోజనం కోసం వెళ్ళగా..కంటైనర్ నుండి ఆకస్మికంగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతంతో కంటైనర్ పూర్తిగా దగ్ధం కావడంతో పాటు కంటైనర్‌లో రవాణా చేస్తున్న ఎనిమిది ఆటోలు కూడా దగ్ధమయ్యాయి.ఈ ప్రమాదంలో దగ్ధమైన వాహనాలు విలువ సుమారు రూ.32 లక్షలు నష్టం వాటిల్లినట్లు ఆయన తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హోరా హోరీ

>> అమెరికా, ఇజ్రాయెల్‌లకు చవిచూపిస్తామని బదులిచ్చింది. ఇదిలా ఉంటే ఒకేరోజు రెండు అమెరికా ఫైటర్‌జెట్ విమానాలను కూల్చివేసిన ఇరాన్ చమురుక్షేత్రాలు, నీటి శుద్ధికేంద్రాలే లక్ష్యంగా శనివారం కూడా దాడులునిర్వహించింది. గల్ఫ్‌దేశాల్లోని గ్యాస్,చమురు కేంద్రాలు, అమెరికా స్థావరాలే లక్ష్యంగా క్షిపణులు,డ్రోన్లతో తెగబడుతోంది. అదేవిధంగా ఇరాన్‌పై దాడులకు నాయకత్వం వహిస్తున్న ఇజ్రాయెల్ ఆస్తులను కూడా లక్ష్యంగా చేసుకుంది ఇరాన్. ఇజ్రాయెల్‌కు చెందిన ఒక వాణిజ్యనౌకపై డ్రోన్‌తో దాడిచేసి ధ్వంసంచేసామని ఇరాన్ ఐఆర్‌జిసి వెల్లడించింది. ఎంఎస్ సీ ఇషికా అనే వాణిజ్యనౌకను మా డ్రోన్లతో ధ్వంసంచేసామని ఇరాన్ రేడియో ప్రకటించింది. ఇరాన్‌లోని ఖుజెస్థాన్‌ప్రావిన్స్‌లో ఉన్న పెట్రోకెమికల్ కంపెనీలపై అమెరికా ఇజ్రాయెల్‌లు దాడులుచేసి బాంబుల వర్షం కురిపించాయి. అలాగే ఇరాన్‌లోని బుషెహర్ అణువిద్యుత్‌కేంద్రంపైనా ఇజ్రాయెల్ ఫైటర్‌జెట్‌లు దాడులుచేసాయి. 48 గంటలే మీకు గడువు త్వరగా ఒప్పందానికి రాకుంటే ఇరాన్‌లోని అణువిద్యుత్‌కేంద్రాలను ధ్వంసంచేస్తామని ఇరాన్‌ను సమూలంగా నాశనంచేసామని అమెరికా చేస్తున్న ప్రకటనలకు ధీటుగానే ఇరాన్‌కూడా స్పందిస్తోంది. అమెరికాకు చెందిన ఎంక్యూ-1 డ్రోన్ ను ఐఆర్‌జిసి దళాలు కూల్చివేసాయి. అంతేకాకుండా శాశ్వతపరిష్కారమే యుద్ధం ముగింపునకు పరిష్కారం అని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ ఆరాగ్చి స్పష్టంచేసారు. ఇదిలా ఉంటే శత్రుదేశాలకు సంబంధించిన 160కిపైగా డ్రోన్లను కూల్చివేసామని ఇరాన్‌కమాండర్‌ప్రకటించారు. హర్మూజ్ జలసంధితోపాటు గల్ఫ్‌ఆఫ్ ఓమన్,రెడ్‌సీలనుకలిపే బాబ్ ఎల్ మండెబ్ జలసంధిని కూడా మూసివేస్తామని ఇరాన్ ప్రకటించింది. హౌతీల సాయంతో ఆ జలసంధిని మూసివేస్తామని రాకపోకలు నిలిపివేయడంజరుగుతుందని అమెరికా అవమానకర రీతిలో దిగిరావాల్సిందేనని ఇరాన్ హెచ్చరించింది. కాగా యుద్ధం కారణంగా ఇరాన్‌లో 3500 మంది, ఇజ్రాయెల్‌లో 19మంది చనిపోయారని ఐక్యరాజ్యసమితి మానవతా విభాగం ప్రకటించింది. గల్ఫ్‌దేశాల్లో కీలకంగా ఉన్న యుఎఇపై 450కిపైగా క్షిపణులు, రెండువేలకుపైగా డ్రోన్లతో దాడులుచేసినట్లు ఇరాన్‌ప్రకటించింది. అలాగే అమెరికా, ఇజ్రాయెల్‌లకు కీలకంగా ఉన్న టెక్‌రంగంపైనా దాడులుచేస్తామని హెచ్చరించిన ఇరాన్ బహ్రెయిన్‌లోని అమెజాన్ డేటా సెంటర్‌పైనా దాడులుచేసింది. మొత్తంగాచూస్తుంటే ఇరాన్‌కు మద్దతుగా ఇపుడు చెచెన్యా దళాలు కూడా సిద్ధంఅవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అమెరికా రష్యా ఇరాన్‌కు సహకరిస్తున్నదన్నఆరోపణలుచేస్తోంది. అదేవిధంగా రష్యాకు చెచెన్యా మిత్రదేశంగానే ఉంది. అందువల్ల ఇపుడు ఇరాన్‌కు మద్దతుగాకదనరంగంలోకి కూడా దిగుతున్నట్లు అంచనా. అమెరికా వేలాదిమంది సైనికులను ఇరాన్‌పై దాడికోసం పశ్చిమాసియాకు తరలించడంతో ఇపుడు ఇతర దేశాల్లో కూడా నిరసన పెరుగుతోంది. అందుకు తగ్గట్టుగానే గల్ఫ్‌దేశాలపై ఇరాన్ దాడులుచేస్తోంది. మొత్తంగాచూస్తే ట్రంప్ ఇచ్చిన 48 గంటల గడువును ఇరాన్ ఏమాత్రం లక్ష్యపెట్టకుండా తన దాడులతో ముందుకుపోతోంది.

# ఇక వడివడిగా అమరావతి

>> వారానికి రూ. 941 కోట్ల విలువైన పనులు పూర్తి కావాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే వర్షా కాలంలో పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంది కాబట్టి ఆలోగానే చేపట్టాల్సిన పనులను జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఎక్కువ ప్రాజెక్టులను చేపడుతున్న నిర్మాణ సంస్థలు మరింతగా దృష్టిని కేంద్రీకరించి పనులు చేయాలన్నారు. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజధాని నిర్మాణమనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దు ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములువుతున్నట్టే. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు. కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీదక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపాలి. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్టను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశిం చిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే..ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ ఇంకా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతీ నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**నిర్మాణ సామాగ్రికి రక్షణ కల్పించడంలో నిరక్ష్యమెందుకు?:** సమీక్ష సందర్భంగా ఇటీవల రాజధాని ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదాల ఘటన ప్రస్తావనకు వచ్చింది. నిర్మాణ సామాగ్రికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ సంస్థల నిరక్ష ్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయన్నారు. ఘటన జరిగిన తర్వాత కాంట్రాక్టు సంస్థలు కానీ అధికారులు కానీ తగిన రీతిలో స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతీ అంశాన్ని వక్రీకరించేలా కొందరు రాజకీయం చేస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జరగరాని ఘటనలు జరిగితే వెంటనే అలెర్ట్ చేయాలని ఆదేశించారు. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేందుకు, బురద జల్లేందుకు, కుట్రలు పన్నేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఆయా నిర్మాణ సంస్థలు కూడా ప్రాజెక్టు మేనేజర్లుగా సమర్థులను నియమించుకోవాలని సూచించారు. సరైన వాళ్లని నియమించుకోకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తాను అనుమతించనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా కలెక్టర్లకు ఆదేశాలు:** రాజధాని పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక, గ్రావెల్ కొరత కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగే పరిస్థితి రాకూడదని సీఎం స్పష్టంచేశారు. కృష్ణా జిల్లాలో ఫారెస్ట్ అధికారుల కారణంగా గ్రావెల్ సరఫరాలో కొంత ఇబ్బంది ఉందని.. జిల్లా కలెక్టర్ పరిస్థితిని అర్థం చేసుకుంటున్నా... ఫారెస్ట్ అధికారులతోనే అసలు సమస్య వస్తోందనే విషయం సమావేశంలో సీఎం దృష్టికి వచ్చింది. దీనిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ వంటివి గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని.. ఎవరి ఒత్తిళ్లకూ గురి కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరైనా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నాకు చిన్న కుర్చీ చాలు
### పెద్దలపై గౌరవ భావాన్ని చాటుకున్న లోకేష్

**విజయవాడ,ఏప్రిల్ 4,ప్రభాతవార్త ప్రతినిధి:** పెద్దలపై తనకున్న గౌరవాన్ని ఏపీ మంత్రి నారా లోకేష్ మరోసారి చాటుకున్నారు. కర్ణాటకలో పర్యటిసు _న్న ఆయన సింధనూరులో ఎన్టీఆర్ విగ్రహా విష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ కోసం నిర్వాహకులు వేదికపై ప్రత్యేకంగా పెద్ద కుర్చీ వేశారు. పక్కనే కేంద్ర మంత్రి కుమార స్వామి సాధారణ కుర్చీలో ఆసీనులయ్యారు. ప్రత్యేక కుర్చీలో కూర్చోవాలని లోకేష్‌కు కేంద్ర మంత్రి సూచించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన లోకేష్ పెద్దవాళ్ళు మీరే ఆ కుర్చీలో కూర్చోవాలి' అని సవినయమంగా చెప్పారు. అయినా కుమారస్వామి వినకపోవడంతో లోకేష్ సాధారణ కుర్చీ వేయించుకున్నారు. పెద్దలపట్ల గౌరవప్రదంగా వ్యవహరించి లోకేష్ అభిమానుల మనసు చూరగొన్నారు.

## 28 జిల్లాలతో కొత్త మ్యాప్

>> తాజాగా ఈ సంఖ్య 28 కి చేరింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, అధికారిక మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా చేర్చడం ఈ ప్రకటనలో కీలక పరిణామం.

## సినీ పరిశ్రమకు మరింత ప్రోత్సాహం

>> జరుగుతున్నాయని, చిత్ర పరిశ్రమకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సింగిల్ విండో విధానం ద్వారా షూటింగ్ అనుమతులను వేగంగా జారీ చేస్తు న్నామని తెలిపారు. కేవలం షూటింగ్‌లకే పరిమితం కాకుండా, ఏపీలో శాశ్వత మౌలిక సదుపాయాల కల్పన జరగాలని మంత్రి ఆకాంక్షించారు. తిరుపతి, వైజాగ్, అమరావతి ప్రాంతాల్లో స్టూడియోల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనికి అవసరమైన భూములను కేటాయించేందుకు హామీ ఇచ్చారు. రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్ల నిర్మాణానికి ముందుకొచ్చే వారికి ప్రభుత్వం నుంచి పూర్తి తోడ్పాటు ఉంటుందని భరోసా ఇచ్చారు.సినీ పరిశ్రమను ఆదుకునే క్రమంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే సానుకూల నిర్ణయాలు తీసుకుందని మంత్రి గుర్తు చేశారు. భారీ బడ్జెట్ చిత్రాలకు అవసరమైన మేరకు టికెట్ రేట్లు పెంచుకునే అవకాశం కల్పిస్తూ సహకరిస్తున్నామన్నారు. చిన్న చిత్రాలకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సినీ మరియు రంగస్థల కళాకారులను గౌరవించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. త్వరలోనే నంది అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తామని, అలాగే నంది నాటకోత్సవాల నిర్వహణకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. దీనిపై ఇప్పటికే లోతైన అధ్యయనం జరుగుతోందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా కళాకారుడు కావడంతో ఈ రంగంపై వారికి ప్రత్యేక అవగాహన, శ్రద్ధ ఉన్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. మన రాష్ట్రానికి సినీ పరిశ్రమ తరలివచ్చి, ఇక్కడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా సినీ ప్రముఖులకు పిలుపునిచ్చారు.

## మండుతున్న ఎండలు

**విజయవాడ,ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో శనివారం ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యాయి. మరో రెండు రోజులు ఎండల తీవ్రతతో పాటు అక్కడక్కడ వాతావరణం చల్లబడి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శనివారం నెల్లూరు(జి) గూడూరులో 41.2 డిగ్రీల తిరుపతి(జి) రేణిగుంటలో 41.1డిగ్రీల కృష్ణా(జి) పెద్దపారుపూడిలో 40.9 డిగ్రీల, చిత్తూరు(జి) నగరిలో 40.4 డిగ్రీల మన్యం(జి) వీరఘట్టంలో 40.3 డిగ్రీల, విజయనగరం(జి) గుర్లలో 40.1 డిగ్రీలపల్నాడు(జి) గురజాల39.8 డిగ్రీల నంద్యాల(జి) గుల్లదుర్తి, కర్నూలు(జి) తోవిలో 39.7డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ఎండ తీవ్రత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడగాలుల వీస్తున్నందున మహిళలు, పిల్లలు, వృద్ధులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# దర్శనమో తిరుమలేశా!

>> భక్తులకు పదిగంటల సమయం దర్శనాలకు పడుతోందంటే తిరుమలలో కొందరు అధికారుల పనితీరు ఏ పాటిదో తెలుస్తుంది. తిరుమల కొండపై ముగ్గురు అధికారుల పర్యవేక్షణలోనే పెత్తనం సాగుతుండటంతో ఎవరికివారే అన్న చందంగా తయారైందని టిటిడి ఉద్యోగుల వాదనలు. భక్తులు క్యూలైన్లలో ప్రవేశించినప్పటినుండి ఆలయంలోపలకు చేరుకునే వరకు ఎంత సమయం పడుతుందనే పర్యవేక్షణ కూడా లేకపోతోండటం దేనికి సంకేతమనేది భక్తులనుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతా బాగానే జరుగుతోంది.వైకుంఠమ్1 లో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నాలుగైదు గంటల్లోనే భక్తులకు దర్శనం చేయిస్తున్నామని కొందరు టిటిడి అధికారులు సిఎం చంద్రబాబునాయుడును మెప్పించి నమ్మించడంలో దిట్టగా మారారు. బుధవారం తమిళనాడుకు చెందిన నలుగురు భక్తులు 300 రూపాయలు దర్శనం ఆన్‌లైన్ టిక్కెట్‌లతో మధ్యాహ్నం 1గంటకు క్యూలైన్‌లోకి ప్రవేశిస్తే ఆ రోజురాత్రి 8గంటలకు ఆలయం వెలుపలకు వచ్చారంటే వారి కష్టాలు దేవుడెరుగు. ఇదే విషయాన్ని ఆ భక్తులు ఆలయం వెలుపల బహిరంగంగా అసహనం చెందడం విశేషం. అంతా గారడీలా కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చుని విజిలెన్స్ విభాగం, ఐటి విభాగం ఉద్యోగులు మాటలు చెప్పడం తప్ప ప్రత్యక్షంగా సమస్యలు తెలుసుకునే పరిస్థితిలో లేరంటే ఆశ్చర్యంలేదు. రోజువారీగా ఎంతమందికి దర్శనం చేయించామని చెప్పుకోవడం తప్ప ఎంతవరకు భక్తులకు దర్శన కష్టాలు తప్పుతున్నాయనేది తెలుసుకోలేకపోవడం తిరుమలలో కొందరు అధికారుల అత్యుత్సాహంగా మారిందని ఉద్యోగుల ఆరోపణలు. మరీ నిజంగా ఎఐ విధానంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులు ఏ లెక్కలు వేసుకుంటున్నారనేది మాత్రం వారికే ఎరుక. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి రోజుకు 90వేలమంది వరకు భక్తులు వస్తుండగా వారిలో విఐపి బ్రేక్ దర్శనాల భక్తులు, శ్రీవాణి బ్రేక్ దర్శనాల భక్తులకు తప్ప మిగిలిన వారందరికీ మహాలఘులోనే జయవిజయుల వరకే అనుమతించి ఎక్కడో దూరం నుండి దేవదేవుని దర్శనం చేయిస్తున్నారు. క్షణకాల దర్శనం కోసం ప్రతి భక్తుడు గంటలుతరబడి నిరీక్షణ తప్పడంలేదు.సంతృప్తికర దర్శనమ్ మాట ఎలా ఉన్నా ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తులు సంతోషంగా తిరిగి వెళ్ళాలనే సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు మాత్రం టిటిడి అధికారులు మాటల్లోనే అమలుచేస్తున్నారు.రోజుకు సరాసరి 60వేలమంది భక్తులు దాటితేనే ఆలయం వెలుపల కిలోమీటర్లు దూరం క్యూలైన్లు బారులు తీరి భక్తులు గంటల తరబడి నిరీక్షిస్తుండటం పరిపాటిగా మారింది.ఈ నిరీక్షణకు చెక్‌పెట్టాలని ఎఐ అమలుతీరు కమాండ్ కంట్రోల్‌తో సరిపెట్టేస్తున్నారు. ఆలయానికి చేరుకునే క్యూలైన్లు చేరువచేయాలని గతంలో అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు.

**తప్పని నిరీక్షణ కష్టాలు:** సాధారణరోజుల్లోనే లక్షమంది భక్తులు కొండపైకి వస్తే వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కోకంపార్టుమెంట్‌లో 400మంది లెక్కన 25వేల మంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్యభక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాలమీదుగా ఆక్టోపస్ భవనం, శిలాతోరణం, పాపవినాశనం మార్గంవరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి గంటలుగంటలు నిరీక్షించి చేరుకోవాల్సి ఉంది. 40వేలమంది భక్తులు దాటితేనే ఇక క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపిస్తాయి. ఇక్కడ ఎండకు,వానకు సామాన్యభక్తుల కష్టాలు వర్ణనాతీతం. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతంరోజుల్లో ఏకంగా 16నుండి 20గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలు, కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ దర్శనాలు, సామాన్య భక్తులకు సర్వదర్శన టైమ్‌స్లాట్ దర్శనాలు, సాధారణ సర్వదర్శనం దర్శనాలు అనుమతిస్తున్నారు. టిటిడి అధికారులు తిరుమలలో ముగ్గురు అధికారులు తమదైన రీతిలో ఇవేమీ పట్టించుకోకుండా తమదారి తమదనే రీతిలో సామాన్యభక్తులకు దర్శనంలో చుక్కలు చూపిస్తున్నారనే వాదనలు ఉన్నాయి.

# మహిళా సాధికారతకు 10 సూత్రాలు

>> ఆకాంక్ష. హక్కు అని, అయితే రాష్ట్రంలో దాదాపు 12 లక్షల కుటుంబాలు సంతాన వైఫల్యంతో పలు సమస్యలకు గురవుతున్నారని, ఈ సమస్యకు పరిష్కారంగా అట్టి కుటుంబాలకు సంతానోత్పత్తి సేవల్ని ఉచితంగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. సాలీనా 50,000కుటుంబాలకు ఈ సేవల్ని ఉచితంగా అందజేసే విధంగా ప్రభుత్వం తగు చర్యల్ని తసుకుంటుందన్నారు. దేశంలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ సేవలకు శ్రీకారం చుడతామని మంత్రి తెలిపారు. ఇందు నిమిత్తం దేశంలో తొలిసారిగా మాతృత్వ పథకం కింద సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ రిప్రొడిక్టివ్ హెల్త్‌ను ఏర్పాటు చేస్తామ న్నారు. దీంతో పాటు ఈ సేవలకు సంబంధించి 6 నెలల డిప్లొమా కోర్సు, సంవత్సరం పాటు సాగే అడ్వాన్స్‌డ్ కోర్సులను ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో సాలీనా దాదాపు నాలుగు వేల మంది ప్రసూతి వైద్యులు పట్టాలు పుచ్చుకుంటున్నారని, వారికి సంతానోత్పత్తి సేవలందిం చడంలో నైపుణ్యాన్ని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పిన్న వయసులో గర్భధారణ, పౌష్టికాహార లోపం, అధిక సంఖ్యలో సిజేరియన్ జననాలు, భారీ స్థాయిలో మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, తరచుగా ప్రసవాల కారణంగా మాతృ మూర్తులు అనారోగ్యానికి గురవడాన్ని గుర్తించిన ప్రభుత్వం పరిష్కార లక్ష్యాలను నిర్దేశించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రస్తుతం మహిళలకు 70శాతం వరకు జరుగుతున్న కుటుంబ నియంత్రణ ఆపరేష న్లను ఐదేళ్లలో 50 శాతానికి తగ్గించాలన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో 68శాతం వరకు సిజేరియన్లు జరుగుతున్నాయని,వీటిని ఐదేళ్లలో 40 శాతానికి తగ్గించాల్సిన అవసరముందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నొక్కి వక్కాణించారు. రాష్ట్రంలో పిన్న వయసులో గర్భ ధారణ దాదాపు 9 శాతంగా నమోదవుతోందని, దీన్ని 3 శాతానికి తగ్గించడాన్ని లక్ష ్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు.

## మాచర్ల ఘటన నిందితుడిని అరెస్టు చేయండి: సీఎం ఆదేశం

>> నమోదు చేసి బాధితురాలిని వైద్య పరీక్షల కోసం గుంటూరు జీజీహెచ్ కు తరలించినట్టు సీఎం వివరించారు. అదనపు ఎస్పీ నేతృత్వంలో నిందితుణ్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించి కొందరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు వివరించారు.పంచాయితీరాజ్ శాఖలో కార్యాలయ సబార్డినేట్‌గా పనిచేస్తున్న మహిళ ఇంట్లోకి ఒక అగంతకుడు చొరబడి అత్యాచారానికి పాల్పడినట్లు సీఎంకు అధికారులు తెలిపారు. అయితే కేసుకు సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి బాధితురాలిని వైద్య పరీక్షలకోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలించినట్టు సీఎం వివరించారు. అదనపు ఎస్పీ నేతృత్వంలో నిందితుణ్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించి కొందరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు వివరించారు.

## హైదరాబాద్-విజయవాడ ఒక్క గంటలోనే..

>> దించనున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రయాణించే ఉద్యోగులు వ్యాపారవేత్తలకు ఈ ఫ్లైట్‌లు అనుకూలంగా ఉండనున్నాయి. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రయాణికుల సంఖ్య గత కొంతకాలంగా స్థిరంగా పెరుగుతున్నందున , విమానయాన సంస్థలు తమ సేవలను విస్తరించాయి. నూతన సర్వీసుల కోసం టికెట్ బుకింగ్‌లు ఇప్పటికే ప్రారంభించారు. విమానయాన సంస్థల అధికారిక వెబ్‌సైట్లు లేదా ట్రావెల్ పోర్టల్స్ ద్వారా ముందుకు టికెట్లు రిజర్వ్ చేసుకోవచ్చు. సెలవులు సీజన్‌లో చివరి నిమిషంలో టికెట్ ధరలు పెరగవచ్చునని పరిశీలిస్తే ముందస్తు బుకింగ్ చేయడం ప్రయాణికులకు మంచిది. విజయవాడ విమానాశ్రయ అభివృద్ధిలో రన్‌వే విస్తరణ, కొత్త టెర్మినల్ పనులు వేగంగా సాగుతున్నాయి. దీని ద్వారా రాష్ట్ర రాజధాని ప్రాంతానికి మరిన్ని నగరాలను కనెక్ట్ చేయడం లక్ష్యంగా పెట్టబడింది. భవిష్యత్తులో దుబాయ్, సింగపూర్ వంటి అంతర్జాతీయ రూట్‌లకు కూడా కొత్త ఫ్లైట్‌లు ప్రారంభించే అవకాశం ఉంది. ఈ కొత్త విమానా రాకతో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల ప్రజలకు హైదరాబాద్ ప్రయాణం మరింత సులభం అవుతుంది. కేవలం ఒక గంటలో నగరానికి చేరుకోవచ్చు. దీంతో సమయం కాపాడుకుంటారు. రైళ్లు, బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉండే సందర్భాల్లో ఈ ఫ్లైట్‌లు ప్రయాణికులకు పెద్ద ఉపశమనం లభిస్తుంది.

## సింగిల్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతారా?

>> వివరణను పార్టీ అధిష్ఠానం సిఎం చంద్రబాబు ముందు పెట్టింది. ఈ క్రమంలో కొందరు నేతల ప్రవర్తనను ఉద్దేశించి చంద్రబాబు శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎవరినైనా సస్పెండ్ చేస్తామని స్పష్టం చేశారు. కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని పణంగా పెట్టేందుకు సిద్ధంగా లేమని హెచ్చరించారు. "గీత దాటి ప్రవర్తించే వారిని ఇక భరించేది లేదు. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే పునరాలోచన లేకుండా సస్పెండ్ చేసేస్తా. క్రమశిక్షణతో సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉండాలనుకోవాలి. ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలనుకుంటున్నారా.. మీరే తేల్చుకోవాలి " అని చంద్రబాబు గట్టి హెచ్చరికలిచ్చారు.నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఇటీవల ఏకంగా పది గంటల పాటు ఎస్పీ ఛాంబర్లో బైఠాయించారు. పల్నాడు జిల్లా పోలీసు సెల్ న్యాయ సలహాదారుగా తాను సూచించిన పేరును ఎందుకు ఆమోదించలేదని, ఆర్డర్ కాపీ చేతిలో పెట్టేవరకూ బయటకు రానని ఎస్పీ బి.కఅష్ణారావుతో వాగ్వాదం పెట్టుకున్నారు. జిల్లా పోలీసు సెల్ న్యాయ సలహాదారుగా రామినేని ప్రసాద్ పేరును సిఫారసు చేస్తూ తాను ఒక లేఖను ఎస్పీ కార్యాలయానికి ఎనిమిది నెలల కిందట పంపానని, ఇంతవరకు దానిపై సంతకం ఎందుకు చేయలేదని ఎస్పీని ఎమ్మెల్యే నిలదీశారు.

విచారణ చేసి సంతకం చేస్తానని ఎస్పీ చెప్పినా వినిపించుకోలేదు. దాంతో ఎస్పీ అక్కడ నుంచి వెళ్లిపోయారు. పావుగంట తర్వాత తిరిగి వచ్చి, సిఫారసు లేఖపై సంతకం చేసి డీజీ కార్యాలయానికి పంపారు. అయినా ఎమ్మెల్యే కదల్లేదు. ప్రసాద్‌ను నియమించినట్లు ఉత్తర్వులు చేతిలో పెట్టేవరకూ కదిలేది లేదన్నారు. అది తన చేతిలో లేదని, ఉన్నతాధికారులు చేయాలని చెప్పినా వినిపించుకోలేదు. మంత్రులు లోకేష్, అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా పట్టించుకోలేదు. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు సీరియస్‌గా తీసుకుని,టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ను తదుపరి చర్యలకు ఆదేశించారు.

## వారం - వర్జ్యం

05-04-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రేవతి కార్తె
తదియ ఉ.12.01
విశాఖ రా12.09
వర్జ్యం : తె.4.37 - ఉ.6.24
దు.సా.4.38-సా.5.27
శుభసమయం:ఉ.10.00-11.00
రాహుకాలం సా.4.30-6.00

## వారాఫలం

**మేషం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృషభం:**నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు. మాట మీద నిలబడే వ్యక్తిగా మంచిపేరు సంపాదిస్తారు.

**మిథునం:**సేవా కార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు. శుభకార్యాల విషయాలలో మీ నిర్ణయాలు వర్ణనీయాంశమౌతాయి.

**కర్కాటకం :**మీ వ్యక్తిగత రహస్యాలు కాపాడుకోవడానికి ప్రాధాన్యతనిస్తారు. విలువైన వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:**స్థిర చరాస్తుల అమ్మకాలలో, కొనుగోలులో మెలుకువలు పాటించండి. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :**శ్రమించని వాళ్లకు హోదాలు లభించడం మీకు ఆశ్చర్యం కలిగిస్తుంది. మీ శ్రమకు తగిన ఫలితం ఉండదు.

**తుల :**ఎంతో కొంత ధనలాభం మాత్రం ఊరట కలిగిస్తుంది. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:**వ్యర్థమైన ఖర్చులు, ప్రయాణాలు, అర్థం లేని గొడవలు, పంచాయితీలు, విలువైన సమయాన్ని హరిస్తాయి.

**ధనుస్సు:** రహస్య పెట్టుబడి పెట్టిన వ్యవహారాలు న్యాయపరమైన చిక్కుల్లో పడతాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మకరం:**జీవితభాగస్వామి సహకారాలు కీలక సమయంలో మీకు అండగా నిలుస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కుంభం:**ఏకపక్ష నిర్ణయాలు ఏకపక్ష వాదన ఆధారంగా నిర్ణయాలు చేయవద్దు. వ్యాపారాలు లభిస్తాయి.వాహన సౌలభ్యం.

**మీనం :** వృత్తి, ఉద్యోగాలలో బదిలీ సమస్యగా మారవచ్చు. ఆర్థికంగా కనీస అవసరాలకు లోటు ఉండదు.వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

5-4Pg3exHMNWJQE 3 GNT_5-4Pg3exHMNWJQE.qxd 05/Apr/26 12:04 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-4-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 64 పేజీలు: 12 వెల: 8.00



భగ్గుమన్న కంటైనర్ ఆహుతైన ఆటోలు రూ.32 లక్షల ఆస్తి నష్టం 2లో

వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముడి చక్రస్నానం 9లో


# ఇక వడివడిగా అమరావతి



శనివారం అమరావతి నిర్మాణ పనులపై కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో చర్చిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి నారాయణ, అధికారులు

### అవి బిల్డింగ్‌లు కావు.. రాజధాని సౌధాలు

### గ్రీన్‌ఛానెల్ ద్వారా ఇసుక, గ్రావెల్

### ప్రభుత్వశాఖలు, అధికారులు సమన్వయంతో పని చేయాలి

### నిర్మాణ పనులపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేసి తీరాల్సిందేనని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి చేసి ప్రధానితో ప్రారంభోత్సవం చేస్తామని, ఈ మేరకు పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా కాం ట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు అధి కారులు కూడా పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశిం చారు. రాజధాని నిర్మాణ పనులను ఓ కాంట్రాక్ట్ వర్క్ అన్నట్టుగా భావించవద్దని చరిత్రలో భాగస్వాములు అవుతున్నట్టుగా భావిం చాలన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన వివిధ కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి చంద్ర బాబు సమావేశమయ్యారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు ఉండగా వాటిల్లో రూ. 50, 943కోట్ల పనులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు సీఎంకు వివ రించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌలిక సదు పాయలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో మొత్తంగా 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారని అధికారులు తెలిపారు. అలాగే ఏ నిర్మాణ సంస్థ ఎంత మేర పనులు చేసింది...లక్ష్యాన్ని ఎంత మేరకు చేరుకున్నారనే విషయంలో పనుల వారీగా సీఎం చర్చించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరు పట్ల సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిర్మాణ పనులకు అవసరమైన మ్యాన్‌పవర్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నా యని కాంట్రాక్టర్లు సీఎం దృష్టికితెచ్చారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా చాలా మంది కార్మికులు వెళ్లారని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పారు. స్థానికంగా నైపుణ్యమున్న మ్యాన్ పవర్ ఎంత వరకు అందుబాటులో ఉంటుందో చూసి వినియో గించుకోవాలని సీఎం సూచించారు.రాజధాని పనుల్లో ఎంత మెషినరీని వినియోగిస్తున్నారనే అంశం పైనా సీఎం ఆరా తీశారు. రాజధాని పనుల్లో 5,580 మెషినరీ అవసరముండగా ప్రస్తుతం 3767 మెషనరీ ఉందని అధికారులు వివరించారు. ఇవి కాకుండా హాట్ మిక్స్ 16, వెట్ మిక్స్ మెషిన్లు 36, ఆర్ఎంసీ మిషన్లు 34 ఉన్నాయని తెలిపారు. వారం, నెల వారీగా టార్గెట్‌లు పెట్టుకుని రాజధాని పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం జరు గుతున్న పనులను నిర్దేశించుకున్న టార్గెట్లను విశ్లేషిస్తే >>2





# హోరా హోరీ

### అమెరికా ఎంక్యూడ్రోన్ కూల్చివేసిన ఇరాన్

### బుషెహర్ అణువిద్యుత్‌కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి

### ఇరాన్ పెట్రో కెమికల్ కంపెనీలే అమెరికా, ఇజ్రాయెల్‌ల టార్గెట్

### 48 గంటల గడువు మాత్రమే మిగిలిందని హెచ్చరించిన ట్రంప్

**టెహ్రాన్,టెల్అవీవ్,వాషింగ్టన్, ఏప్రిల్ 4:** పశ్చిమాసియాలో నెలరోజులు దాటి ఇరాన్‌యుద్ధం మరింతగా ముదురుతోంది. ఇక 48 గంటలే మీకు గడువు ఉందని ఆపై హర్మూజ్ జలసంధిని ఎలా తెరిపించాలో మాకు తెలుసు అంటూ ట్రంప్ ఇచ్చిన వార్నింగ్‌లను ఇరాన్ బేఖాతరుచేస్తోంది. క్షేత్రస్థాయిలో భూతల దాడులకు దిగితే ఎ లా ఉంటుందో మేం కూడా >>2

## మాచర్ల ఘటన నిందితుడిని అరెస్టు చేయండి: సిఎం ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల పట్టణంలో ఓ ప్రభుత్వ ఉద్యో గినిపై ఆగంతకుడు అత్యాచార ఘటనలో త్వరితగతిన నిందితుణ్ని అరెస్టు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు అధికా రులను ఆదేశించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మహిళలపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితు ల్లోనూ ఉపేక్షించేది లేదని చెప్పాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పంచాయి తీరాజ్ శాఖలో కార్యాలయ సబార్డినేట్‌గా పనిచేస్తున్న మహిళ ఇంట్లోకి ఒక అగం తకుడు చొరబడి అత్యాచారానికి పాల్పడి నట్లు సీఎంకు అధికారులు తెలిపారు. అయితే కేసుకు సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే కేసు >>2

## హైదరాబాద్-విజయవాడ ఒక్క గంటలోనే..

**విజయవాడ ఏప్రిల్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్ నుంచి విజయవాడ, కృష్ణా, గుంటూరు జిల్లాలకు వెళ్లే ప్రయాణీకులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది.ప్రయాణాన్ని త్వరగా పూర్తి చేసేందుకు మరిన్ని విమాన సీర్వసులను అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే ఈ దిశలో కేంద్రం నిర్ణయం తీసు కుంది. కొత్త విమానాలు ఏప్రిల్ 10 నుంచి ఏప్రిల్ 17 నుండి అందుబాటులోకి రాను న్నాయి.విజయవాడ నుంచి హైదరాబాద్ మధ్య ప్రయాణికుల సంఖ్యలో గణనీ యమైన వృద్ధిని దృష్టిలో ఉంచుకుని, విమా నయాన సంస్థలు కొత్త ఫ్లైట్ సర్వీసులను ప్రారంభించనున్నాయి. వేసవి సెలవులు, వ్యాపార అవసరాల కారణంగా ఈ మార్గంలో డిమాండ్ ఎక్కువగా ఉం డటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఉన్న ఫ్లైట్లు సరిపోక పోవ డంతో ఈ కొత్త సర్వీసులు ప్రయా ణికులకు మరింత సౌకర్యాన్ని అం >>2

## సింగిల్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతారా?

### ఆలోచించుకోండని ఎమ్మెల్యేలకు సూచన

### ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారంపై సిఎం చంద్రబాబు ఆగ్రహం

**విజయవాడ, ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలను కుంటున్నారా..మీరే తేల్చుకోవాలి అని సిఎం చంద్రబాబు గట్టి హెచ్చరికలిచ్చారు. పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నా డు ఎస్పీ కార్యాలయంలో లీగల్ అడ్వైజర్ నియామక ఘటనపై టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ను కలిసి అరవింద బాబు నిన్న వివరణ ఇచ్చారు. ఈ >>2

# ఓటమే సక్సెస్‌కు సోపానం

### ప్రపంచంలోని తెలుగువారంతా అండగా ఉన్నారు.. వారికి ధన్యవాదాలు

### కర్ణాటక సొంత తల్లిలాంటిది.. విశాఖ ఉక్కుపై కుమారస్వామి హామీ ఇచ్చారు

### సింధనూరులో ఎన్టీఆర్ విగ్రహం, సైనిక స్కూలు ఆవిష్కరించిన మంత్రి లోకేష్



శనివారం కర్ణాటక సింధనూరులో సైనిక్ స్కూల్ ప్రారంభ సభలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** అపజయం సహజమే,అది కుంగిపోవాల్సిన స్థితి కాదు, ఆలోచించాల్సిన సమయం,విజయానికి మార్గదర్శనమని ఏపీ మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. జీవితంలో ఓటమి సహజం ఆత్మహత్యలు పరిష్కారం ఎన్నికలకు ముందు ఏ తప్పు చేయని మా పెద్దాయన (చంద్రబాబు)ను అక్ర మంగా జైలులో పెట్టారు. ఏ తప్పు చేయకుండా జైలులో పెట్టి నందుకు నేను తీవ్రంగా బాధపడ్డాను. కానీ, ఆ క్లిష్ట సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. నాడు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటాను" అని ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉద్వేగంగా అన్నారు. కర్ణాటక సొంత తల్లి లాంటిదన్నారు.ఆనాడు విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అని పోరాడామన్నాను.ఒక పదిసార్లు కలిసిన తర్వాత ఆయనే నాకు ఫోన్ చేసి బ్రదర్ ఎందుకు కంగారు పడుతున్నావ్. విశాఖ ఉక్కును కాపాడే బాధ్యత నేను తీసుకుంటా అని చెప్పిన గొప్ప వ్యక్తి కుమార స్వామి. దానికి మేం రుణపడి ఉన్నాం కర్ణాటకలోని రాయచూర్ జిల్లా సింధనూరులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తన తండ్రి అరెస్టు నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సమాజంలో నైతిక విలువల ఆవశ్యకత గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి నారా లోకేశ్ ఉదయం కర్ణాటకలోని సింధనూరుకు చేరుకున్నారు. స్థానిక తెలుగు యువత ఆయనకు ఘన స్వాగతం పలికింది. భారీ గజమాలతో లోకేశ్‌ను సత్కరించారు. యువగళం జెండాలు చేతబూని జై లోకేశ్ అంటూ నినాదాలు చేశారు. సింధనూరులోని ఎంజీ సర్కిల్ నుంచి గంగావతి రోడ్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రులు హెచ్.డీ కుమారస్వామి, సంజయ్ సేథ్ పాల్గొన్నారు. ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో ప్రజలందరికీ అభివాదం చేస్తూ లోకేశ్, కేంద్ర మంత్రులు ముందుకు సాగారు. ర్యాలీ అనంతరం హోసల్లీ క్యాంప్ గంగావతి రోడ్డులోని కమ్మవారి కల్యాణ మండపం వద్దకు చేరు కున్నారు. అక్కడ స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మం త్రులతో కలిసి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం హోసల్లీ క్యాంప్ లో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించారు. సైనిక్ స్కూల్ హాస్టల్ భవనాన్ని కూడా ప్రారం భించారు. స్థానిక తెలుగు వారి యాజమాన్యంలోని విద్యా సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఈ సైనిక్ స్కూల్‌ను మంజూరు చేయడం విశేషం. సమాజంలో నైతిక విలువలు బాగా పడిపోతున్నాయని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక విలువల కోసమే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారునిగా నియమిం చుకున్నామని చెప్పారు. తెలుగు వాడుక భాషలో మహిళలను అవమానించేలా కొన్ని పదాలు వాడుతున్నామన్నారు. గాజులు తొడుక్కున్నావా?అమ్మాయిలా ఏడవొద్దుఖి వంటి పదాలను ఇకపై ఎవరూ వాడొద్దన్నారు. ఇలాంటి కించపరిచే పదాలకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.చంద్రబాబు అరెస్టు నాటి కష్టకాలాన్ని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ కర్ణాటక తెలుగు ప్రజానీకం పెద్ద ఎత్తున ర్యాలీలు >>2

## సినీ పరిశ్రమకు మరింత ప్రోత్సాహం

### తిరుపతి, వైజాగ్, అమరావతిలో స్టూడియో నిర్మాణాలు: మంత్రి దుర్గేష్

**గుంటూరు,ఏప్రిల్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, జిల్లా ఇంచార్జి మంత్రి



కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సహజసిద్ధమైన లొకేషన్లకు నిలయమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోషూటింగ్‌లు విజయవంతంగా >>2

# 28 జిల్లాలతో కొత్త మ్యాప్

### విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల



### అమరావతి రాజధానిగా గుర్తింపు

**విజయవాడ,ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 28 కి పెరిగింది. ఈ మేరకు 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఎపి విపత్తు నిర్వహణ సంస్థ అధికా రికంగా విడుదల చేసింది. ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొంది. పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లా సంఖ్యను 26 నుంచి 28కి ప్రభుత్వం పెంచింది. రాష్ట్ర పటంలో ఈ మార్పులను ప్రభుత్వం చేసింది. రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలను వేరు చేస్తూ మార్కా పురం కేంద్రంగా ఒక జిల్లాను, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పోలవరం కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివఅద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు, అభివృ ద్ధిని వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఎపి, వైఎస్ జగన్ హయాంలో 26జిల్లాలుగా మారింది. >>2

# మహిళా సాధికారతకు 10 సూత్రాలు

### జనాభా నిర్వహణలో మహిళలపాత్ర కీలకం

### మాతాశిశు ఆరోగ్యసంరక్షణకు చర్యలు: మంత్రి సత్యకుమార్



**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** పలు సామాజిక, ఆర్థిక పరిమితులతో వివక్షకు గురవుతున్న మహిళలకు సాధికారిత(ఎంపవర్మెంట్) ద్వారా రాష్ట్ర ప్రగతిలో వారికి భాగస్వామ్యం కల్పించ డానికి కార్యాచరణ ప్రణాళికను రూపొంది స్తుందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఆ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికను రూపొందించిందన్నారు.సుదీర్ఘ కాలంపాటు రాష్ట్ర సమగ్ర ప్రగతికి బాటల వేసే దిశగా ప్రభుత్వం రూపొందించిన నూతనజనాభా స్థిరీకరణ విధానంలో భాగంగా మహిళా సాధికారత కోసం ఈ 10 సూత్రాల ప్రణా ళికను ప్రతిపాదించినట్లు శనివారం నాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రగతికి కీలకమైన నూతన జనాభా నిర్వహణలో మహిళల కీలక పాత్రను గుర్తించిన కూటమి ప్రభుత్వం పక్కా విధానాన్ని రూపొందించినట్లు మంత్రి వివరించారు. గర్భధారణ మరియు శిశు సంరక్షలను మహిళా హక్కుగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వారి జీవన అన్ని దశల్లోనూ అండగా ఉండి, అనుకూల వాతావారణాన్ని కల్పించి, లింగ వివక్షకు తెరదించివ సమాజా వికాసంలో మహిళా శక్తికి తమ పాత్రను పూర్తి స్థాయిలో నిర్వహించేలా చూసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. మహిళల జీవనంలోని అన్ని దశల్లోనూ నాణ్యమైన సేవల్ని అందుబాటులో ఉంచి వారికి సమగ్ర ఆరోగ్య రక్షణ కల్పించడం, సంతాన ప్రాప్తి హక్కును సరైన విధానంలో సాకారం చేయడం, ఆర్థిక స్వావలంబనకు వారికి ఎదురవు తున్న ఆటంకాలను తొలగించడం, శిశు సంరక్షణలో పురుషుల్ని భాగస్వాములు చేయడం ఈ పది సూత్రాల ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

ప్రస్తుతం శిశు పాలనా కేంద్రాల బాధ్యత ప్రధానంగా మహిళలపైనే ఉంటోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రస్తుత సామాజిక విలువల్లో తగు చైతన్య కార్యక్రమాల ద్వారా మార్పు తెచ్చి శిశు పాలనలో సమాజ బాధ్యతఖి అన్న నినాదం ద్వారా పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ మార్పు తేవాల్సి ఉంటుందని మంత్రి అన్నారు. ఈ దిశగా ప్రస్తుతం అమలులో ఉన్న 180 రోజుల ప్రసూతి సెలవులను(మెటర్నటీ లీవ్) 12 నెలల పేరెంట్ హుడ్ లీవ్ గా తల్లిదండ్రులిద్దరూ సమానంగా వాడుకునే వీలు కల్పిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**సంతాన ప్రాప్తి హక్కు గుర్తింపు:** సంతాన ప్రాప్తి హక్కు ప్రతి జంట >>2

# దర్శనమో తిరుమలేశా!



### క్యూలైన్లలో భక్తులకు తరగని కష్టాలు, అధికారుల పర్యవేక్షణ అంతంతమాత్రమే

### కమాండ్ కంట్రోల్ నుంచి అంతా మాటలగారడీయే, ఎఐతో నిర్వహణ ఆదేవునికే ఎరుక

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రోజుకు సరాసరి 70వేలమంది నుండి 80వేలమంది వరకు భక్తులకు మహాలఘు విధానంలో తిరు మల ఆలయంలో టిటిడి అధికారులు శ్రీవారి దర్శనం చేయి స్తున్నా, గంటలగంటలు క్యూలైన్లలో, వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో నిరీక్షణ కష్టాలు తప్పడం లేదనేది అధికశాతం మంది భక్తుల ఆవేదన. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ఎఐ అమలుచేస్తూ భక్తులకు త్వరగా దర్శనం చేయిస్తున్నామని టిటిడి అధికారులు మాయతో అబ్రకదబ్రగా చెప్పేస్తున్నారు. అయితే వాస్తవంగా దర్శ నాలు అమలులో మాత్రం భక్తుల కష్టాలు విని పించుకునే, పట్టిం చుకునే అధికారి లేడంటే అతిశయోక్తిలేదు. సాధారణ రోజు ల్లోనే 300రూపాయలు ఎస్ఇడి దర్శన టిక్కెట్ కలిగిన >>2

## హైస్పీడ్ బోట్లతో గస్తీ: ముఖ్యమంత్రి

**విజయవాడ ఏప్రిల్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్య కారుల జీవనోపాధి దెబ్బతినకుండా ఉండేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో మత్స్యకారుల సమస్య పరిష్కారానికి హైస్పీడ్ పెట్రోలింగ్ బోట్లతో చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తమిళ నాడు నుంచి బోట్ల అక్రమ చొరబాట్ల వల్ల నష్టం కలగొద్దని సీఎం పేర్కొ న్నారు. బాపట్ల నుంచి సుళ్లూరుపేట వరకూ ఏపీ సముద్రజలాల్లో గస్తీ పెంచాల న్నారు. 4 హైస్పీడ్ పెట్రోలింగ్ బోట్లు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

ఇరాన్-అమెరికా యుద్ధంతో గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తల కారణంగా ఎరువుల కొరత మరింత తీవ్రం కానుంది. ఈసారి ఖరీఫ్‌కు ఎరువుల కొరత తప్పేలా లేదని వ్యవసాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హర్మూజ్ జలసంధి నుంచి గ్యాస్ రాకపోవడంతో ఎక్కడికక్కడ ఎరువుల ప్లాంట్లు మూతపడు తున్నాయి. తెలంగాణ లోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి రెండు వారాలుగా నిలిచిపోయింది. ఎరువుల సరఫరా తగ్గడంతో రెండు వారాల్లోనే ధరలు 40 శాతం పైగా పెరిగాయి. అయితే యుద్ధంలో చమురు క్షేత్రాలు, రిఫైనరీలే ప్రధాన లక్ష్యం గా మారడంతో రానున్న ఖరీఫ్‌లో ఎరువుల కొరత కారణంగా తెలుగు రాష్ట్రాల్లో వరి, గోధుమ, మొక్క జొన్న వంటి ప్రధాన ఆహార ధాన్యాల దిగుబడి 30 శాతం వరకు తగ్గే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఇరాన్ – అమెరికా యుద్ధం నెల రోజులుగా కొనసాగుతుండడంతో రిటైల్ మార్కెట్లో నూనెల ధరలు కూడా ఒక్కసారిగా పెరుగుతున్నాయి. అదే విధంగా పొద్దుతిరుగుడు, వేరుశనగ నూనెతో సహా చాలా వంట నూనెల ధరలు లీటరుకు రూ.10 నుండి రూ.20 వరకు పెరిగాయి. వంట నూనె ధరలు పెరగడం, ఎల్‌పీజీ ధరలు పెరగడం వల్ల హోటళ్లలో ఆహార ధరలపై ప్రభావం చూపడం ప్రారంభమైంది. కొన్ని హోటళ్లు తమ మెనూలో ధరలను మార్చాయి. గ్యాస్ కొరత కారణంగా టీ మొదలు అల్పాహారం, ఇతర ఆహారపదర్థాల ధరలను హోటళ్ల యాజమాన్యాలు పెంచుతున్నాయి. హైదరాబాద్ నగరంలో వ్యాపారులు ఛాయిని సాధారణ రోజుల్లో కంటే రూ. 5 నుండి రూ.10మేర ధర పెంచి అమ్ముతున్నారు. అదే సమయంలో పలు టిఫిన్ల ధరలు సైతం ప్లేట్‌కు రూ. 10దాకా పెరిగాయి.

# సామాన్యుడిని చుట్టుముట్టిన యుద్ధం

**బోయిని మల్లికార్జున్**

ఎక్కడో దూరంగా ఉన్న గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధం నెలరోజులుగా సామాన్యుడి జీవితాన్ని తలకిందులు చేస్తోంది. అమెరికా-ఇరాన్ యుద్ధం ప్రభావం ముందుగా రోజు/నెలవారీగా అరకొర ఆదాయంతో కుటుంబాలను నెట్టుకొచ్చేవారి జేబుకే చిల్లుపెడుతోంది. వంటగ్యాస్ మొదలు, నిర్మాణ సామాగ్రి, ఎరువులు ధరలు పెరుగుతుండగా పెట్రో, డిజిల్ ఇంధనంతోపాటు ఆటో ఎన్‌పిజి, కమర్షియల్ ఎల్‌పిజి గ్యాస్ కొరత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాలు యుద్ధంలో చిక్కుకోవడంతో చమురు ధరలు పెరిగి సామాన్యుడి దైనందిన జీవితంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. భారతదేశం తన అవసరాలకు కావాల్సిన చమురులో దాదాపు 85శాతం విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటోంది. దీనివల్ల అంతర్జాతీయంగా ముఖ్యమైన స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ ప్రాంతంలో స్వల్ప అలజడి రేగినా సామాన్యుడి జీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. చమురు ధరలు పెరగడం అంటే కేవలం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంమాత్రమే కాదు. రవాణా, విమానయానం, పెయింట్లు, టైర్లు కెమికల్స్ వంటి పెట్రోలియం ఆధారిత పరిశ్రమలన్నింటిలోనూ ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ భారమంతా చివరికి సామాన్య వినియోగదారుడి పైనే పడుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో యుద్ధ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. యుద్ధ ప్రభావం కనిపిస్తోందా లేదా? తెలియాలంటే దగ్గర్లోని పెట్రోల్ బంక్‌కు వెళ్తే తెలుస్తుంది. బంక్‌కు అటు అర కిలోమీటర్, ఇటు అర కిలోమీటర్ ఫుల్ ట్రాఫిక్ జామ్. పైగా పెట్రోల్ పంపుల దగ్గర పోలీసుల పహారాలు. ట్రాఫిక్ క్లియరెన్సులు. గత కొద్ది రోజులుగా తెలంగాణతోపాటు ఎపిలోని పలు నగరాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. చాలా పెట్రోల్ బంకులు నోస్టాక్ బోర్డులు పెట్టేస్తున్నాయి. ఇక పశ్చిమాసియా యుద్ధం హైదరాబాద్ నగరంలోని ఎల్‌పిజితో నడిచే ఆటోవాలాల జీవితాన్ని రోడ్డున పడేసింది. ఆటో ఎల్‌పిజికి తీవ్ర కొరత నెలకొనడంతో గ్యాస్ కోసం ఆటో డ్రైవర్లు రాత్రిబంవళ్లు ఎల్‌పిజి గ్యాస్ బంకుల వద్దే పడిగాపులుగాయాల్సి వస్తోంది. రోజుల తరబడి పడిగాపులు గాస్తున్నా ఎల్‌పిజి దొరకుతుందన్న గ్యారంటి లేకుండా పోతోందని ఆటోవాలాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ రోజుకారోజు ఉదయం ఆటోలో గ్యాస్ నింపించుకునే వారమని, ప్రస్తుతం నాలుగైదు రోజులకు ఒకసారి కూడా ఆటో ఎల్‌పిజి అందుబాటులో ఉండడం లేదని వాపోతున్నారు. కొరతను ఆసరాగా చేసుకున్న కొన్ని ఆటో ఎల్‌పిజి బంకులు ధర పెంచి అమ్ముతున్నాయని, అధిక ధరనూ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా క్యూలో తమ వంతు వచ్చేసరికి గ్యాస్ అయిపోయిందన్న సమాధానం బంకు నిర్వాహకుల నుంచి వినాల్సి వస్తోందని వాపోతున్నారు. దాదాపు నెల రోజులుగా ఎల్‌పిజి గ్యాస్ కొరతతో ఆటో బయటకు తీయని పరిస్థితి నెలకొందని, దాంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని, భార్యా పిల్లలకు రెండుపూటల భోజనం పెట్టడం కూడా కష్టంగా మారిందని ఎల్‌పిజి ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆటో ఎల్‌పిజి కొరతను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని మార్గాలను అన్వేషిస్తున్నా కొరత రోజు రోజుకూ తీవ్రమవుతూనే ఉండడం గమనార్హం. హైదరాబాద్‌లో నెలకొన్న ఆటోఎల్‌పిజి కొరత ఎపిలోనూ నెలకొంది. ఆటో ఎల్‌పిజి కొరతతో తలెత్తిన రవాణా సవాళ్లను ఎదుర్కోవడానికి హైదరాబాద్ మెట్రో రైలు, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులతో సహా ప్రజారవాణా సేవలను విస్తరించే మార్గాలను తెలంగాణ ప్రభుత్వం అన్వేషించాల్సిన పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ నగరంలో ఎల్‌పీజీ ప్రస్తుత



పరిస్థితిని పరిశీలిస్తే ఆటోలకు రోజువారీగా 202 టన్నుల గ్యాస్ అవసరమైతే, ప్రస్తుతం రోజుకు 147 టన్నులే అందుబాటులో ఉంటోంది. అంటే ప్రతిరోజూ 27నుంచి 30 శాతం మేర లోటు కొనసాగుతోంది. ఆటో ఎల్పీజీ సరఫరాలో 75 శాతం వాటా ప్రైవేటు సంస్థలదే ఉంది. మధ్య ప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు ముందుగా సామాన్యుడి వంటగదిపైనేపడ్డాయి. ఇంటి వంటగదిలో వినియోగించే డొమాస్టిక్ గ్యాస్ సిలిండర్లతోపాటు చిరు వ్యాపారులు మొదలు ఫైవ్‌స్టార్ హోటళ్ల వరకు వినియోగించే కమర్షియల్ ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లకు తీవ్ర కొరత నెలకొంది. దాదాపు నెల రోజులుగా వంట గ్యాస్ కొరతతో అటు గృహ వినియోగదారులు ఇటు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కమర్షిల్ ఎల్‌పిజి సిలిండర్లకు కొరత మరింత తీవ్రంగా ఉండడంతో చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతింటోంది. పెద్ద పెద్ద ఫైవ్‌స్టార్ హోటళ్లతోపాటు రెస్టారెంట్లు సైతం వంట గ్యాస్ లేక వ్యాపారాలను మూసివేసే పరిస్థితికి వచ్చేశాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం వల్ల దేశంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఎక్కువైంది. దీంతో బ్లాక్ మార్కెట్ కేటుగాళ్లు దోపిడీకి తెరలేపుతున్నారు. ముఖ్యంగా ఒకప్పుడు వెయ్యి రూపాయలకే దొరికే సిలిండర్ నేడుబ్లాక్‌లో రూ. 6,500 కు దొరుకుతోంది. అలాగే రీఫిల్‌కు 4000 వేల రూపాయల వరకు ఛార్జ్ చేస్తున్నారు. మరోవైపు చమురు నిల్వలు చాలానే ఉన్నాయని, ఎలాంటి సమస్య లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుచెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థి తులు భిన్నంగా కనిపిస్తున్నాయి. యుద్ధం కారణంగా కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరత మరింత తీవ్రమైంది. ఈ కొరత హోటల్ పరిశ్రమను పెద్ద సంక్షోభంలోకి నెట్టివేసింది. ఒకప్పుడు సాధారణ మిస్డ్‌కాల్‌తో గ్యాస్ సిలిండర్లను పొందిన హోటల్ యజమానులు ఇప్పుడు సరఫరాలను పొందటానికి ఇబ్బంది పడుతున్నారు. దీనివలన రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. ఇదే అదునుగా కొందరు దళారులు కమర్షియల్ గ్యాస్‌సిలిండర్‌ను రూ.7,000లకు బ్లాక్‌లోఅమ్ముతున్నారు. గ్యాస్ బ్లాక్‌దందాను అరికట్టేందుకు పోలీసులు, పౌరసరఫరాల శాఖ ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నా అక్రమ దందాకు అడ్డుకట్ట పడడం లేదు. మరోవైపు ఎఫ్‌ఎం సిజి ఫ్యాక్టరీలలో కూడా ఉత్పత్తి నెమ్మదించింది. ఈగ్యాస్ కొరత పారిశ్రామిక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఫార్మా పరిశ్రమలకూ గ్యాస్ కొరత కారణంగా తీవ్ర ఆటంకాలు ఎదు రవుతున్నాయి. స్టీల్ పరిశ్రమలు గ్యాస్‌ఆధారిత ఇంధనంతో ఉత్పత్తి కొనసాగిస్తుండడంతో గ్యాస్‌కొరత కారణంగా వాటిఉత్పత్తి తగ్గిధరలు భారీగా పెరిగిపోతున్నాయి. ఇలా అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఇల్లు గడవడం కష్టంగా మారడంతో యుద్ధం ఎప్పుడు ముగుస్తుందా..? అని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా పేద, సామాన్యులు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ●

# సగం అటు.. సగం ఇటు!

కేరళం

వరుసగా రెండోసారి సాధించిన విజయం సహజంగానే మూడో సారిపై ఆశలు పెంచుతుంది. కేరళం ముఖ్యమంత్రి పినరై విజయన్ ఇప్పుడు అలాగే కనిపిస్తున్నారు. ఎల్డీఎఫ్, యుడిఎఫ్‌లు సాధారణంగా చెరో టెర్మ్‌ను ఎగరేసుకు పోతూంటాయి. ఒక ఫ్రంట్ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చేఆనవాయితీ 2021కిముందు రాష్ట్రంలో లేదు. ఆ సంవత్సరం విజయన్ రెండోసారి అధికారం స్వీకరించి కొత్త రికార్డు సృష్టించారు. గత పదేళ్లుగా కేరళంను అభివృద్ధి పథంలో తాము నడిపించిన తీరు మరే రాష్ట్రంలోను లేదనీ, అటువంటి ఆదర్శవంతమైన పాలన వామపక్ష కూటమికే సాధ్యమనీ ఆయన అంటున్నారు. కానీ దానిని అంగీకరించని వారు సంధిస్తున్న ప్రశ్నలకు విజయన్ సరైన సమాధానమివ్వలేకపోతున్నారు. ముఖ్యంగా ఎన్నో అవినీతి కేసులు గతఐదేళ్లలో వెలుగు చూశాయి. మొదటి టెర్మ్ కంటే రెండవ టెర్మ్‌లో విజయన్ అప్రూవల్ రేటింగ్ గణనీయంగా తగ్గిన మాట వాస్తవం. శబరిమల బంగారం దోపిడీ కేసు విజయన్ సర్కార్ ప్రతిష్టను చాలా వరకు దిగజార్చిందనే చెప్పాలి. ఆ సొమ్ము ఇప్పటికీ లభ్యం కాలేదు. సకాలంలో చార్జిషీట్లు దాఖలు చేయకపోవడంతో సిపిఎం నాయకుడు ఎ.పద్మకుమార్ సహా పలువురు నిందితులు బెయిలుపై బయటే ఉన్నారు. వారంతా బలమైన రాజకీయ సంబంధాలున్న వారు కావడంతో శబరిమల కేసు కూడా నీరు కారుతోంది. ఆలయంలోని ద్వారపాలక విగ్రహాలు, గర్భగుడి తలుపులపై ఉన్న బంగారు పూత ప్లేట్లు మరమ్మతుల పేరుతో తీసుకువెళ్లి మళ్లీ అమర్చిన తరువాత వాటితూకంలో చాలా తేడా వచ్చినట్లు 2025సెప్టెంబర్‌లో హైకోర్టుకు ఇచ్చిన నివేదిక ద్వారా స్పష్టమైంది. 2019 లో రిపేర్ తర్వాత తిరిగి తెచ్చినప్పుడు దాదాపు4.5 కిలోల బంగారం తగ్గిపోయినట్లుగా కోర్టు గుర్తించింది. ఈ కేసుకు సంబంధించి కొందరు 'పెద్ద మనుషుల'ను అరెస్టు చేసినా వారు తేలికగానే బెయిలు సాధించుకోగలిగారు. దాదాపు 100కోట్ల రూపాయల స్కాంలో పలువురు వామపక్ష నేతలకు కూడా సంబంధాలున్నట్లు ఆరోపణలున్నాయి. వాటిపై సిట్ దర్యాప్తు సాగుతున్నా, మనీ లాండరింగ్ కోణంలో ఇడి దర్యాప్తు జరుపు

**ఎ.వి.వి ప్రసాద్**

తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో ఈ కేసునే ప్రధాన అస్త్రంగా చేసుకుని విజయన్ ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శిస్తున్నారు. అలాగే ప్రధాని మోడీ, ఇతర బిజెపి నేత లు కూడా తరచుగా విజ యన్‌ను ఈ కేసుతోకలిపి విమర్శించడంతో ప్రజల్లో కూడా అనేక అపోహలు ఏర్పడుతున్నాయి. వాటి ప్రభావం ఎన్నికలపై పడు తుందనే పరిశీలకులుభావి స్తున్నారు. కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి కూడా పలువురు సిపిఎం ముఖ్యులపై ఆరోపణలున్నాయి. ప్రభుత్వం చేపట్టిన లైఫ్ మిషన్ ప్రాజెక్టు, ఎఐ కెమెరా ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఆ ప్రాజెక్టుల టెండర్లలో అనేక అవకతవకలు జరిగినట్లు తెలుస్తోం ది.



పినరై విజయన్

సంచలనం సృష్టించిన కేరళ గోల్డ్‌స్మగ్లింగ్ కేసులో ప్రభుత్వానికి దగ్గరగా ఉన్న కొందరు వ్యక్తుల పేర్లు బయటకు వచ్చాయి. ముఖ్యంగా స్వప్న సురేష్ అనే నాయకురాలి పాత్రపై పెద్ద రాజకీయ వివాదమే చెలరేగింది. యుడిఎఫ్, బిజెపి నేతలు ఈ వివాదాలపైనే తమ దృష్టిని సారించి విజయన్ ప్రభుత్వ పనితీరును ఎండ గడుతున్నారు. అలాగే శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం కూడా పెద్ద వివాదమైంది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అన్ని వయసుల మహిళలకు ప్రవేశం అనుమతించడంతో ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నించింది. దీనికి వ్యతిరేకంగా కొందరు భక్తులు, కొన్ని హిందూ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశాయి. అది కొనసాగుతూనే ఉంది. నిరసనల తర్వాత విజయన్ సర్కార్ తటస్థ వైఖరి అవలంభించినా భక్తులు మాత్రం ప్రభుత్వ ధోరణి పట్ల వ్యతిరేకత తోనే కనిపిస్తున్నారు. సిపిఎంలోను వర్గ విభేదాలు ఎక్కువే. ప్రధానంగా విజయన్, అచ్యుతానందన్ మధ్య పెల్లుబికిన విభేదాలు ఎన్నికలపై ప్రభావం చూపుతాయనుకొంటున్నారు. ఎల్డీఎఫ్‌కు నాయకత్వం వహిస్తున్న సిపిఎం లో ఇటీవల అంతర్గత విభేదాలు ఎక్కువ కావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పార్టీ నుంచి ఇటీవల బయటకు వెళ్లిన కొందరు నేతలు యుడిఎఫ్ మద్దతుతో ఇండిపెండెట్లుగా పోటీ చేయడం విజయన్‌ను నిరాశలోముంచెత్తుతోంది. మాజీమంత్రి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడైన జి.సుధాకరన్ యుడిఎఫ్ మద్దతుతో బరిలోకి దిగారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైన తర్వాత నలుగురు సీనియర్ నేతలు పార్టీనుంచి వైదొలగడం అధిష్ఠాననేతలను ఎక్కువగా కలవరపరచింది. కున్హికృష్ణన్, పికె శశి, టికె గోవిందన్ వంటి నేతలు కాంగ్రెస్ మద్దతుతోబరిలోకి దిగడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కొందరు నాయకులనుఆకర్షించే గాలం కాంగ్రెస్ విసురుతున్నట్లు దీనిని బట్టి స్పష్టమవుతోంది. పాలక్కాడ్, మలబార్ ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరినట్లు చెబుతున్నారు. సిపిఎంలో, ఎల్డీఎఫ్‌లో క్షీణత ఎంత ఉన్నా యుడిఎఫ్‌లో కూడా పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో అధికార మార్పు పట్ల ప్రజలు అంతగా ఆసక్తి చూపకపోవచ్చనే అభిప్రాయం కూడా వినిపిస్తోంది. కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు ఇటీవల మరింత అధికమయ్యాయి. రాహుల్ చేసే విమర్శలకు కూడా తగినంత స్పందన రావడం లేదని తెలుస్తోంది. మరో ప్రధాన పార్టీ అయిన బిజెపికి కేరళలో తగినంత బలం లేకపోవడంతో మళ్లీ ఎల్డీఎఫ్ వైపే ప్రజలు మొగ్గు చూపవచ్చనే అభిప్రాయం వినిపిస్తోంది. సిపిఎం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై విమర్శలు తక్కువ కావడంతో ఆ ప్రభావం ఎన్నికల వేళ కనిపిస్తుందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో మరో నాలుగు రోజుల్లో జరిగే ఎన్నికలు విజయన్ కు హ్యాట్రిక్ విజయం అందిస్తాయో, లేదో చూడాలి. ●

# నియంతకే మళ్లీ పగ్గాలు!

మయన్మార్

మిలిటరీ పాలనలో ఐదేళ్లుగా కొనసాగిన మైన్మార్ అంటే ఒకప్పటి బర్మా ఇప్పుడు మళ్లీ నియంత పాలనలోకే వెళ్లింది. మైన్మార్‌కు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో తిరుగుబాటునేత జుంటా అధిపతి మిన్ ఆంగ్ హ్లాయింగ్ తిరిగి ఎన్నికయ్యారు. ఐదేళ్ల పాలనలో అణచివేత, విపక్ష నేతలను జైలు పాలు చేయడం, లేదా కేసులు బనాయించి విచారణల పేరిట వేధింపులకు గురిచేసి తనకంటూ ఎదురులేకుండా చేసుకున్న మిలిటరీ చీఫ్ మిన్ ఆంగ్ హ్లాయింగ్ ఇక వచ్చే ఐదేళ్లలో మరింత నిరంకుశ పాలన అవలంభించవచ్చన్న సందేహాలు చుట్టుముడుతున్నాయి. ఈ ఎన్నికల్లో హ్లాయింగ్‌కు మొత్తం 584 ఓట్లకుగాను 429 ఓట్లు వచ్చాయి. యున్యోసాకు 126 ఓట్లు, నాన్ నిని ఆయేకు 29 ఓట్లు వచ్చాయి. సగానికిపైగా ఓట్లు సాధించడంతో బ్రిటన్ నుంచి 1948లో స్వాతంత్ర్యం సాధించినప్పటి నుంచి అత్యధిక కాలం మిలిటరీ తిరుగుబాట్లలోనే మగ్గిన ఈ దేశంలో హక్కుల నేతగా ఆంగ్‌సాంగ్ సూకీ అవలంభించిన నిరవధిక నిరాహారదీక్షతో ఆనాటి ప్రభుత్వం దిగివచ్చింది. ఆ తర్వాత నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ పార్టీ తరపున ప్రజాస్వామ్యప్రభుత్వం ఏర్పడినా కొద్దికాలం మాత్రమే మనగలిగింది. ఆనాడు చట్టసభకు ఎన్నికైన నేతలందరూ ఇప్పుడు జైళ్లలో మగ్గుతున్నారు. హక్కులనేత ఆంగ్ సాంగ్‌సూకీ సైతం జైలు జీవితానికే పరిమితం అయ్యారు. మిలిటరీ తిరుగుబాటుతో ఆనాటి సైనిక జనరల్ మ్యింట్ ష్వే తాత్కాలిక అధ్యక్షుడయ్యారు. రాజ్యాంగంలోని 417, 418 సెక్షన్లను అమలు చేసి అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మొత్తం కార్యనిర్వాహక, శాసన, న్యాయవ్యవస్థలన్నింటినీ తమ అధీనంలోకి తీసుకున్నారు. తదనంతరం సీనియర్‌జనరల్ కమాండర్ ఇన్‌ఛీఫ్‌గా ఉన్న మిన్ ఆంగ్ హ్లాయింగ్ తనదైన మిలిటరీ మార్కుపాలనలో దేశాన్ని నడిపించారు. తర్వాత 2023 వరకూ కూడా ఎమర్జెన్సీ కాలమే నడిచింది. పదవిని చేపట్టిన నాడే ఎన్నికలు నిర్వహిస్తామన్న హ్లాయింగ్‌కు ఐదేళ్లకాలం పట్టింది. ఈఎన్నికలను అంతర్జాతీయ వ్యవస్థలు ఏవీకూడా ధృవీకరించడంలేదు. కానీ అధ్యక్షుడుగా హ్లాయింగ్ ఎన్నిక అక్కడ రాజ్యాంగ బద్ధత ఏర్పడటంతో ఇక తనదైన

**గన్ని మోహన్**

పాలనకు శ్రీకారం చుడుతున్నారు. తనకు వీర విధేయుడుగా ఉన్న ఆర్మీ జనరల్‌యేవిన్ వూను మిలిటరీ ఛీఫ్‌గా నియమించుకున్నారు. తిరుగుబాటు కాలం నుంచే అణచివేతను ముమ్మరం చేసిన జుంటా సర్కార్ విప్లవాలు, ఆందోళనలకు నాయకత్వం వహించిన నేతలు, హక్కులనేతలు అందరినీ విడిచిపెట్టలేదు. వారిని వేధింపులు, చిత్రహింసలకు గురిచేసి జైళ్లపాలుచేస్తే మరి కొందరు దేశం దాటి థాయిలాండ్, లావోస్, బంగ్లాదేశ్ వంటి ప్రాంతాల కు పారిపోయి తలదాచుకున్నారు. ఎక్కువశాతం చైనాతోనే సరిహద్దుపంచుకుంటున్న ఈ దేశం చైనా తరహా పాలన ఎక్కువ సాగుతుంది. తిరుగుబాటుకు ముందు ప్రభుత్వం నడిపిన నేషనల్ యూనిటీ సర్కార్ ఆధ్వర్యంలోని ప్రతిఘటనగ్రూపులు ఇప్పటికీ థాయిలాండ్ సరిహద్దుప్రాంతాల నుంచి తమతమ ఆందోళనలు నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు.



మిన్ ఆంగ్ హ్లాయిన్

ప్రతిఘటన పేరిట ఉద్యమాలునడుపుతున్న ఈ రెసిస్టెన్స్‌గ్రూపులపైనే ఇప్పుడు మిన్ ఆంగ్ తనఫోకస్ పెంచుతారని అంచనా. అందులో నూతనకు విధేయుడుగా ఉన్న యే విన్ వూనే కమాండర్‌ఇన్‌చీఫ్ కావడంతో ఇప్పుడు మైన్మార్‌లో మిలిటరీ నియంతకు ఆడింది ఆట పాడింది పాటగానే సాగుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. రెసిస్టెన్స్‌గ్రూపుల నేతలు సైతం తాము ఆందోళనలు విరమించలేదమని, తమ భావితరానికి గడ్డురోజులుకల్పించలేమని పేర్కొంటు తమ హక్కుల కోసం తామునిరంతర పోరాటంచేస్తూనే ఉంటామని చెపుతున్నారు. అయితే పూర్తిగా నిర్వీర్యం అయిన మైన్మార్ ఆర్థిక వ్యవస్థను ఈ మిలిటరీ నేత అధ్యక్షుడు ఏరీతిన గాడిలో పెట్టగలరన్న సందేహాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఆ దేశ జిడిపి పడిపోయింది. ద్రవ్యోల్బణంఊహకందని స్థాయిలోపెరిగింది. దేశ ప్రజల తలసరి ఆదాయం కూడా పతనం అయింది. అందువల్లనే ఇప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడంలో ఆదేశ విదేశాంగ విధానం కూడా కీలకమే అవుతుంది. పశ్చిమాసియాయుద్ధం పరంగా ఆ దేశానికి చమురు కొరత పీడిస్తోంది. 90శాతం దిగుమతులపైనే ఆధారపడిన ఈ దేశం సరిహద్దుల్లో ఉన్నదేశాలపైనే ఆధారపడుతోంది. దేశ ద్రవ్యోల్బణం 28శాతానికి పెరిగింది. జనాభా 55.77 మిలియన్లవరకూ ఉన్నారు. వ్యవసాయం, సహజవాయువు, ఉత్పత్తిరంగాలపైనే ఆధారపడిన ఈదేశంలో జిడిపి వృద్ధికూడా అంతంతమాత్రంగానే ఉంది. మొత్తం జిడిపి 65.17 బిలియన్ డాలర్లుగా ఉంటే తలసరి ఆదాయం కూడా 1256 డాలర్లుగా ఉంటుందని అంచనాలు వేసారు. కానీ ఇప్పుడు ఆపరిస్థితి లేదు. చమురు, గ్యాస్ కొరత ఆ దేశాన్ని అల్లాడిస్తోంది. ఆసియా దేశాల్లోనే అత్యంత తక్కువ జిడిపి, తలసరి ఆదాయం ఉన్నదేశంగా కొనసాగుతుంది. దేశం రుణభారం కూడా 63శాతానికి పెరిగింది. ఐఎంఎఫ్ వంటి సంస్థలు 3శాతం వృద్ధిని సాధించవచ్చని చెపుతున్నా ఈ మిలిటరీ అధినేత పాలనలో దేశం ఏదిశగా వెళుతుందనేది అంతుబట్టకుండా ఉంది. ఆ దేశం ఆర్థికవృద్ధిలోకి రావాలంటే ముందు విదేశాంగ విధానం స్పష్టత రావాలి. ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు, ఎగుమతి, దిగుమతుల విధానాల్లో పారదర్శకత అనేది కనిపించాలి. పూర్తి అనిశ్చితితో ఉన్న తరుణంలో పాలన బాధ్యతలు చేపట్టిన కొత్త అధ్యక్షుడు అటు దేశ ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టడంతోపాటు దేశంలో తనపై పెరుగుతున్న అసమ్మతిని అధిగమించాల్సిన సవాళ్లు కూడా ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న ఇతర ఆసియా మిత్రులను కలుపుకుంటూ ముందుకు సాగితేనే ఆర్థికవ్యవస్థ చక్కదిద్దుకోగలుగుతారు. ఐదేళ్లకాలంలో పాలనతీరును చవిచూసిన ప్రజలుమిన్‌ఆంగ్ హ్లాయిన్‌ను ఇకపై విశ్వసిస్తారా లేదా అన్నదిమిలిటరీచీఫ్ పాలన తీరుపైనే ఆధారపడి ఉంది. ●

# బాబూజీ శక్తి... సమానత్వపు సూక్తి

బాబూ జగ్జీవన్ రాం... ఇండియన్ దళిత ఐకాన్.. ఆయన ఇప్పటికే కాదు.. ఎప్పటికీ తెలియాల్సిన అవసరం ఉంది. ముందుముందు తరాలకు కూడా జగ్జీవన్ రామ్ ఆశయాలను తీసుకెళ్లాల్సిందే. ఎందుకంటే ఆయన దళితుల శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేశారు. దేశంలోని దళితులకు చిహ్నంగా(బాబూజీ)గా మారారు. బాబూజీ ఒక సామాన్య కుటుంబంలో 1908ఏప్రిల్ 5న జన్మించారు. ప్రతిఏడాది ఏప్రిల్ 5న ఆయన జయంతిని ఘనంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. నాయకులకు, ప్రస్తుత తరానికి స్ఫూర్తినిచ్చే ఆదర్శ వ్యక్తిత్వం బాబూ జగ్జీవన్ రామ్ ది. జగ్జీవన్ రామ్ చదువుకుంటున్నరోజుల్లో దళితులు, కాలి చెప్పులు తయారు చేసేవాళ్లకు కొన్ని ఆంక్షలుండేవి. స్కూల్లో అగ్రకులాల పేరుతో హిందువులకు, ముస్లింలకు వేరువేరు మంచినీటి కుండలుండేవి. ఒకరోజు దాహంతో ఉన్న జగ్జీవన్ రామ్ తెలియనితనంతో ఓ అగ్రకుల (హిందూ) కుండలోని మంచినీళ్లు తీసుకుని తాగాడు. ఇదిచూసిన అగ్రకులాల విద్యార్థులు చర్మకారుడైన అయిన జగ్జీవన్ రాం ముట్టుకున్న కుండని మేముముట్టుకోంఅంటూ స్కూలు కుండలో మంచి నీటిని తాగడం మానేశారు. వీరి ప్రదర్శనకు ఇతరులు (అప్పటి ముస్లింలు)కూడా మద్దతుగా ఉండాల్సి వచ్చేది. దీనితో హెడ్మాస్టర్ అగ్రకుల విద్యార్థులకు, దళిత విద్యార్థులకు వేరు వేరు మంచినీటి కుండలు పెట్టించారు. ఇది చూసిన జగ్జీవన్ రామ్ హిందువులు, ముస్లింల కంటే తన దళితుల స్థాయి ఇంత హీనమైనదా అని తీవ్రంగా కలత చెంది ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్కూల్లో పెట్టిన రెండు కుండలను పెట్టినప్పుడల్లా జగ్జీవన్ రాం బద్దలు కొట్టేసేవాడు. హెడ్‌మాస్టర్ కు తెలిసినప్పటికీ ఏం చేయలేని పరిస్థితి. చివరికి అభిమతాన్ని గుర్తించి ఒక్కటే నీళ్లకుండ పెట్టించారు. అలాగే బనారస్‌లో క్షవరం కోసం మంగలి షాప్‌కి వెళ్ళేవాడు. జగ్జీవన్ రాం చెప్పులు కుట్టే కులస్థుడని మంగళి వారు క్షవరం చేయడంమానేస్తే.. ఇది మానవత్వానికే తీరని అవమానమని, ఇందుకు నిరసనగా ప్రజలు మంగళ షాపులను బహిష్కరించాలనిజగ్జీవన్ రామ్ బస్తీలన్నీ తిరిగి జనాన్ని ఐక్యం చేశారు. దీంతో ప్రజలు బహిష్కరించడం మొదలుపెట్టారు. తమ వైఖరిని మార్చుకొని చెప్పులుకుట్టేవాళ్లకూ క్షవరం చేసేందుకు ఒప్పుకోవాల్సి వచ్చింది. వృత్తులకు, పుట్టిన జాతులకు సంబంధం ఉండదని నిరూపించగలిగారు. అలా జగ్జీవన్ రామ్ భవిష్యత్ పోరాటాలకు స్కూల్లోనే బలమైన పునాదులు పడ్డాయి. జగ్జీవన్ రామ్ ఆర్య సమాజం వారి హాస్టల్‌లో ఉన్న రోజుల్లో ఆయన కులం తెలుసుకున్న హాస్టల్లోని వంటవారు అతని పాత్రలు కడగడం మానేసారు. ఇది చూసిన ఓ అధ్యాపకుడు తమ ఇంట్లోనే బాబూజీని పెట్టుకున్నారు. కొన్నాళ్లు అక్కడ ఉన్న బాబూజీ కులం తెలుసుకున్న పనివాళ్లు అధ్యాపకుడి ఇంట్లో పని చేయడం మానేశారు. తర్వాత ఓఇంట్లో అద్దెకు దిగిన బాబూజీ యజమానికి డబ్బులు చెల్లించినా కూడా ఆయన కులం తెలిశాక మళ్లీ తిరిగిచ్చే ప్రయత్నం చేశారు. బాబూజీ మాత్రం డబ్బులు తీసుకోకుండా అద్దెంట్లోనే మాకాం వేసి మొండిగా ఉన్నారు. ఇలా ఎన్నోఅవమానాలు ఎదురౌతున్నా సమానత్వంతోనే ముందుకెళ్లే ప్రయత్నం చేశారు జగ్జీవన్ రామ్. బాబూ జగ్జీవన్ రామ్ 1914లో ప్రాథమిక విద్య ప్రారంభించి, 1925లో అగర్వాల్ మిడిల్ స్కూల్ నుండి మెట్రిక్యులేషన్ పాసయ్యారు. కాలేజీ విద్య కోసం బెనారస్ విశ్వ విద్యాలయంలో చేరి, చదువు మధ్యలో వదిలివేయవలసి వచ్చింది. బాబూజీ ఉన్నత విద్య పట్ల శ్రద్ధతో కలకత్తాలోని విద్యాసాగర్ కాలేజీలో చేరాడు. 1927లో కలకత్తా విశ్వ విద్యాలయం నుంచి బి.ఎస్ డిగ్రీ పట్టా పుచ్చుకున్నారు.

**పట్ట.హరిప్రసాద్**

అప్పట్లో బాబూజీకి బాల్యవివాహమే జరిగింది. భార్య కొద్ది కాలానికే చనిపోవడంతో తిరిగి 1935లో డాక్టర్ బీర్బల్ కుమార్తె ఇంద్రాణి దేవితో పెళ్లి జరిగింది. వీరికి సురేష్ కుమార్, మీరా(లోక్ సభ స్పీకర్) అను ఇద్దరు సంతానం కలిగారు. 1935లో కాన్పూర్‌లో జరిగిన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ (అఖిల భారత దళిత వర్గాల సంఘం) మహాసభలకు అధ్యక్షత వహించగా, ఈ మహా సభలను గాంధీప్రారంభించారు. డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌కు 1936 నుండి 1942 వరకు బాబూజీఅధ్యక్ష వహించారు. అదే సమయంలో బీహార్‌శాసన మండలికినామినేట్‌అయ్యారు.



బాబూ జగ్జీవన్ రాం

15ఎస్‌సి రిజర్వుడుఎమ్మెల్యే స్థానాలకు జగ్జీవన్ రామ్ అభ్యర్థులను పోటీకి దింపితే 15నియోజక వర్గాలకు 15 మంది అభ్యర్థులు గెలిచారు. వీరిలో 14 మంది ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మరో ముఖ్యమైన విశేషం. 1942 ఆగస్టు 7న ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు జగ్జీవన్ రామ్ జైలుకు వెళ్లవలసి వచ్చింది. కాగా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌ను రద్దు చేసింది. 1943లో జగ్జీవన్ రామ్ జైలు నుండి విడుదలయ్యాడు. తర్వాత విస్తృత పర్యటనలు చేసి, సభలు, సమావేశాలు పెట్టి, దళిత వర్గాల్లో చైతన్యం తీసుకురావడానికి జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారు. 1946లో నెహ్రూ కేబినెట్‌లో మొదటి మంత్రి మండలిలో జగ్జీవన్‌రామ్ మొదటి కార్మికశాఖమంత్రిగా చేరారు. మంత్రులందరిలోకెల్లా చిన్న వయసు కాబట్టి బాబూజీని 'బేబీ మినిస్టర్' అని పిలిచేవారు. అప్పటి నుండి 29 సంవత్సరాలు కేంద్రమంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా, సెంట్రల్ పార్లమెంట్ బోర్డు సభ్యునిగా, పిసిసి అధ్యక్షునిగా, ఇంకా అనేక కీలక పదవులను బాబూజీ చేపట్టడం విశేషం. 1947లో రాజ్యాంగ పరిషత్తుకు బాబూజీ ఎన్నికయ్యారు. ఇదేఏడాది ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ కార్మిక మహాసభ అధ్యక్షునిగా బాబూజీ ఎన్నికయ్యారు. కేంద్ర కార్మిక శాఖ, వ్యవసాయం, ఆహారం, ఉపాధి, పునరావాసం, రక్షణ, రైల్వే, సమాచార శాఖలను మూడు దశాబ్దాలు ఎంతో బాధ్యతతో చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో, నాయకత్వాల్లో, అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం లభించడానికి బాపూజీ లైన్ ఎనలేనిది. ఇందిరా గాంధీ ధోరణితో విసిగిపోయిన జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ పార్టీ నుండి విడిపోయి కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ అనే పార్టీని స్థాపించారు. కొన్ని కారణాలతో తర్వాత ఇది జనతా పార్టీలోవిలీనమైంది. 1977లోమురార్జీ దేశాయ్ ప్రధాన మంత్రిగా జనతా పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో జగ్జీవన్ రామ్ కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉప ప్రధాన మంత్రిగా 1979 వరకు కొనసాగారు. తర్వాత జనతా పార్టీ ప్రభుత్వం పడిపోయింది. మళ్లీ 1980లో బాబూజీ కాంగ్రెస్(జె) పేరుతో పార్టీని స్థాపించారు. రెండు తెలుగురాష్ట్రాల్లో మహాసభల్లో భాగంగా నిజామాబాద్, ఏపీలోని కృష్ణా, తూర్పుగోదావరి, ప్రకాశంలో మాదిగల దహనం విషయంలో సందర్శించినట్లు సమాచారం. బాబు జగ్జీవన్ రామ్ 1986జూలై 6న ఆయన మరణించారు. 1985లో దేశ ప్రజలు బాబూజీ జన్మదినోత్సవాన్ని సమతా దివస్‌గా జరుపుకున్నారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం దేశమంతటా 3రోజులు సంతాపదినాలుగా ప్రకటించింది. జూలై 7వ తేదీని రాష్ట్ర ప్రభుత్వాలు సంతాప సెలవుదినాన్ని ప్రకటించాయి. సాహసి, ఉద్యమకారుడు, పరిపాలనాదక్షుడు, విజేత అయిన బాబూజీ జీవితం ఒక గొప్ప విజయగాథ. ప్రజల్లో, కార్యకర్తల్లో, నేతల్లో స్ఫూర్తి రగిలిస్తూనే ఉంది. బాబూజీ జయంతి సందర్భంగా దేశంలో గౌరవంగా సెలవు దినంగా కొనసాగిస్తున్నాం. బాబూజీ కోసం తెలిసినవాళ్లు, తెలుసుకున్నవాళ్లు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. మిగతా తరమంతా ఏదోమొక్కుబడిగా స్మరించుకునే పరిస్థితి. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగా బాబూజీ రికార్డు సృష్టించారు. ఆయన కుమార్తె మీరా కుమార్ 2009 -2014 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. బాబూజీ విగ్రహాలకు నివాళులర్పించడం తప్పితే ఆశయాలను ఏ మాత్రం ముందుకెళ్లని దుస్థితి. ప్రతి ఉన్నత రాజకీయ నేతలు బాబూజీ పేరుతో సమానత్వమంటూనే అసాంఘికతత్వాన్ని పోషిస్తున్నారు. అప్పట్లో బాబూజీ బరితెగింపు, ఆయన సమానత్వపు అంశం ఇప్పటి తరానికి తెగువ సరిపోవడం లేదు. జగ్జీవన్ రామ్ పేరుతో దళితవర్గం నుంచి సానుభతి కోసం కొందరు నాయకులు మచ్చుకు కార్యక్రమాలు చేస్తున్నారే తప్పితే నాణ్యమైన స్ఫూర్తిని కొనసాగించడంపై దృష్టి పెట్టడం లేదు. మారుతున్న కాలానికి, టెక్నాలజీకి అనుగుణంగా బాబూ జగ్జీవన్ రామ్ గురించి విద్యాసంస్థల్లో సిలబస్‌గా పెట్టాలి. ప్రస్తుత జనరేషన్‌లోనూ ఎంతో కొంత సమానత్వపు లోపం కనిపిస్తూనే ఉంది. దానిపై బాబూజీ మార్గంలో ఉద్యమించే ప్రదర్శనలు లేవు. బాబూజీ జగ్జీవన్ రామ్ పై ప్రతి ఏటా స్పెషల్ సినిమాతో పాటు భారత రత్న పురస్కారం అందించుకొని సంపూర్ణ గౌరవాన్ని నిలబెట్టుకోవాల్సినవసరం ఉంది. ●

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే,కలెక్టర్

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీ భట్టి ప్రోలు మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా హెలిప్యాడ్ ఏర్పాటుకు సంబంధించి వేమూరు ఎమ్మెల్యే నక్కా



ఆనందబాబు, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్‌లు పరిశీలించారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ భట్టి ప్రోలు మండలంలోని గొరిగపూడి, సూరేపల్లి రెవెన్యూ గ్రామాలలో రీ సర్వే పూర్తయిన సందర్భంగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి, వేమూరి సిఐ పసుపులేటి వీరాంజనేయులు, భట్టి ప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, భట్టి ప్రోలు పిఏసిఎస్ ఛైర్మన్ పరుచూరి రమేష్, డిసి ఛైర్మన్ వై. కరుణశ్రీనివాసరావు, టిడిపి నాయకులు వి. శేషుబాబు, బి. మల్లికార్జునరావు, వి. జగన్నాథరావు, రాయన ప్రసాదరావు, మండవ రామకోటేశ్వరరావు, దున్నా తిరుపతిబాబు, వై. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6 నుంచి 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం

**గుంటూరు విద్య, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఈనెల ఆరవ తేదీ నుంచి 15వ తేదీ వరకు గుంటూరు మహావీర్ జూనియర్ కళాశాలలో పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన క్యాంపు జరగనున్నది. క్యాంపు అధికారిగా గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా వ్యవహరించనున్నారు. దాదాపు 200 మంది కి పైగా స్పెషల్ అసిస్టెంట్ ల ను మూల్యాంకనం కొరకు వినియోగించనున్నారు. ఈ నేపథ్యంలో వీరందరికీ శనివారం అవగాహన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్వహించారు .ఆరో తేదీన 8 గంటలకి క్యాంపు కార్యాలయంలో మిగతా విధి నిర్వహణ అధికారులు రిపోర్టు చేయాల్సి ఉంది. వారికి క్షేత్రస్థాయిలోనే మూల్యాంకన విధివిధానాలు గురించి అవగాహన కల్పించ నున్నారు . ఉదయం 9 గంటలకి క్యాంపు ప్రారంభం కానున్నది. 15వ తేదీతో మొత్తం మూల్యంకన ప్రక్రియ పూర్తయ్యే విధంగా తగిన షెడ్యూలు తయారు చేశారు. మార్చి 16వ తేదీన ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల రెండో తేదీతో విజయవంతంగా ముగించబడ్డాయి. మూల్యాంకన కేంద్రంలో విధి నిర్వహణలకు హాజరయ్యే అధికారులకు సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తి స్థాయిలో మౌలిక వనరులు వసతులను అధికారులు కల్పించనున్నారు. ముఖ్యంగా మహిళ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

# గుంటూరు వార్త

## గుంటూరు జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా కలెక్టరేట్ లో బడ్జెట్ అవుట్ రీచ్ ఈవెంట్ కార్యక్రమంలో పాల్గొనడానికి శనివారం వచ్చిన జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీశాఖమంత్రి కందుల దుర్గేష్‌ని నగర కమిషనర్ కె మయూర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రికి పూల మొక్క అందించి కమిషనర్ స్వాగతం పలికారు.



# గుంటూరు జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్**

-రాష్ట్రంలో సినీ పరిశ్రమకు సంపూర్ణ సహకారం
-అంతర్జాతీయ స్థాయిలో సూర్యలంక బీచ్ అభివృద్ధి
-సీఎం సమక్షంలో 11 వ తేదీన గుంటూరు జిల్లా సమీక్ష

**గుంటూరు ఏప్రిల్, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సహజసిద్ధమైన లోకేషన్లకు నిలయమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో షూటింగ్‌లు విజయవంతంగా జరుగుతున్నా యని, చిత్ర పరిశ్రమకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సింగిల్ విండో విధానం ద్వారా షూటింగ్ అనుమతులను వేగంగా జారీ చేస్తున్నామని తెలిపారు. కేవలం షూటింగ్‌లకే పరిమితం కాకుండా, ఏపీలో శాశ్వత మౌలిక సదుపాయాల కల్పన జరగాలని మంత్రి ఆకాంక్షించారు.

**గుంటూరు జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి..**

గుంటూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. 202627 బడ్జెట్ ద్వారా ప్రజలకు చేకూరే లబ్ధిని, ప్రభుత్వ రాబడి వ్యయాలను ప్రతి పౌరుడికి వివరించడమే బడ్జెట్ ఔట్ రీచ్ లక్ష్యమన్నారు. జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై క్షేత్రస్థాయి నివేదికను ఏప్రిల్ 6న సమర్పించాలని సూచించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల పాటు భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ లక్ష్యంగా కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు.

**అంతర్జాతీయ స్థాయిలో సూర్యలంక బీచ్ అభివృద్ధి..**

పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పర్యాటకుల రద్దీ దృష్ట్యా గుంటూరు, బాపట్ల రహదారి విస్తరణపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ఆర్థిక కష్టాలున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాలను



సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజల సంతృప్తి స్థాయే తమ ప్రభుత్వ పరమావధి అని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు.

**ముఖ్యమంత్రి సమక్షంలో జిల్లా సమీక్ష...**

ముఖ్యమంత్రి సమక్షంలో జిల్లా సమీక్ష సమావేశం ఈ నెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి మంత్రి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభం ఉన్నా దానిని అధిగమించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష జరుగుతోందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు మంచి ప్రణాళికలతో సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రితో జరిగే జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా అభివృద్ధికి, దీర్ఘకాలిక ప్రయోజనాలకు అవసరమయ్యే ప్రాజెక్టులను ప్రతిపాదించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపాదనలకు సంబంధిత డి.పి.ఆర్ లు సోమవారం నాటికి సిద్ధం కావాలని ఆదేశించారు. గుంటూరు పట్టణంలో ప్లాస్టిక్ నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని శాసన సభ్యులు గల్లా మాధవి తెలియజేయగా ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డా.బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్ తమ నియోజకవర్గాల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను వివరించారు.

# ప్రజల ముంగిటకే పరిపాలన

### బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**ఘనంగా బాపట్ల జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**బాపట్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనను ప్రజల ముంగిటకే తీసుకువచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాయని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక ఈటీసీ సమావేశ మందిరంలో ఫోరం ఫర్ బెటర్



బాపట్లఖి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం 25 మండలాలతో బాపట్ల జిల్లాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, పునర్విభజన అనంతరం 20 మండలాలతో ఉన్న ఈ జిల్లాకు తొలి కలెక్టర్ గా పనిచేసే భాగ్యం కలగడం తన అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన తరుణంలో అభివృద్ధి పథంలో దూసుకు పోతోందని, ప్రతి ఒక్కరూ రెట్టింపు ఉత్సాహంతో సహకరించాలని కోరారు.

**గురువు పిలుపు.. మరువలేని తీపి జ్ఞాపకం!**

తన వృత్తి జీవితంలో బాపట్లతో ఉన్న అనుబంధాన్ని కలెక్టర్ నెమరువేసుకున్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం ఇక్కడి హెచ్ఆర్‌డీఏలో శిక్షణ పొందాను అన్నారు. అప్పట్లో నాకు గురువుగా శిక్షణ ఇచ్చిన విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణి ఈరోజు నన్ను జిల్లా ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానించడం, శిక్షణ పొందిన చోటే కలెక్టర్ గా విధులు నిర్వహించడం నా జీవితంలో మర్చిపోలేని మధుర ఘట్టం" అని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.

**ప్రతిభకు పట్టాభిషేకం - సేవా తత్పరతకు గౌరవం**

వేడుకల్లో భాగంగా పలువురు ప్రముఖులను, విద్యార్థులను కలెక్టర్ సత్కరించారు:రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఖికళారత్న హంసఖి అవార్డు పొందిన మోదుకూరు వాసి టి.సీతారామిరెడ్డిని కలెక్టర్ ఘనంగా సన్మానించారు. బాపట్ల సేవా సేతుఖి కింద యాజలి గ్రామాభివృద్ధికి రూ.కోటి విరాళం ప్రకటించిన జి.సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన 12 మంది విద్యార్థులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ బాపట్ల జిల్లాను పర్యాటక హబ్‌గా మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, ఏపీ హిస్టరీ కాంగ్రెస్ సెక్రటరీ ఎం.శ్రీనివాసరెడ్డి, నాయకులు గురజాల శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు . ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పి సి సాయిబాబు. తదితరులు పాల్గొన్నారు

## పేదల వైద్యానికి అండ ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ కార్పొరేట్‌వైద్యం చేయించుకునే స్తోమత లేని పేదలకు ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీఅండగా నిలుస్తుందన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామానికి చెందిన సూదా నిహారికకు రూ.31,544, అంబటి గోపికృష్ణకు రూ.10,541, ఆరెమండ గ్రామానికి చెందిన హుకుమతిరావు సాంబశివరావుకు రూ.60,284చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, గణిపిశెట్టి రామకృష్ణ, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, షేక్ బాబ్జితదితరులున్నారు.



# ఒకే సర్వే నెంబర్‌తో గ్రామస్తులు ఇబ్బందులు..

## పరిశీలించిన జేసి అశుతోష్ శ్రీవాత్సవ

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రం, మేజర్ పంచాయతీ గ్రామం వట్టిచెరుకూరు గ్రామంలో గత కొన్నేళ్లుగా స్థానిక మంచినీటి చెరువు, గ్రామ పంచాయతీ రెండిటికీ ఒకే సర్వే నంబర్ ఉండడంతో నివాస గృహాలు రిజిస్ట్రేషన్ కావడం లేదనే ఫిర్యాదుపై



శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ తన సిబ్బందితో కలిసి పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, గ్రామస్తులు గత ఐదు దశాబ్దాల నుండి గ్రామంలో స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్నామని, మా గృహాలకు సంబంధించి గ్రామ పంచాయతికి ప్రతిఏడాది క్రమం తప్పకుండా శిస్తు చెల్లిస్తున్నామని జెసి దృష్టికి తీసుకువచ్చారు. మా ఇండ్ల స్థలాలకు సంబంధించిన ఎల్ పి నెంబర్, గ్రామపంచాయతీకి సంబంధించిన ఎల్పి నెంబర్ (1101) ఒకటే ఉండడంతో మా స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించుకుందామంటే రిజిస్టర్ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎల్పి నంబర్లో మొత్తం య.25.35 సెంట్ల భూమిలో ఎంతోమంది గ్రామస్తులు గృహాలు నిర్మించుకొని ఉన్నారని వివరించారు. అధికారులు తప్పిదాలతో గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మా గృహాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే నానా ఇబ్బందులు పడుతున్నామని జెసి దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో మీ సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని గ్రామస్తులకు జేసీ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎడ్లపల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జెట్టి సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు భీమినేని కోటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొత్తపల్లి తిరుపతిరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, నేటిపారుదల శాఖ పిడి శంకర్, డిఎల్పిఓ కె. శ్రీనివాసరావు, తహసిల్దార్ క్షమారాణి, డిప్యూటీ తహసిల్దార్ డిప్యూటీ ఎంపీడీవో జ్యోతి, మండల సర్వే వరప్రసాద్, పిడిఓ మహమ్మద్ అబ్దుల్ రజాక్, వీఆర్వో కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏదుపాటి శివయ్య, తదితర పార్టీ నాయకులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు : పల్నాడు అదనపు ఎస్పీ

**మాచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ కార్యాలయంలో సబార్డినేట్‌గా పనిచేస్తున్న మహిళ ఇంట్లోకు ఒక ఆగంతకుడు చొరబడి అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటనలో నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాట్లు చేశారు. సీఎం చంద్రబాబు నిందితుడిని అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. అదనపు ఎస్పీ నేతృత్వంలో నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఎం చంద్రబాబుకు పోలీసు అధికారులు తెలిపారు.

## జీసస్ ఫర్ ర్యాలీలో పాల్గొన్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** శాంతియే క్రీస్తు సందేశమని, ప్రతి ఒక్కరూ ఆచరించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. శనివారం గుంటూరులో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీలో ఈస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి ఎమ్మెల్యే నసీర్ తోపాలు వందలాది మంది క్రైస్తవులు, పాస్టర్లు, చర్చ్ నాయకులు, యువత, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యేసుక్రీస్తు ప్రేమను ప్రతిబింబించే సందేశాలతో ప్లకార్డులు, జెండాలు పట్టుకుని భజనలు చేస్తూ నగరంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ శాంతి, దేశాభివృద్ధి, ప్రజల ఆరోగ్యం కోసం ప్రార్థనలు చేశారు. రన్ ఫర్ జీసస్ ప్రతి ఏటా నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమమని, యేసుక్రీస్తు శిలువ వేయబడిన సందర్భం, పునరుత్థానం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రతి మనిషీ ప్రేమతత్వంతో మెలగాలని సూచించారు. స్నేహితులను మాత్రమే కాకుండా శత్రువులనూ ప్రేమించాలని ఏసు జీవితం తెలియజేస్తుందని చెప్పారు. పొరుగు వారిని



నీలాగే ప్రేమించాలని అనే తత్వాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. యేసు క్రీస్తు శిలువపై ఉన్నప్పటికీ, తనను బాధించిన వారిని క్షమించారని, ఇదే విధంగా మనమూ మెలగాలని సూచించారు. పేదలు, బలహీనులు, బాధలో ఉన్నవారిని సహాయం చేయాలని క్రీస్తు మార్గం ద్వారా తెలుస్తోందని అన్నారు. శాంతి, సమాధానమే క్రీస్తు మార్గమని, ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

## 10మంది వ్యక్తులు అరెస్టు

**గుంటూరు క్రైమ్,ఏప్రిల్4, ప్రభాతవార్త:** గంజాయి అమ్మకం,వినియోగిస్తున్న పది మందిని నల్లపాడు పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బ్రాడిపేట కు చెందిన తోట వెంకటేష్, తాడికొండ కి చెందిన కుంచెపు గోపిచంద్, నల్లచేరువుకు చెందిన జాతవత్ రాయుడు నాయక్ ముగ్గురు గంజాయి,లిక్విడ్ గంజాయి రవాణా చేసుకొని చిన్న చిన్న పోట్లలాలుగా విభజించటం,లిక్విడ్ గంజాయిని సీసాలలో పోసి అమ్మకాలు చేయటం చేస్తున్నారు. అయితే ఓ ఏడుగురు వ్యక్తులు ఆ ముగ్గురు వ్యక్తుల నుండి గంజాయి, లిక్విడ్ గంజాయిని కొనుగోలు చేసి సమ్మర్ పేట లోని ఓ నిర్మానుష్య ప్రదేశంలో వాటిని సేవిస్తున్నారు.గంజాయి నిర్మూలన లో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు నల్లపాడు ఎస్.ఐ పి.మహేష్ కుమార్ కానిస్టేబుల్ కె భిక్ష నాయక్,కానిస్టేబుల్ ఎస్.కె మస్తాన్ వలి, ఘటనా స్థలానికి చేరుకుని గంజాయి సేవిస్తున్న, విక్రయించే వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 1240 గ్రాములు గంజాయి, ఆరు బాటిల్స్ లిక్విడ్ గంజాయి 700 రూపాయిలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్,సీసీఎస్ డిఎస్పీ (సౌత్ డివిజన్ )లు సిబ్బందిని అభినందించి రివార్డులు అందజేశారు.

## సత్తెనపల్లిలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

### -ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే 'కన్నా'

**సత్తెనపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదికను స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయం వద్ద నిర్వహించారు. మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు. తన దృష్టికి కొన్ని



ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను కన్నా స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం సమస్యలు. గృహ, పెన్షన్, వైద్యం, పలు సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని, హామీ ఇచ్చారు.

## ఇళ్లతో పాటు వీధుల శుభ్రత ప్రజల బాధ్యతే : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ప్రజలు తమ ఇళ్లతో పాటు.. వీధులు, రోడ్లను కూడా శుభ్రంగా ఉంచాలని, అది తమ బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేట మండలం రామచంద్రాపురంలో రూ.3.58 లక్షలతో నిర్మించిన చెత్తసంపద తయారీ కేంద్రాన్ని, రూ.10 లక్షలతో నిర్మించిన నూతన సీసీరోడ్డు, డ్రెయిన్లను గ్రామస్తులతో



కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో పాల్గొని, గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు జీవితాశయమని, అది నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, రాష్ట్ర పౌరులుగా మనంరం మన నాయకుడి గొప్ప ఆలోచనల్ని గౌరవించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను విధిగా పారిశుధ్య కార్మికులు, చెత్తసేకరణ వాహనాలకే అందించాలని, అప్పుడే అందరి ఇళ్లతో పాటు.. మన గ్రామం, రాష్ట్రం శుభ్రంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, రైతు అధ్యక్షులు అంబటి సాంబాబు, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి జాకోబు రాజు, టీడీపీ నాయకులు చిగురుపాటి రాజా, మాజీ సర్పంచి శంకర్ రావు, కమ్మ సాంబశివరావు, గుత్తికొండ సాంబశివరావు, సుబ్బారావు, యేసు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

**రొంపిచర్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండలంలోని విప్పర్ల గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శనివారం పర్యటించారు. రాజధాని అమరావతికి మద్దతుగా గ్రామంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అమరావతికి మద్దతు తెలుపుతూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. అమరావతి మాత్రమే రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిని తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్రాన్ని శరవేగంగా అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి కోట్లాదిమంది ప్రజల కలలు నిజం చేసేందుకు అమరావతిని నిర్మిస్తారని తెలియజేశారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్ లోను శ్వాసత రాజధానికి ఆమోదం రావడం విశేషం అన్నారు. వైయస్సార్సీపి పార్టీ రాజధానిపై ఎన్ని కుట్రలు చేసినా ఆగబోదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అలరింప జేస్తున్న నాటికల పోటీలు

## - భారీగా తరలి వస్తున్న నాటక ప్రియులు - ఉత్కంట భరితంగా సాగుతున్న వైనం

**యడ్లపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం ఆధ్వర్యంలో జరిగే 23వ జాతీయస్థాయి ఆహ్వాన నాటికల పోటీల్లో భాగంగా ..శనివారం రాత్రి ప్రదర్శించుతున్న నాటకపోటీలు అహుతులను అలరింప జేస్తున్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు గ్రామస్థులే కాకుండా పరిసర గ్రామాల నుండి భారీగా తరలి వస్తున్నారు. ప్రదర్శించిన నాటికల పోటీల సంగ్రాహాలు ఈ విధంగా ఉన్నాయి.

**అమ్మ చెక్కిన బొమ్మ :** నాటివిభిన్న శరీరతత్వాలు ఉన్నవారు కూడా మనసున్న మనుషులేనన్న సత్యాన్ని చాటిచెప్పే అద్భుత దృశ్యకావ్యం అమ్మ చెక్కిన బొమ్మ నాటిక. సృష్టిలో మానవ జన్మ అత్యుత్తమం, కానీ మన నాగరికత కేవలం స్త్రీ పురుషులకే పరిమితమైందా? పురాణాల నుండి నేటి వరకు 20 రకాల శరీర తత్వాలు కలిగిన మనుషులు ఉన్నారన్నది పచ్చి నిజం. టెక్నాలజీతో చందమామపై ఇళ్లు కడుతున్నా, విభిన్న శరీరతత్వాలు ఉన్నవారిని సమాజం ఇంకా వెలివేస్తూనే ఉంది. లింగ వివక్షతో వారిని అసహ్యించుకోవడం మన ఆధునిక సమాజపు మలుపు తిరుగుతుంది. తాను నమ్ముకున్న జాగ్రత్తలు విఫలం కావడానికి భర్త, అత్తగారే కారణమని, వారు తనను మోసం చేశారని లావణ్య భావిస్తుంది. ఆ కోపంతో ఇల్లు వదిలి వెళ్లిపోతుంది. ఈ వియోగం భరించలేక అత్తగారు ప్రమీల పక్షవాతానికి గురవుతుంది. తన పుట్టినరోజున భర్త బ్రతిమాలినా, అత్తగారిని వదిలేస్తేనే కాపురానికి వస్తాననే కఠినమైన షరతు పెడుతుంది లావణ్య. చివరకు గర్భవిచ్ఛిత్తికి కూడా సిద్ధపడిన ఆమె మొండితనం సంతోష్‌ను వేదనకు గురిచేస్తుంది. కాలక్రమంలో లావణ్య బిడ్డను ప్రసవిస్తుంది. బిడ్డ తనకే కావాలని, తండ్రికి కూడా హక్కు లేదని ఆమె వాదిస్తుంది. ఈ క్రమంలో బిడ్డ కోసం దంపతుల మధ్య జరిగే పెనుగులాట పక్షవాతంతో ఉన్న ప్రమీలను కదిలిస్తుంది. బిడ్డను లాక్కున్న కొడుకుని మందలించి, బిడ్డను తల్లి ఒడికే చేరుస్తుంది ప్రమీల. తల్లీబిడ్డలను వేరు చేయాలని చూస్తే వాడు కన్నకొడుకైనా, కట్టుకున్న మొగుడైనా క్షమించేది లేదంటూ స్త్రీ జాతి ఐక్యతను, మాతృత్వపు విశిష్టతను ఆమె చాటిచెబుతుంది. అత్తలోని ఆ మహోన్నత మాతృమూర్తిని చూసి లావణ్య





దిగజారుడుతనానికి నిలువుటద్దం. ప్రకృతి సిద్ధమైన వారి ఉనికిని గుర్తించకపోవడం మన సంకుచిత ఆలోచనా ధోరణికి పరాకాష్ట. అవమానాలను భరిస్తూ బతుకుతున్న ఆ మనుషుల ఆవేదనను తరిచి చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చాటి చెప్పే ఈ నాటికను గోవాడ క్రియేషన్స్(హైదరాబాద్) వారు సమర్పించారు. జ్యోతిరాజ్ భీశెట్టి రచనకు డాక్టర్ వెంకట్ గోవాడ దర్శకత్వం వహించారు.

**స్త్రీ మాత్రే నమః :** నాటిఅందమైన కలల లోకంలో విహరిస్తున్న ఒక సామాన్య యువతి జీవితంలో జరిగిన ఓ అనూహ్య ప్రమాదంతో ఊహించని మలుపే స్త్రీ మాత్రే నమః నాటిక ఇతివృత్తం. ప్రేమించిన వాడితో పెళ్ళి, అమెరికాలో స్థిరపడాలనే ఓ యువతి కథ ఇది. కానీ ఒక ప్రమాదం ఆమె జీవితాన్ని అంతా తలకిందులు చేసి, ఊహించని భారమైన బాధ్యతను ఆమె భుజాలపై ఉంచుతుంది. ఒకవైపు కెరీర్, మరోవైపు మోయలేని బాధ్యత.. రెండింటి మధ్య నలిగిపోతున్న ఆమెకు దిక్కుతోచని స్థితి ఎదురవుతుంది. సరిగ్గా అప్పుడే ఆమె జీవితంలోకి ఒక పెద్దాయన ప్రవేశించి, కష్టాల్లో ఉన్న ఆమెకు ఆమె ఆలోచనలను ధైర్యాన్ని ఇచ్చి, తిరిగి ఆమె జీవితాన్నే ఒక పెద్ద మలుపు తిప్పుతాడు. కన్నతల్లి కాకపోయినా, తల్లి స్థానంలో ఉన్న స్త్రీ ఎప్పుడూ తన వ్యక్తిగత ప్రేమ కంటే బాధ్యతకే అగ్రతాంబూలం ఇస్తుందని, సొంత సుఖాలను త్యాగం చేసి బాధ్యతను నెత్తిన పెట్టుకునే ప్రతి స్త్రీ మూర్తి వెనుక ఇలాంటి గొప్ప త్యాగం దాగి ఉంటుందని తెలియజేసింది ఈ నాటిక. స్వర్ణసూర్య డ్రామా రివర్స్(హైదరాబాద్) వారు సమర్పించినీ నాటిక పూర్ణిమా పెమ్మరాజు మూలకథకు రూపం. ఉదయ భాగవతుల నాటకీకరణ చేసి, దర్శకత్వం వహించారు.

**మాతృత్వం.:** నాటిక వ్యక్తిత్వం కంటే తన అందానికే ప్రాధాన్యత ఇచ్చే ఓ యువతి కథనమే మాతృత్వం నాటిక ఇతివృత్తం. డాక్టర్ సంతోష్, లావణ్యల పదేళ్ల దాంపత్యం పిల్లలు లేకపోయినా సాఫీగానే సాగుతుంటుంది. అయితే దీనికి కారణం లావణ్య తన శారీరక సౌందర్యం ఎక్కడ దెబ్బతింటుందోనన్న భయంతో సంతానం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడమే. ఏరోబిక్ కోచ్‌గా తన వృత్తిని, అందాన్ని ప్రేమించే లావణ్యకు.. మనవడు కావాలని కోరుకునే అత్తగారు ప్రమీలకు మధ్య తరచూ వాగ్వాదం జరుగుతుంటుంది. భార్య పంతానికి, తల్లి కోరికకు మధ్య సంతోష్ నలిగిపోతుంటాడు. అనుకోకుండా లావణ్య గర్భవతి కావడంతో కథ పశ్చాత్తాపంతో ఆమె పాదాలకు ప్రణమిల్లడంతో కథ సుఖాంతమవుతుంది. శ్రీరమణా కళానిలయం(గుంటూరు) వారు సమర్పించిన ఈ నాటిక మూలకథ, నాటకీకరణ సుఖమంచి కోటేశ్వరరావు చేయగా పొగర్తి నాగేశ్వరరావు దర్శకత్వం వహించారు.

**అందరూ మంచివారే కానీ.. :** నాటిక ఒక సామాన్య రైతు కుటుంబం, ఆ ఇంట్లోని ప్రేమానురాగాలు.. ఇదే అందరూ మంచివారే కానీ.. నాటికలోని మధురమైన ప్రారంభం. పేదింటి కోడలైనా సుమిత్రకు తన మామయ్య కష్ణమూర్తి అంటే అపారమైన గౌరవం, భర్త వర్ధన్‌తో అన్యోన్యత, అన్నిటికీ మించి ప్రాణ సమానమైన మరదలు సౌజన్య అంటే ఎంతో అభిమానం. రక్షాబంధనం వేళ అన్న ఇచ్చే వెయ్యి రూపాయల కంటే, తన ప్రేమే ఎక్కువని భావించే సౌజన్య.. మామయ్య స్నేహితుడి కంటి ఆపరేషన్ కోసం డబ్బు ఖర్చు చేసేంత ఉదార స్వభావురాలు. తన పెళ్లి కోసం కొన్న బంగారు గొలుసును కూడా పక్కన పెట్టి ఎదుటివారి ఆకలి తీర్చే గుణం ఆమెది. అంతా బాగుందనుకుంటున్న తరుణంలో, విధి ఆ కుటుంబంపై పగబట్టింది. ప్రేమమూర్తి అయిన సౌజన్యకు ప్రాణాంతకమైన జబ్బు చేసిందని తెలియడంతో ఆ కుటుంబం కుప్పకూలిపోతుంది. రక్తం మారిస్తేనే కొంతకాలం బతుకుతుందని వైద్యులు చెప్పిన వేళ, అందరూ ఊహించని మలుపు సుమిత్ర రూపంలో ఎదురవుతుంది. అంతవరకు ప్రాణంగా చూసుకున్న మరదలు ప్రాణాల కోసం రూపాయి ఖర్చు పెట్టినా సరే.. తాను ఆత్మహత్య చేసుకుంటానని భర్తను బెదిరిస్తుంది సుమిత్ర. ఒకవైపు ప్రాణాపాయంలో ఉన్న మరదలు, మరోవైపు భార్య హెచ్చరిక.. వర్ధన్ పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. సౌజన్య మరణం తర్వాత ఆ కుటుంబంలో జరిగిన పరిణామాలు ప్రేక్షకులను దిగ్భ్రాంతికి గురిచేస్తాయి. ఆ ఇంట్లోని అందరూ మంచివారే, అందరిదీ గొప్ప మనసే.. మరి ఎందుకు ఆ కుటుంబం ఇంతటి వేదనను అనుభవించాల్సి వచ్చింది? మనిషి మంచితనానికి, పరిస్థితుల ప్రాబల్యానికి మధ్య జరిగిన ఈ పోరాటమే అందరూ మంచివారే కానీ.. నాటిక. జరుగుల రామారావు రచన, దర్శకత్వంలో మానవత (యడ్లపాడు) బృందం ప్రదర్శించిన ఈ నాటిక సమాజంలో మనుషుల ప్రవర్తనను, మమకారం లోని మరో కోణాన్ని అత్యంత ప్రతిభావంతంగా ఆవిష్కరించింది.

## యడ్లపాడులో నేటి కార్యక్రమాలు

**యడ్లపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** సుందరయ్య కళానిలయం ఆధ్వర్యాన 5వ తేదీ ఆదివారం నిర్వహించే కార్యక్రమాలు...రాత్రి 7.15 గంటలకు విజయవాడ సాంస్కృతిక సమితి (విజయవాడ) వారి మమ్మల్ని బ్రతక నివ్వండి నాటిక, 8.15 గంటలకు ఉషోదయ కళానికేతన్(కట్రపాడు) వారి మంచి మనసులు నాటిక, 9.30 గంటలకు తెలుగు కళాసమితి(విశాఖపట్నం) వారి చిటికేన వేలు నాటికల. అనంతరం బహుమతి ప్రదానం ఉంటుంది.

## టీటీడీ ఛైర్మన్ పై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు : మాజీ ఎమ్మెల్యే బొల్లా

**వినుకొండ,ఏప్రిల్4,ప్రభాతవార్త:** టీటీడీ ఛైర్మన్ బి.ఆర్ నాయుడును వెంటనే పదవి నుంచి తొలగించాలని వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు డిమాండ్ చేశారు. శనివారం వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బొల్లా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బి.ఆర్ నాయుడు అనైతిక కార్యకలాపాలు,ప్రవర్తన వల్ల టీటీడీ పవిత్రతకు భంగం కలుగుతోందని ఆరోపించారు. టీటీడీ వంటి ఆధ్యాత్మిక సంస్థ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. బి.ఆర్ నాయుడుకు మంచి బుద్ధి కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంటనే ఆయనను టీటీడీ ఛైర్మన్ పదవి నుంచి తొలగించి తిరుమల ప్రతిష్టను కాపాడాలని చంద్రబాబును డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వం ఆరోగ్యశ్రీని ఆపి..సామాన్యుల ప్రాణాలను గాలికి వదిలేసింది : గోపిరెడ్డి

**నరసరావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ని ఆపివేసి సామాన్యుల ప్రాణాలను గాలిలో దీపంలా మార్చిందని వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక




జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, అద్దంకి, సత్తెనపల్లి నియోజకవర్గాల పార్టీ ఇంచార్జ్ లు అశోక్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి మాట్లాడారు. ప్రతిరోజు సగటున 500 కోట్ల రూపాయల అప్పులు చేస్తున్న ప్రభుత్వానికి ఆరోగ్య శ్రీ బకాయిలు 3 వేల కోట్లు ఎందుకు చెల్లించటం లేదని ప్రశ్నించారు. ఒకవైపు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ మరోవైపు సీఎం రిలీఫ్ ఫండ్ పేరుతో వేలకోట్లు కార్పొరేట్ హాస్పిటల్స్ దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఖర్చులు భరించలేని హాస్పిటల్స్ ఎన్నో ఒకవైపు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు సామాన్యులు ఆరోగ్యశ్రీ లేకపోవడంతో తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవనం సాగిస్తున్నారని విమర్శించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తెలుగుదేశం పార్టీ వారికి మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. చెక్కులు ఇచ్చిన వారి వద్ద నుండి పది శాతం కమిషన్ తీసుకుంటూ అవినీతి చేస్తున్నారని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యంతో రాజకీయాలు చేయడం తగదు అన్నారు. ఆరోగ్యశ్రీని కొనసాగిస్తే వైయస్, ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డికి ఎక్కడ పేరు వస్తుందోనని కుట్రలు చేయడం దుర్మార్గమన్నారు. అసలు ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉంచుతారా,తొలగిస్తారా అనేది క్లారిటీ లేదన్నారు. సమస్యపై ఆరోగ్య శాఖ మంత్రి ఎందుకు పెదవి ఇప్పటం లేదని ప్రశ్నించారు. ప్రైవేటు హాస్పిటల్స్ కు చెల్లించాల్సిన రూ. 3 మూడు వేల కోట్ల బకాయిలలో వన్ టైం సెటిల్మెంట్ కింద రూ రెండు వేల కోట్లు ఇస్తామని ప్రభుత్వం లీకేజీలు ఇస్తుందన్నారు. చెల్లింపులు విషయంలో గందరగోళం నెలకొందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకం లక్షల కుటుంబాల ఆరోగ్యానికి భరోసాగా మారిందన్నారు. యూనివర్సిటీ హెల్త్ స్కీమ్ తీసుకువస్తామని చెబుతున్న ప్రభుత్వ పెద్దలు దానిపై ఎందుకు స్పష్టంగా మాట్లాడారని, రాష్ట్రంలోని వైద్యులను పిలిచి ఎందుకు చర్చించారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని, సామాన్యుల ఆరోగ్యాన్ని కాపాడాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎం.ఏ.ఎం లా కాలేజీలో న్యాయదేవత విగ్రహావిష్కరణ

**నరసరావుపేట టౌన్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ఎం.ఏ.ఎం లా కళాశాలలో శనివారం న్యాయదేవత విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దాసరి సూర్యప్రకాశ్ రావు, విద్యాసంస్థల ఛైర్మన్ మేదరమెట్ల రామ్ శేషగిరిరావు హాజరయ్యారు. విగ్రహాన్ని ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మార్ శేషగిరిరావు మాట్లాడుతూ"శ్రమయే వ జయతే" అనే సూత్రాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దని విద్యార్థులకు సూచించారు. లా వృత్తిలో ప్రారంభ దశలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా కష్టపడి నిలబడితేనే విజయాన్ని అందుకోవచ్చని పేర్కొన్నారు. మొదటి తరానికి చెందిన లా విద్యార్థులు ఆర్థిక సమస్యలు, అవకాశాల కొరత వంటి సవాళ్లను ఎదుర్కొంటారన్నారు.అలాంటి సమయంలోనే తమ ప్రతిభను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు తప్పనిసరిగా టెక్నాలజీతో ముందుకు సాగాలని, ఒకే లా విభాగంలో నైపుణ్యంపెంపొందించుకోవాలని, క్లయింట్ సెంట్రిక్ దృక్పథంతో పని చేయాలని ఆయన సూచించారు.దాసరి సూర్యప్రకాశ్ రావు మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఉన్నామని, విద్యార్థులు టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. న్యాయవాదులు అసలు లేని కేసులను ప్రస్తావించే ప్రమాదకర ధోరణి పెరుగుతోందని హెచ్చరిస్తూ, వాటిని పరిశీలించే బాధ్యత విద్యార్థులు,న్యాయమూర్తులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లా కాలేజీ ప్రిన్సిపల్ చిట్టినేని సుధాకర్ బాబు, బి.ఓ.ఎస్ ఛైర్మన్ ఎస్. విజయలక్ష్మి, ఏసీ కాలేజీ లీగల్ స్టడీస్ బోర్డు సభ్యుడు డాక్టర్ గురవయ్య, ఎం.ఏ.ఎం లా కాలేజ్ ప్రిన్సిపల్ కె. వీరబ్రహ్మం, నరసరావుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వి. సుబ్బారావు, పలువురు న్యాయవాదులు, లా విద్యార్థులు పాల్గొన్నారు.



## యునైటెడ్ ఎలక్ట్రిసిటీ యూనియన్ సమావేశమును జయప్రదం చేయండి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఎ. ఐ.టి. యు.సి అనుబంధం) రాష్ట్ర విస్తృత సమావేశం ఈ నెల 6 న విజయవాడ దాసరి భవన్ లో జరగనుందని పల్నాడు జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 పిఆర్సి ఇవ్వాలని, కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.పాత, కొత్త జీతభత్యాల వ్యత్యాసం లేకుండా అందరికి వారి అర్హతను బట్టి వేతనాలు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, వారి న్యాయమైనడిమాండ్స్ ను ప్రవేశపెట్టి వాటి కొరకు ఉ ద్యమిస్తామని తెలిపారు.

# బడ్జెట్ పై ప్రజలకు స్పష్టత.. మనందరి బాధ్యత : ప్రత్తిపాటి

### -సంక్షేమం.. అభివృద్ధి యొక్క సమగ్ర ఆర్థిక స్వరూపమే బడ్జెట్ -అన్నిశాఖల అధికారులు, సిబ్బందికి బడ్జెట్ పై అవగాహన ఉండాలి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** బడ్జెట్ అంటే కేవలం ఆదాయవివరాలు, జమాఖర్చులు కాదని, ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యాచరణ సమగ్ర ఆర్థిక స్వరూపమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రికి ఉన్న అపారమైన అనుభవం.. ఆలోచనా విధానమే రాష్ట్రానికి నిధులు రాబడుతోందని అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో 2026 -27 రాష్ట్ర బడ్జెట్ పై అధికారులకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సు (బడ్జెట్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్ 2026-2027) లో ప్రత్తిపాటి మాట్లాడారు. అభివృద్ధి.. సంక్షేమం.. అప్పుల చెల్లింపుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత మనదే అన్నారు. గత పాలకులు మోపిన అప్పులభారం తగ్గిస్తూనే.. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నిరంతరం జరుగుతున్న అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందనే సందేహం ప్రజలకు ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆదాయ వ్యయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రత్తిపాటి వివరించారు. రాష్ట్రానికి 1 లక్ష కోట్ల పెట్టుబడులు వస్తే, దానిలో రూ.25వేలకోట్ల వరకు కచ్చితంగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో వివిధ పథకాలు, అభివృద్ధి పనులకు నియోజకవర్గానికి రూ.287.93 కోట్లు కేటాయింపులు జరిగాయని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిరూపాయి సద్వినియోగంపై అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ప్రజల్లోని సందేహాలను నివృతి చేయగలరని ప్రత్తిపాటి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో కేటాయించే నిధులతో పాటు, ఇతరత్రా రాయితీలు, ప్రోత్సాహకాలు అదనంగా అందుతాయన్నారు. ప్రజలకు పైకి కనిపించే పథకాలతో పాటు, అంతర్లీనంగా వారికోసం వెచ్చించే నిధులు వేరేగా ఉంటాయన్నారు. మొత్తంగా ప్రభుత్వం రూపొందించిన 3.32 లక్షల బడ్జెట్ సమగ్ర స్వరూపంపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రజల ఆదాయం పెరిగితేనే కొనుగోలు శక్తి పెరిగి, వివిధ రూపాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందన్నారు. అమరావతి నిర్మాణ పనుల ద్వారా కూడా ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని, 30వేల మంది కార్మికులు,




యంత్రాల వినియోగం వల్ల వివిధ మార్గాల్లో లబ్ధి చేకూరుతుందన్నారు. సూపర్ 6 పథకాల అమలుపై అధికార యంత్రాంగం పూర్తి అవగాహనతో ఉంటేనే, ప్రజలకు స్పష్టత ఇవ్వగలరన్నారు. సదస్సులో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు ఇనగంటి జగదీష్, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, బేరింగ్ మోలాలి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మూడు మండలాల ఎంపీడీవో లు, సివిఏపీ మహ్మద్ అలీ, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేవతలు నడయాడిన భూమి అమరావతి ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** దేవతలు నడయాడిన దివ్య భూమి ఏపీ రాజధాని అమరావతి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. ఏపీ శాశ్వతమైన, ఏకైక రాజధానిగా అమరావతి అని కేంద్ర ఉభయ సభల్లో బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ



శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా బాణంచా పేల్చి కూటమి శ్రేణులకు మిఠాయిలను అందజేశారు. దీపాలను వెలిగించి ఏపీ ప్రగతికి వెలుగు దివ్వెల రాజధాని అమరావతి అజరామరంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటల్ మెంటల్ పై 3వ రోజు శిక్షణ

**పెదకూరపాడు,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మండలం 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అటల్ ల్యాబ్ లో 3 రోజుల పాటు జరిగిన బూట్ క్యాంప్




శనివారంతో ముగిసింది. ఈ బూట్ క్యాంప్ లో భాగంగా పిక్టో బాక్స్,స్టాఫ్ వేర్,ఏఎల్ఎం ఎల్ టాయ్స్ పేపర్ టానిక్స్, ఆటోమేటిక్ వాటర్ ట్యాప్,కాన్వ సాఫ్ట్ వేర్, పెడల్ బోట్,టచ్ బేస్ లెడ్, రిసిన్ ఆర్ట్,హైఫైవ్ యాక్టివిటీ మొదలైన ప్రాజెక్టులను 7,8,9 తరగతుల విద్యార్థులు తయారు చేసారు. అటల్ మెంటర్స్ సుజిత,శశి కుమార్ లు దీనికి సంబంధించిన శిక్షణను విద్యార్థులకు ఇచ్చారు.బూట్ క్యాంప్ మూడో రోజులలో తయారు చేసిన ప్రాజెక్టులను అన్ని తరగతుల విద్యార్థులు చూసే విధంగా శనివారం ప్రదర్శించారు. పాఠశాల స్థాయినుంచే విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలని బూట్ క్యాంప్ ను సందర్శించిన పెద్దకూరపాడు ఎంఈఓ టి. సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సైన్స్ పరికరాలు,ప్రయోగాలు, భావనల గురించి ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు సృజనాత్మకతతో మేధోశక్తిని పెంపొందించేందుకు ఇది ఉపయోగపడుతుందని దీనిలో పాల్గొన్న పెదకూరపాడు హైస్కూల్ హెచ్.ఎం రమణ అన్నారు.విద్యార్థులు సైన్స్ ద్వారా ప్రయోగాలు చేస్తూ వాటిని నిత్యజీవితంలో ఆలోచనాత్మకంగా అన్వయం చేసుకొంటూ ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అనంతరం బూట్ క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎ ఎ.శ్రీనివాస రెడ్డి అటల్ ల్యాబ్ ఇన్చార్జి జి. అరుణ, అటల్ మెంటర్స్,సైన్సు,మ్యాథ్స్ ఉపాధ్యాయులు,ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతి బిల్లు పార్లమెంటులో నెగ్గిన నేపథ్యంలో భారీ ర్యాలీ, టీడీపీ శ్రేణుల సంబరాలు

**చిలకలూరిపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ బిల్లు ద్వారా ఆమోదం పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చుతూ తమ ఆనందోత్సాహాలను వెలిబుచ్చారు. అలాగే క్యాంపు కార్యాలయం వద్ద విజయోత్సవ కేక్ ను కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు



,వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మాజీ మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ , పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి ,రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ ,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు మురుకొండా మల్లి బాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల వెంకట రమణ ,వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు ,జరీనా సుల్తానా,మిరియాల రత్నకుమారి,అమర రమాదేవి ,పోపురి లక్ష్మి, అనిత బాయి ,జంగా సుజాత ,కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, చేమిటిగంటి పార్వతి ,కూనలా ప్రమీల, యదాల సుజాత ,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఎమ్మెల్యే కన్నా ఆశీర్వాదం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణం. కాకతీయ కళ్యాణమండపంలో ముప్పాళ్ల మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



## టీటీడీ ఛైర్మన్ పై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు

**మాచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అని పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వ్యవహార శైలిపై వైసీపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బీఆర్ నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలితో టీటీడీ పవిత్రతను



దెబ్బతీస్తున్నాడని, ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడుని టీటీడీ ఛైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించి టీటీడీ పవిత్రను కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ పరిశీలకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**మాచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** స్థానిక నారాయణ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎస్సై సంధ్యారాణి, నారాయణ విద్యాసంస్థల జిల్లా ఏజీఎం జానకి రామిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి, అతిథులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న



యూకేజీ విద్యార్థులు ఒకటో తరగతికి ప్రమోషన్ అవుతున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ నిర్వహించి వారికి ప్రమోషన్ పట్టాలు అందజేసినట్లు తెలిపారు. చిన్నారులు రంగురంగుల గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో చూసి విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం చిన్నారుల నృత్యాలు, ఫ్యాన్సీ డ్రస్ పోటీల్లో చిన్నారుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్అండ్ డీ హెచ్ మారియా, జెడ్‌సీఓ రిహాని, భద్రారెడ్డి, గౌసియా, స్కూల్ ఇన్‌ఛార్జిలు రాజేశ్వరి, ఆంజనేయులు, ఉదయలక్ష్మి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవినాయక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్పీకర్,డిప్యూటీ స్పీకర్‌ను పదవుల నుండి తొలగించాలి

### ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి.

**క్రోసూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మరిడితల్లి ఉత్సవములో డప్పు కొడుతున్న షెడ్యూల్ కొలమునకు చెందిన నాగులపల్లి రామదాసు 60 సంవత్సరాల పైబడిన డబ్బు కళాకారుడు పై స్పీకర్ చింతకాయల అయ్యన్న చెంప దెబ్బ కొట్టినందున వెంటనే స్పీకర్ పదవి నుండి తొలగించి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనరబుల్ ఛైర్మన్ గార్లపాటి దాసు పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలకా



భాస్కరరావు పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల అచ్చితరావు డిమాండ్ చేసినారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ కూటమి పార్టీ నాయకులు రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట షెడ్యూల్ కులాల వారిపై దాడులు చేస్తూనే ఉన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డప్పు కొట్టి నేను పెద్ద మాదిగని అని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న సిఐ గఫూర్ తో పాటు ఎస్ఐలు ప్రేక్షక పాత్ర వహించడం దారుణం అన్నారు పాలకులు ఐదు సంవత్సరాలు ఉంటారు తర్వాత పోతారు డిపార్ట్మెంట్ వారు 35 సంవత్సరాలు సర్వీస్ లో ఉంటారు చట్టానికి లోబడి సర్వీసు చేయాల్సింది పోయి జతగాళ్లగా పని చేయడం సిగ్గుచేటు అన్నారు మొన్న ఒక డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అధికార మదంతో ఆకివీడు ఎస్సీ కాలనీలో రాముడు గుడి కడతాను అని వందల మంది నీ తీసుకువెళ్లి మత విద్వేషాలు రెచ్చగొట్టి షెడ్యూల్డ్ కులాల వారిపై దాడి చేయించి తిరిగి 58 మంది ఎస్సీలపై కేసు పెట్టించి జైలుకు పంపించినారు. వెంటనే వారిపై కేసు తొలగించి వారిని విడుదల చేయాలన్నారు ఎస్సీలకు కావలసింది రాముడి గుడి కాదు లైబ్రరీలు కట్టించాలన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డబ్బు కళాకారుడు చెంప చెల్లుమనిపించిన అసెంబ్లీ స్పీకర్ మరియు డిప్యూటీ స్పీకర్ను పదవుల నుండి తొలగించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేసినారు.

## తూనికలు,కొలతల అధికారుల తనిఖీలు

**కారంపూడి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలో తూనికలు కొలతల అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. కారంపూడిలోని భారత్ గ్యాస్ గోడౌన్‌లో తనిఖీలు చేపట్టి



డిక్లరేషన్ సరిగా లేకపోవడంతో కేసు నమోదు చేశారు. ఇనుప సామాను కొట్లు, ఎలక్ట్రికల్ షాపులపై కూడా తనిఖీలు చేపట్టి కేసు నమోదు చేసినట్లు అధికారి షేక్ జాన్‌సైదా తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రుల హక్కు అమరావతియే

**మాచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** ఆంధ్రులకు కొన్నాళ్లుగా ప్రశ్నగా మిగిలిన ఆంధ్రరాష్ట్రానికి రాజధానిగా నూతనంగా అమరావతిని కేటాయించడం ఎంతో సంతోషకరమని టీడీపీ వడ్డెర సంఘం రాష్ట్ర డైరెక్టర్ కొమెర దుర్గారావు అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రత్యేక ఆంధ్రకు ఇప్పటి వరకు రాజధాని లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో, నరేంద్రమోదీ ఆదేశాల మేరకు రాజ్యసభ, లోక్‌సభలో ఆమోదం పొందడం ప్రజలందరికీ సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## వేసవిలో నీటి ఎద్దడి రానీయకుండా
## చెరువులు నింపాలి : ఎమ్మెల్యే చదలవాడ ఆదేశం

**నరసరావుపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** ::రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలోని ఏ



వార్డులోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటమే ప్రాధాన్యత అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.పట్టణ ప్రజల అవసరాల నిమిత్తం ముందస్తు చర్యగా చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని ఆయన అధికారులను ఆదేశించారు.శనివారం నాడు ఎమ్మెల్యే గారు మున్సిపల్ డి.ఈ గారితో కలిసి నగరికల్లు సమీపంలోని నకరికల్లు చెరువును మరియు శాంతి నగర్ వద్ద ఉన్న చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు మరియు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా పరిశీలించడం జరిగింది. పూర్తిస్థాయిలో నీటి సామర్థ్యాన్ని నింపి ఆగస్టు వరకు రెండు పుట్ల నీటిని అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరిగేలోపే పట్టణానికి నీటిని అందించే ప్రధాన వనరులైన చెరువులను నింపడం ద్వారా ప్రజలకు నీటి కష్టాలు తప్పించవచ్చని పేర్కొన్నారు. ఎక్కడా సాంకేతిక లోపాలు తలెత్తకుండా,పంపింగ్ వ్యవస్థను సిద్ధం చేసి నీటి నిల్వలను పెంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ డి.ఈ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవి ,మడక ప్రసాద్ , వేముల పాండు ,నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పిన్నెల్లి సోదరుల అక్రమ ఆస్తుల లెక్క తేలుస్తాం
### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజం

**వెల్దుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అవినీతి అక్రమాలపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం వెల్దుర్తిలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిన్నెల్లి సోదరుల దౌర్జన్యాలను, భూదందాలను ఎండగట్టారు.



**విగ్రహాల దొంగతనం ఆరోపణలు..**

నువ్వే విగ్రహాల దొంగవని మీ బాబాయి, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి ఎప్పుడో ప్రకటించారు. ఆనాడు నువ్వు చేసిన దొంగతనాలకు నీ టీమ్‌లో పనిచేసిన వారే సాక్ష్యం చెబుతారని జూలకంటి ఎద్దేవా చేశారు.

**హత్యా రాజకీయాలు..**

గుండ్లపాడు జంట హత్యలు (చంద్రయ్య, జల్లయ్య) కేసులో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని సుప్రీంకోర్టే తేల్చిందని, ఎవరూ వారిని ఇరికించలేదని స్పష్టం చేశారు.

**ఈవీఎం కేసు దమనకాండ...**

2024 ఎన్నికల్లో ఈవీఎం బద్దలుకొట్టిన ఘటన, కారంపూడి, మాచర్ల ఏరియాల్లో సాగించిన హింసకు సీసీ ఫుటేజీలే సజీవ సాక్ష్యాలని గుర్తు చేశారు.

**అక్రమ ఆస్తు రికవరీ**

కారంపూడి, దుర్గి, వెల్దుర్తి మండలాల్లో ప్రజల నుంచి బెదిరించి లాక్కున్న వేల కోట్ల ఆస్తుల లెక్కలు తమ వద్ద ఉన్నాయని, దోచుకున్న ప్రజా ధనాన్ని ప్రభుత్వం రికవరీ చేస్తుందని హెచ్చరించారు.

**సరస్వతి భూముల ఇష్యూ..**

సరస్వతి సిమెంట్ భూముల వ్యవహారంలో పిన్నెల్లి జగన్ వద్ద కమిషన్ ఏజెంట్‌గా వ్యవహరించారని, గొడవల్లో చిక్కుకున్న కార్యకర్తలను కనీసం పట్టించుకోలేదని విమర్శించారు.

**నిఖార్సైన వాడివైతే ప్రమాణానికి సిద్ధమా?**

పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే జూలకంటి బహిరంగ సవాల్ విసిరారు. తాను ఎవరి వద్ద రూపాయి ఆశించే వ్యక్తిని కాదని, పిన్నెల్లికి దమ్ముంటే చెన్నకేశవ స్వామి సాక్షిగా ప్రమాణానికి రావాలని సవాల్ విసిరారు. 'ఉంగరాల బ్రదర్స్'గా పేరొందిన పిన్నెల్లి సోదరుల షాపుల ప్రారంభోత్సవాల పేరుతో కూడా యజమానులను పీడించేవారని ధ్వజమెత్తారు.

**15 ఏళ్ల పాలనలో పిన్నెల్లి చేసింది సున్నా..**

కూటమి ప్రభుత్వం వచ్చిన 22 నెలల్లోనే వేల కోట్ల అభివృద్ధి పనులు నియోజకవర్గంలో జరుగుతున్నాయి. కళ్లున్న కబోదిలా నటించకుండా అభివృద్ధిని చూడు పిన్నెల్లి అంటూ ఎద్దేవా చేశారు.

## అధికారులు స్పందిస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం!
### ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల స్పందన ముఖ్యపాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో



శనివారం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. వాటిని పరిశీలించి, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా విషయం తెలియజేసి, తక్షణమే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు అందించిన అర్జీల్లో నూతన పింఛన్లు, భూసమస్యలు, రెవెన్యూ సమస్యలు, వైసీపీ హయాంలో జరిగిన భూకబ్జాల వంటి సమస్యలు ఉన్నాయి.

## అమరావతి పై జగన్ కపట వేషాలకు మోదీ,చంద్రబాబు తెరదించారు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ప్రజా రాజధానిపై పగబట్టిన జగన్ దొంగనాటకాలు, కపట వేషాలకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా తెరదించారని, అమరావతి నిర్మాణ భద్రత, భవిష్యత్ పై ప్రజల నమ్మకానికి పూర్తి రక్షణ కల్పించారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

స్థానిక క్యాంపు కార్యాలయంలో కూటమినాయకులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి



వినతులు స్వీకరించారు. అనంతరం అమరావతి చట్టబద్ధత నిర్ణయంపై హర్షం వ్యక్తంచేశారు.స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి, వారికి తినిపించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పలు ప్రధానాంశాలపై స్పష్టత నిచ్చారు.

మావిగన్ తో జగన్ జాతీయస్థాయిలో నవ్వులపాలు లోక్ సభ, రాజ్యసభల్లో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చకు అన్నిపార్టీలు ఏకగ్రీవంగా మద్ధతిస్తే, జగన్ మాత్రం మతిస్థిమితం లేని వాడిలా ప్రవర్తించి, మావిగన్ ప్రతిపాదనతో జాతీయస్థాయిలో నవ్వుల పాలయ్యాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ప్రపంచం గర్వించేలా చంద్రబాబు నిర్మించ తలపెట్టిన అమరావతిపై విద్వేషం చిమ్మిన ఏకైక నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడన్నారు. భవిష్యత్ లో జగన్ లాంటి నియంత్రత్వ, అవకాశ వాద రాజకీయ నాయకులు అమరావతి కేంద్రంగా ఎలాంటి దుష్టరాజకీయాలు చేయకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చరిత్రాత్మకమైన నిర్ణయాన్ని ఆచరణలో పెట్టి, ఆంధ్రుల కలల సాకారానికి బీజం వేశాయన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం పెట్టుబడిదారులకు గట్టి భరోసా ఇవ్వడంతో పాటు, రైతుల త్యాగాలకు సార్థకత చేకూర్చిందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. రాజధాని ప్రాంతవాసులతో పాటు, ప్రజలు ఇకపై అమరావతిపై ఎలాంటి భయాందోళనలు లేకుండా నిశ్చింతగా ఉంటారన్నారు.రూ.2లక్షల కోట్లు వెచ్చిస్తున్నారన్నది జగన్, వైసీపీ దుష్ప్రచారమే రాజధాని నిర్మాణానికి చంద్రబాబు రూ.2లక్షల కోట్లు వెచ్చిస్తున్నారన్నది జగన్ దుష్ప్రచారమేనని, వైసీపీనేతలు వాస్తవాలు తెలిసీ, తెలియనట్టు నటిస్తూ, అజ్ఞానం, అవివేకం, అహంకారంతో మాట్లాడుతున్నారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్ట్ అయిన అమరావతికి బడ్జెట్లో కూడా ప్రభుత్వం రూపాయి నిధులు కేటాయించలేదని, అలాంటప్పుడు ప్రజలసొమ్ముతో నిర్మిస్తున్నారని ఎలా చెబుతారన్నారు. చంద్రబాబు ఆలోచనలు, ఆకాంక్షలకు, ప్రజల నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నవైసీపీ త్వరలోనే కనుమరుగవుతుందని ఆయన చెప్పారు.

ఎన్.హెచ్167ఏ డిజైన్ లోపాలపై తాను, ఎంపీ అధికారులతో మాట్లాడామని, జాతీయ రహదారి (ఎన్.హెచ్167ఏ) నిర్మాణంలోని లోపాలు, ముఖ్యంగా సరైన చోట అండర్ పాస్ లు నిర్మించనందున ప్రమాదాల వల్ల 7,8 మంది చనిపోయినట్టు పసుమర్రు గ్రామస్తులు తనకు తెలియచేశారని ప్రత్తిపాటి వివరించారు. వింజనంపాడు, అనంతవరం మార్గాలకు వెళ్లే క్రమంలో సరైన చోట అండర్ పాసులు లేనందువల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని వారు చెప్పారన్నారు. సమస్య తీవ్రతను గమనించి, తాను, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడినట్టు ప్రత్తిపాటి చెప్పారు. యుద్ధప్రాతిపదికన సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని, వెంటనే నిర్మాణ లోపాలను సవరిస్తూ, తాజాగా అంచనాలు రూపొందించాలని అధికారులకు స్పష్టంగా తెలియచేశామని ప్రత్తిపాటి తెలిపారు. సీఎం అభ్యర్థనపై కేంద్రం వెంటనే స్పందించాలి నియోజకవర్గంలో శనగలు, మొక్కజొన్నల కొనుగోళ్ల సమస్యపై అధికారులతో మాట్లాడినట్టు ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 94,500 టన్నుల శనగలు కొన్నారని, ఇంకా 4 లక్షల టన్నులకు పైగా సరుకు నిల్వ ఉందని, మొత్తం కొనుగోళ్లు జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరినట్టు ప్రత్తిపాటి తెలిపారు.రైతుల ఇబ్బందులు గ్రహించే సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు లేఖ రాశారని, సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి లేఖపై, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మద్ధతు ధరకే రైతుల వద్ద ఉన్న శనగలు, మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి కోరారు.

## జనగణలో భాగంగా తొలి విడతలో మండల పరిధిలో గృహ గణనన

**యడ్లపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** దేశ జనగణనలో భాగంగా తొలి విడతలో మండల పరిధిలోని గృహ గణన మే, 1 నుంచి 30 వరకు నిర్వహిస్తామని తహసీల్దార్ విజయశ్రీ శనివారం తెలిపారు. ఇందులో భాగంగా ఇండ్ల స్వీయ గణన ఏప్రిల్ 16 నుంచి 30 వరకు గృహ యజమానులు ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు ప్రభుత్వం రూపకల్పన చేసిన ఆన్లైన్ వెబ్సైట్ లో లాగిన్ అయి గృహాలకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తే ఐడీ లభిస్తుందన్నారు. ఎన్యూమరేటర్లు ఇళ్లకు వచ్చినప్పుడు సదరు ఐడీ చెబితే సరిపోతుందన్నారు. జన గణనలో భాగంగా 98 మంది ఎన్యూమరేటర్లు, 17 మంది సూపర్వైజర్లు, ఇద్దరు ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొంటారన్నారు. వీరిని మూడు బ్యాచ్లుగా విభజించి ఈనెల 2 నుంచి 23 వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తారన్నారు. మండల సెన్సెక్స్ ఛార్జి అధికారిగా తహసీల్దార్, ఎంపీడీవో డిప్యూటీ సెన్సెక్స్ అధికారిగా ఎంపీడీవో వ్యవహరిస్తారన్నారు.

## ఉచిత మంచినీటి చలివేంద్రం ఏర్పాటు

**వినుకొండ,ఏప్రిల్4,ప్రభాతవార్త:** పట్టణంలోని దస్తావేజు లేఖర్ల పరిరక్షణ,సంక్షేమ సమితి ఆధ్వర్యంలో తాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని వినుకొండ సబ్ రిజిస్టర్ షేక్ మాలిక్ షా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వేసవి కాలం ఎండలు అధికంగా




ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. దస్తావేజు లేఖర్ల సంఘం ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం నాయకులు,దస్తావేజు లేఖర్లు,వారి సహాయకులు,కంప్యూటర్ ఆపరేటర్లు,స్టాంపు వెండార్లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న
## జ్యోతి పౌండేషన్ అధ్యక్షురాలు వలేటి కుమారి
### -మృతిచెందిన వృద్ధురాలికి ఘనంగా అంత్యక్రియలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** అందరూఉన్నా అనాథగా మిగిలిన ఒక వృద్ధురాలి దీన గాథ, పరిస్థితిని 8నెలలు క్రితం తెలుకొన్న స్థానిక జ్యోతి పౌండేషన్ అధ్యక్షురాలు వలేటి కుమారి ఆమెకు సపర్యలు చేస్తూ ఉన్నారు.



వృద్ధాప్యం వలన శనివారం తెల్లవారుజామున ఆ వృద్ధురాలు తుదిశ్వాస విడిచింది.ఈ విషయాని వృద్ధురాలి కుమార్తెకు ఫోన్ చేసినా ఎవరూ ఎత్తలేదు. ఈ పరిస్థితుల్లో స్వయంగా వలేటి కుమారి మృతురాలి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే సత్తెనపల్లి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికురాలుగా చేసిన వల్లాల పద్మ వృద్ధాప్యం లో నా అనే వాళ్ళు ఉన్నా పట్టించుకుపోవటంతో సుమారు 8నెలలు క్రితం మంచానికే పరిమితమైంది. అప్పటికే శరీరంలో పుండ్లు పడి తీవ్ర దుర్గంధంతో దగ్గరకు ఎవరు వెళ్లలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న వలేటి కుమారి 8నెలలు నుంచి ఆమెకు శరీరం శుభ్రం చేయటం మరియు అవసరం అయిన మంచినీరు ఆహారం ఆమె స్వయంగా అందిస్తూ ఆమె ఉంటున్న ఇంటికి వెళ్ళి ప్రతినిత్యం సేవలు చేస్తూఉండేవారు. శనివారం తెల్లవారుజామున వృద్ధురాలు తుది శ్వాస విడవగా ఆమె కుమార్తెకు ఫోన్ ద్వారా తెలియజేయటానికి ప్రయత్నం చేయగా వారు ఫోన్ ఎత్తలేదు, గత నెలక్రితం ఆమె కుమార్తె కు ఫోన్ చేసి తల్లి విషయం తెలపగా కనీసం ఆమెకు చూడటానికి కూడ రాలేదు. కాగా, వలేటి కుమారి జ్యోతి పౌండేషన్‌కార్యాలయంలో వృద్ధురాలి భౌతిక కాయాన్ని ఉంచి నివాళులర్పించారు.ప్రజా సేవకులు గంజి వీరాస్వామి, ఎన్.ఆర్.ఐ గుండవరపు అనిల్ కుమార్ ఆర్థిక సహాయంతో వృద్ధురాలికి అన్నితానై వలేటికుమారి వృద్ధురాలికి అంతిమ క్రియలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అంతిమ యాత్రలో ఆమె భౌతిక కాయాన్ని వలేటి కుమారి, గంజి వీరాస్వామి తదితరులు స్వయంగా పాడిమోసి మానవత్వం చాటుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఆ ప్రాంత వాసులు వలేటి కుమారి చాటుకొన్న మానవత్వం నకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలేటి కుమారి, గంజి వీరాస్వామి, తులసి, పాస్టర్ బక్క సుబ్బారావు మరియు జ్యోతి పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ పదవీ నుంచి
## బిఆర్ నాయుడును తొలగించాలి : గోపిరెడ్డి

**నరసరావుపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిలో అపవిత్రుడైన బిఆర్. నాయుడు కూర్చోవడానికి అర్హత లేదని, అతన్ని తక్షణమే ఆ పదవి నుంచి తొలగించి ఆలయ పవిత్రతను కాపాడాలని వైసీపీ పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. టీటీడీ చైర్మన్ బిఆర్. నాయుడుని తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని కోరుతూ శనివారం డాక్టర్



గోపిరెడ్డి స్థానిక బరంపేటలోని శ్రీ లీలా వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 101 కొబ్బరికాయలు కొట్టి, టీటీడీ చైర్మన్ బిఆర్. నాయుడుని తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన టీటీడీ చైర్మన్ గా బిఆర్. నాయుడు నియమించినప్పటి నుంచి వరుసగా అపవిత్ర సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. తిరుమల లడ్డు విషయం, పరకామణి చోరీ విషయం, బస్సులు తగలబడటం, క్యూలైన్లో భక్తులు పాముకాటుకు గురికావడం వంటి వరుస దుస్సంఘటనలు జరగటం, అలాగే రాష్ట్రంలో వరుసగా అనేక దుస్సంఘటనలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రజలందరూ భావిస్తున్నారని తెలిపారు. బిఆర్. నాయుడు లాంటి అపవిత్ర వ్యక్తులకు పవిత్రమైన టిటిడి చైర్మన్ స్థానంలో కూర్చోవడానికి అర్హత లేదని దేవస్థానం మలినం అవుతుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి వెళ్ళినప్పుడు బిఆర్. నాయుడుని వెంటబెట్టుకొని దేవస్థానం క్యూలైన్లు, పరిసర ప్రాంతాలన్నీ తిరిగారని దాని వల్ల ఆయనకు కూడా చెడ్డ పేరు వస్తుందని చెప్పారు. దేవస్థానం పవిత్రతను మంట కలిపిన బిఆర్. నాయుడుని తక్షణమే టిటిడి చైర్మన్ పదవి నుంచి తొలగించి, ఎటువంటి దురలవాట్లు లేని, దేవస్థానం పవిత్రత కాపాడే మంచి వ్యక్తిని ఆ పదవిలో నియమించాలని వైసీపీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**వినుకొండ,ఏప్రిల్4,ప్రభాతవార్త:** భారత మాజీ ఉప ప్రధాని,అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు సురేష్ బాబు ఆదేశాల మేరకు,పల్నాడు జిల్లా అధ్యక్షులు మేళం మధుబాబు సూచనలతో ఈ కార్యక్రమం జరిగింది. ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ముట్లూరు భాస్కర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పాలాభిషేకంతో శుద్ధి చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముట్లూరు భాస్కర్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా,సంఘ సంస్కర్తగా,దేశ ఉప ప్రధానిగా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా



అధ్యక్షులు తిలక్ నాయక్,బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి మేడం రమేష్,పల్నాడు జిల్లా సెక్రటరీ జానుబాబు,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి దాతల విరాళం

**నరసరావుపేట టౌన్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని కోట సెంటర్ పులుపుల వారి వీధిలో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ సహిత యోగానంద సహిత లక్ష్మి ్మ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం అందజేశారు. వివరాలను శని వారం ఆలయ కమిటీ సభ్యులు వనమా కృష్ణ తెలియజేశారు. పట్టణంలోని రామిరెడ్డి పేటకు చెందిన రావెళ్ల నాగేశ్వరరావు చంద్రావతి దంపతులు పేరుపై వారి మనవడు జీ లలిత్ విక్రమ్ సింహ 1 లక్ష వెయ్యి 116ల విరాళం అందజేశారని తెలియజేశారు. అదేవిధంగా కామినేని అనిల్ కుమార్ 1లక్ష వెయ్యి 116 లు అందజేశారు.దాతలకు స్వామివారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలను అర్చకులు అందజేశారు. దేవాలయ నిర్మాణంలో సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వనమా కృష్ణ వనమా శ్రీనివాసరావు,కోవూరు శివ శ్రీనుబాబు,జి మురళి తదితరులు పాల్గొన్నారు.



## సైదారెడ్డి మృతికి కన్నా నివాళి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సత్తెనపల్లి రూరల్ మండలం పాకాలపాడు గ్రామంలో కాల్వపల్లి సైదారెడ్డి మృతిచెందారు. విషయం తెలుసుకుని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సైదారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 చట్టం అమలు : రేపల్లె డిఎస్పీ



**రేపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని రేపల్లె సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, నిరసనలు, ఊరేగింపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేపల్లె పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

బాపట్ల జిల్లా వార్త



## పోలీసు విచారణకు హాజరైన నాగమోహన్‌కృష్ణ

**రేపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఫ్లెక్సీల వ్యవహారంలో రేపల్లె పోలీసులు నమోదు చేసిన కేసులో శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. పట్టణ ఎస్ఐ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిత్రాల ఒబేదు, కరేటి శేషగిరిరావు, బొర్రా శ్రీనివాసరావు, చిమటా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### 6న కొల్లూరు,7న భట్టిప్రోలు,8న వేమూరులో నిర్వహణ

**బాపట్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం ఈ వారం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకే వెళ్లనుంది. సాధారణంగా ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈ నెల 6, 7, 8 తేదీలలో వేమూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఏప్రిల్ 6 (సోమవారం): కొల్లూరు మండలం, ఎంపీడీఓ కార్యాలయం. ఏప్రిల్ 7 (మంగళవారం): భట్టిప్రోలు మండలం, ఎంపీడీఓ కార్యాలయం. ఏప్రిల్ 8 (బుధవారం): వేమూరు మండలం, ఎంపీడీఓ కార్యాలయం. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. వరుసగా మూడు రోజుల పాటు మండల స్థాయిలోనే స్పెషల్ పిజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ సోమవారం (ఏప్రిల్ 6న) బాపట్ల జిల్లా కలెక్టరేట్‌కు ఎవరూ అర్జీలతో రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆయా మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర ప్రాంతాల ప్రజలు తమ పరిధిలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు లేదా తహాశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. ఫిర్యాదుల స్థితిగతుల కోసం 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఆన్‌లైన్ ద్వారా అర్జీలు సమర్పించేందుకు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చునని ఆయన తెలిపారు



# వేమూరులో సీఎం పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం

### స్థలాలను పరిశీలించిన ఎస్పీ ఉమామహేశ్వర్

**బాపట్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9న బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో, జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు మండలంలోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న సూరేపల్లి గ్రామం, కొల్లూరు మండలం చినపులివర్రు పరిధిలోని పలు ప్రాంతాలను ఎస్పీ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రతా పరమైన అంశాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఎస్పీ స్వయంగా డ్రోన్‌లను ఎగురవేసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, గ్రామస్థులతో మాట్లాడి, పర్యటనకు అన్ని విధాలా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసేందుకు కసరత్తు చేశారు. ఈ ప్రక్రియలో అధికారులు పాటించాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు, ఆర్డీవో శ్రీదేవి, జిల్లా ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, వేమూరు సీఐ ఆంజనేయులు, ఆయా మండలాల ఎస్సైలు, ఇతర పోలీసు మరియు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# భ్రూణ హత్యలు చేస్తే కఠిన చర్యలు: కలెక్టర్ వినోద్ కుమార్

### -స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘా ఉంచాలి- చీరాలలో కొత్త సెంటర్ల దరఖాస్తుల పరిశీలన వేగవంతం

**బాపట్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టాలని, ఆడపిల్లలను కడుపులోనే చిదిమేసే వారిపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భంలో ఉన్న బిడ్డను పుట్టకముందే అంతం చేయడం అత్యంత బాధాకరమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో మాతృ, శిశు మరణాలను అరికట్టడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న స్కానింగ్ సెంటర్లపై పకడ్బందీగా నిఘా ఉంచాలన్నారుగర్భస్రావానికి దారితీసే మందుల అమ్మకాలను అరికట్టేందుకు జిల్లాలోని 500 ఔషధ దుకాణాలను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో కలిసి తనిఖీ చేయాలని సూచించారు. త్వరితగతిన విచారణ: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, దాడులు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. లింగ వివక్షను అంతం చేసేందుకు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి జి. వాణి పేర్కొన్నారు. విద్యార్థుల్లో మార్పు వస్తేనే



సమాజంలో మెరుగైన ఫలితాలు వస్తాయని, అందుకే విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆమె కోరారు. చీరాలలో కొత్తగా ఏర్పాటు కానున్న రెండు స్కానింగ్ సెంటర్ల దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్. విజయమ్మ, డి.సి.హెచ్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి, కమిటీ సభ్యులు డాక్టర్ రామకృష్ణ హనుమాన్, మరియమ్మ, షాడో ప్రతినిధి రాజాసాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న కూటమి ప్రభుత్వం : నాగమోహన్‌కృష్ణ

**రేపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఎంతో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవాలయానికి ఛైర్మన్‌గా కొనసాగుతున్న బిఆర్ నాయుడు ఆ పదవికే అనర్హుడని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ అన్నారు. శనివారం మాజీ సిఎం జగన్‌మోహన్ రెడ్డి పిలుపుతో రేపల్లె పట్టణంలోని 12వ వార్డు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమోహన్‌కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తిరుమల తిరుపతి ప్రతిష్టకు భంగం కలిగిస్తూనే ఉన్నారని విమర్శించారు. గతంలో ఎంతో పవిత్రమైన తిరుమల తిరుపతి ప్రసాదమైన లడ్డూపై విషప్రచారంతో మహాపాపం మూటగట్టుకున్నారని ఆయన ఆరోపించారు. మహిళల పట్ల గౌరవంలేని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఎక్కువ



దేవాలయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్మించిన సంగతి ప్రజలకు తెలుసునని గుర్తు చేశారు. జగన్మోహన్‌రెడ్డికి కుల, మతాలను అంటగట్టి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆందోళనవ్యక్తం చేశారు. దేవాలయాల కూల్చివేత చంద్రబాబు పాలనలోనే జరిగిందని నాగమోహన్‌కృష్ణ చెప్పారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తిరుమల కొండ ఏడుకొండలుగా ప్రకటించి జీవో జారీచేస్తే నారా చంద్రబాబునాయుడు ఆ జీవోను రద్దు చేస్తానని ఎందుకు ప్రకటించారని నాగమోహన్‌కృష్ణ ప్రశ్నించారు. హిందూ ద్వేషి ఎవరో దీనిని బట్టి అర్థమవుతుందన్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుకు మంచి బుద్ధిని శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షుడు కరేటి శేషగిరిరావు, రేపల్లె మండల పార్టీ అధ్యక్షుడు మేడికొండ అనిల్, చెరుకుపల్లి, నిజాంపట్నం, నగరం మండలాల పార్టీ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, ఇంకొల్లు రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు చిమటా బాలాజీ, చిత్రాల ఒబేద్, రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్‌మోహన్ మాలవ్య, బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కె.వెంకటకృష్ణారెడ్డి, రేపల్లె నియోజకర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు వి.నాగలక్ష్మి, నియోజకవర్గ అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు నిజాంపట్నం అనంతలక్ష్మి, పి.శ్రీలక్ష్మి, ఆలా రాజ్‌గోపాల్ యాదవ్, దాసు, వీరేంద్ర, షేక్ గౌస్, షేక్ అబ్దుల్ కుద్దుస్, షేక్ ఖాదర్ భాషా, సముద్రాల ప్రభు కిరణ్, తోట శివ, తిరుపతి, జి.గోపి, ఎం.వసంత రావు, పట్టెం శ్రీనివాసరావు, ఆలూరి ప్రదీప్, లోయ నాగరాజు, పంతగాని రమేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల కలెక్టరేట్‌లో ఆధునిక మరుగుదొడ్ల ప్రారంభం

**బాపట్ల, ఏప్రిల్4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి స్వచ్ఛతే పునాది అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల (పురుషుల) సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్యాలయానికి జిల్లా నలుమూలల నుండి వచ్చే సందర్శకులు, అర్జీదారుల సౌకర్యార్థం ఈ అధునాతన మరుగుదొడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు రూ. 21 లక్షలు,



జిల్లా పరిపాలన నిధులు రూ. 9 లక్షలు.. వెరసి రూ. 30 లక్షల వ్యయంతో వీటిని అత్యంత నాణ్యమైన హంగులతో నిర్మించామన్నారు.

ఈ సముదాయంలో మహిళలు, పురుషులు మరియు వికలాంగుల కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరంతర నీటి సరఫరా, మెరుగైన శానిటేషన్, వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. సముదాయంలో వెలుతురు సమస్య తలెత్తకుండా తగిన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రత ఉండేలా పర్యవేక్షించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆయన ఆదేశించారు. మహిళల మరుగుదొడ్ల సముదాయాన్ని బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ పథకం పై అవగాహన

**రేపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేనేత, మరమగ్గాల కార్మికులకు అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకంపై శనివారం ఇసుకపల్లి




చేనేత సహకార సంఘం కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఉచిత విద్యుత్ పథకం విధి విధానాల గురించి చేనేత జౌళిశాఖ అభివృద్ధి అధికారి ప్రశాంత్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేనేజరు కౌతరపు శోభన్‌బాబు, ఆకురాతి గంగమ్మ, కె.వి.నాంచారరావు, ఎ ం.ఎస్.తేజ్‌కుమార్, వీరశంకర్, సీతారామయ్య, చేనేత కార్మికులు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన పై అధికారుల సమీక్షా సమావేశం

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** భట్టి ప్రోలు మండలంలోని సూరేపల్లి రెవెన్యూ గ్రామం పరిధిలో ఈ నెల 9వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటిస్తున్న సందర్భంగా శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎస్ఇఆర్‌పి సిబ్బందికి



సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను సిఎం చంద్రబాబు నాయుడు పంపిణీ చేస్తారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలినట్లు వెలుగు పి.డి బి.సింగయ్య చెప్పారు. ముందస్తు చర్యలలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ, ఎస్‌హెచ్‌జి మహిళలు మొబలైజేషన్, ఒక కుటుంబం ఒక సుస్థిర జీవనోపాధి, స్టాల్స్ ఏర్పాటు తదితర అంశాలపై సింగయ్య ప్రసంగించారు. ఎపిఎం, సిసిలు, వివోఏలు, ఎంఎస్ఇసి సభ్యులలో అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, ఎంఎస్ అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి, సిసిలు హనోక్, రజినీ, నరేంద్ర, ఎంఎస్ఎలు శిరీష, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కొండంత అండ.. సీఎంఆర్ఎఫ్!

### -బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరీ యూనెట్

**పిట్లవానిపాలెం, ఏప్రిల్4. ప్రభాతవార్త:** పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో కార్పొరేట్ వైద్యానికి దూరంగా ఉండకూడదన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరీ యూనెట్ స్పష్టం చేశారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సహకారంతో, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు భరోసా కల్పిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామానికి చెందిన చందోలు యెహోషువ తన కుమార్తె అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్న యెహోషువకు, డాక్టర్ గ్లోరీ యూనెట్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అండగా నిలిచారన్నారు. వారిద్దరి చొరవతో వైద్య ఖర్చుల బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధికి పంపగా, తక్కువ సమయంలోనే మంజూరైన చెక్కును శుక్రవారం బాపట్ల ఎమ్మెల్యే చేతుల మీదుగా యెహోషువ అందుకున్నారు. కృతజ్ఞతలు తెలిపిన బాధితుడుశనివారం డాక్టర్ గ్లోరీ యూనెట్‌ను స్వయంగా కలిసి యెహోషువ తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం స్పందించి ఇంత త్వరగా ఆర్థిక సాయం అందిస్తుందని ఊహించలేదు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, డాక్టర్ గ్లోరీ యూనెట్ మాకు నిజమైన దేవుళ్లలా సాయం చేశారు. కూటమి ప్రభుత్వానికి, సీఎంకు



రుణపడి ఉంటాం" అని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంగుపాలెం గ్రామ ప్రజలు, మాలాంటి ఎందరో పేదలకు అండగా నిలుస్తున్న డాక్టర్ గ్లోరీ యూనెట్‌ను అభినందిస్తూ, మీ సేవలు ఇలాగే కొనసాగాలని కోరుకున్నారు.

## విద్యార్థులకు మొక్కల పంపిణీ

**రేపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం గార్డెన్ బ్లూమ్స్ సంస్థ నిర్వాహకురాలు కె.హరిణి



మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రధానోపాధ్యాయురాలు తలత్ ఫాతిమా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గార్డెన్ బ్లూమ్స్ సభ్యులు సూర్యలక్ష్మి, శివకుమారి, శ్రీనివాసరావు, ధశరథ, అమృత, కీర్తన, తపస్వి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పిద్దాం

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పిద్ధాం అనే ప్రచార రథం కార్యక్రమాన్ని శనివారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.



టి.యు.బి.బాలాజీ ఆడియో ఆవిష్కరించారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఊరి బడిని రక్షించుకునేందుకు కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో ఎన్.దేవరాజు, డి.వి.లలిత మల్లేశ్వరరావు, బి.వినోద్‌కుమార్, జి.శాంతారావు, ఎండి అల్తాఫ్ హుస్సేన్, వి.సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్ మొవ్వ వెంకట సుబ్బారావు వైద్య సేవలు తరతరాలకు ఆదర్శనీయం

**చెరుకుపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** గత 50 సంవత్సరాలుగా రాంభట్ల వారి పాలెం లో విజయ నర్సింగ్ హోమ్ ద్వారా వైద్యులు మొవ్వ వెంకట సుబ్బారావు అందించిన వైద్య సేవలు వెలకట్టలేనివని పలువురు గ్రామ పెద్దలు అన్నారు. వైద్యుడిగా 50 సంవత్సరాలు సేవలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామం లోని, చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని పలువురు శనివారం ఆయన్ని ఘనంగా సత్కరిం చారు. గ్రామం, చుటు ప్రక్కల ప్రాంతాల్లో ఇప్పటివరకు




ఎన్నో లక్షల మందికి ఆయన వైద్య సేవలు అందించారని ముఖ్యంగా పేదలకు ఆయన చేసిన సేవలు ఎంతో విలువైనవి అన్నారు. తాను చేసే వైద్యాన్ని డబ్బుతో కాకుండా ఒక వైద్యుడిగా, సామాజిక దృక్పథంతో ఎంతోమందికి వైద్య సేవలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మొవ్వ వెంకట సుబ్బారావు ను దుశ్యాలు వాళ్ళు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్టు శ్రీనివాసరెడ్డి ,మాచర్ల శ్రీనివాసరావు, పిట్టు సాంబిరెడ్డి , మాచర్ల పూర్ణచంద్రరావు, శ్యామల, వైద్యశాల సిబ్బంది, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## రాజవోలులో అగ్ని ప్రమాదంలో పూరీలు దగ్ధం

**చెరుకుపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**

చీకటిగా ఉందని కొవ్వొత్తి వెలిగించగా ప్రమాదవశాత్తు ఇంటికి అంటుకుని పూరిల్లు అగ్నికి ఆహుతి అయిన సంఘటన మండలంలోని రాజవోలు గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం



గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీలో కొమరగిరి వెంకటలక్ష్మి భర్త తిరుపతయ్యలకు చెందిన పూరి ఇంట్లో దీపం వెలిగించగా ప్రమాదవశాత్తు ఇంటికి అంటుకుంది. ప్రమాద సమయంలో ఇంట్లో భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ స్థానికులు వెంటనే స్పందించి మంటలు ఆర్పి వేయడంతో ఎటువంటి తీవ్రస్థాయి నష్టం జరగకపోవడంతో స్థానికులు బాధితులు ఊపిరి వేసుకున్నారు. సంఘటన తెలుసుకున్న యానాదుల యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చౌటూరి రమేష్ బాధితులను పరామర్శించి, సంఘం తరఫున త్వరలో తగిన సహాయ సహకారాలు అందిస్తామని బాధితులకు ధైర్యం చెప్పారు.

## పంట కోత అనంతరం రైతులకు సూచనలు

**నగరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పంట కోత అనంతరం రైతులు యంత్రాలను ఉపయోగించి మరింత అభివృద్ధి సాధించాలని మండల వ్యవసాయ అధికారి వి. రమేష్ బాబు అన్నారు. శనివారం నగరం మండల రైతులను వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ



గుంటూరు వారి ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రలో భాగంగా బా పట్ల లో సాంకేతిక పరిజ్ఞాన పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోత అనంతరం రైతులు మరి మినీ రైస్ మిల్, వరి పిండి మిషన్, మినుములు గుళ్ళు తీసే మిషన్, దాల్ మిషన్, వేరుశనగ ఆయిల్ తీసే మిషన్ పరికరాల గురించి రైతులకు వివరించారు. యంత్రాల ధరలు ఉపయోగించే పద్ధతులు, అవి దొరికే ప్రదేశాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ .ఏడుకొండలు, డాక్టర్ వి .వాసుదేవరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9న జాతీయ లోక్ అదాలత్

**రేపల్లె, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రేపల్లె న్యాయస్థానంలో ఈ నెల 9వ తేదీ జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.పి.డి.వెన్నెల చెప్పారు. శనివారం న్యాయవాదులు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సివిల్, క్రిమినల్ కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కక్షిదారులను జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మేకా పూర్ణచంద్రరావు, పి.జె.హనోక్, పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## చెరుకుపల్లిలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**చెరుకుపల్లి ,ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** చెరుకుపల్లిలోని సిరి హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ వైద్యులు కాటూరి వరుణ్ కిరణ్, కాటూరి వర్షా తరుణ్ శనివారం తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఖాదర్ ఖాన్ వైద్యశాలలో నూతన వైద్యశాలను ప్రారంభిస్తున్న సందర్భంగా పేదలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్, లాప్రోస్కోపిక్ సర్జరీ ,జనరల్ సర్జరీ, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ వంటి పలు వైద్య సేవలపై అవగాహన కల్పించి వాటికి సంబంధించిన వైద్య పరీక్షల సైతం నిర్వహించినట్లు వారు తెలిపారు. వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు చెరుకుపల్లి చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు తెలిపారు.

# హోరాహోరీగా కొనసాగుతున్న ఎడ్లబల ప్రదర్శన పోటీలు

**తెనాలి టౌన్ ఏప్రిల్4(ప్రభాతవార్త):** శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో, గత ఆరు రోజులుగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలోకొనసాగుతున్న ఆలపాటి శివరామకృష్ణయ్య జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు చాలా ఉత్కంఠ భరితంగా హోరాహోరీగా కొనసాగుతున్నాయి. శనివారం చివరి రోజు సీనియర్స్ విభాగంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 12 జతల ఒంగోలు జాతి గిత్తలు పాల్గొన్నాయి. ఉదయం నుండి ప్రారంభమైన ఈ పోటీలు శనివారం రాత్రి వరకు కొనసాగాయి. చివరి రోజు కావడంతో ఈ పోటీలను తిలగించడానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఒంగోలు జాతి గిత్తలు ఒకదానికొకటి పోటీపడి బండలాగుడు పోటీల్లో హోరాహోరీగా తలపడంతో ప్రేక్షకులు చప్పట్ల తో వాటిని ఉత్సాహపరిచారు. చిన్నారులు మహిళలు సైతం ఈ పోటీలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం పోటీల్లోని విజేతలకు కమిటీ వారిచే బహుమతులు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు

# మైనారిటీల అభివృద్ధి కోరుకునే వ్యక్తి ఎంఎల్సి ఆలపాటి : ఎండి.ఖుద్దూస్

**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్4(ప్రభాతవార్త):** రాజకీయాలైతేనే ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుందని మనసా వాచా నమ్మిన వ్యక్తి శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ పేర్కొన్నారు. శనివారం శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పుట్టినరోజును పురస్కరించుకుని తెనాలి పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని ఆధ్వర్యంలో స్థానిక రామలింగేశ్వర పేటలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ మైనారిటీల రక్షకుడు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధిని కోరుకునే వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని తెనాలి నియోజకవర్గంలో



మైనారిటీలు ఆయన అండ, దండ చూసుకునే పయనం చేస్తున్నారని ఏ సహాయం కావాలన్నా నేనున్నా అని ముందుండి నడిపించే వ్యక్తి ఆలపాటి రాజా అని అటువంటి వ్యక్తి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహిద్దీన్, నాసర్, నాగూర్, అక్బర్, కరిముల్లా, పఠాన్ నాగూర్, సాదిక్, దావూద్, మస్తాన్, రబ్బానీ, భక్షి మాబు భాషా, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచశాంతి కోసం మంగళగిరిలో రన్ ఫర్ జీసస్ భారీ ర్యాలీ

**మంగళగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ప్రపంచశాంతి ని కాంక్షిస్తూ, మంగళగిరి క్రైస్తవ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ పేరిట భారీ ర్యాలీ జరిగింది. ప్రతి సంవత్సరం గుడ్ ఫ్రైడే మరుసటి రోజు తెలుగు




రాష్ట్రా లలో నిర్వహించే ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం మంగళగిరిలో కూడా అంబేద్కర్ సెంటర్ నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమం లో తొలుత ఐక్యవేదిక ప్రతినిధులు పీ. తిమోతి, బీ. రవిప్రకాష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ అగ్రనేత, ఏపీ పద్మశాలియ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రపంచశాంతి కోసం అన్ని మతాల ప్రజలు ఐక్యమై, ముందుకు సాగాలని కోరారు. నియోజకవర్గ జనసేన ఇంచార్జ్, ఏపీ మెడికల్ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్రైస్తవులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర నేత, మునిసిపల్ మాజీ చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ క్షమాగుణాన్ని లోకానికి చాటిన సంస్కర్త జీసస్ అన్నారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలు బేతు వివేక్, జోసెఫ్ కొదమల, ఆర్. వై. దాస్, కే. రూఫస్, ఫాదర్ చిన్నప్పరెడ్డి, ఆర్. సి. ఎమ్. సంస్థ జే.ఎమ్. జే ప్రతినిధి సిస్టర్ జెస్సి ఇంకా పాస్టర్స్ ,దాసి పాల్, నవీన్, ఇల్లూరి జోసెఫ్, ఏ, వీ ఎస్. మణి, అరుణ్ కుమార్, జీ. మృత్యుంజయుడు, పిల్లి దయారత్న కుమార్, బేతాళ రాజు, సంజయ్ రాజేష్ పావురాలను ఎగురవేసి, జాతీయ పతకాన్ని, ర్యాలీ పతకాన్ని ఊపి శాంతి ర్యాలీ ని ప్రారంభించారు. అనంతరం... ఆర్. టి. సీ. బస్ స్టేషన్, పాత బస్టాండ్, గోపాలకృష్ణ థియేటర్ మీదుగా, దిగుడుబావి సెంటర్, పాత మంగళగిరి మీదుగా మిద్దె సెంటర్, బాప్టిస్ట్ పేట, నాంచారమ్మ చెరువు మీదుగా గాలిగోపురం నుండి గౌతమ బుద్ధా రోడ్ మీదుగా ఈద్గా ప్రాంగణం చేరింది. ఇంకా ఈ భారీ ర్యాలీ లో పాస్టర్స్, సోషల్ ఆక్టివిస్ట్స్ కారుమంచి రామారావు, గోవాడ దుర్గారావు, బేతు ప్రశాంత్, కోలా దానియేల్, పీటర్, స్టాన్లీ బాబు, కేకే జోసెఫ్, కే దేవభూషణం, సన్నెకంటి మోజస్, ఎన్. శ్యాంసన్, ఎన్. విజయరాజు, ఎం. సుధీర్, లాబాన్ సుకుమార్, పాల్ శౌరి. మాతంగి భాస్కర రావు, డీ. బాపూజీ, కే శ్యాంబాబు, వి. ఏసుబాబు, బి. సూరిబాబు, మెల్కి సెదక్, పులి బోయజ్, కొత్త శ్యాంసన్, పి ప్రేమ్ కుమార్, కలకోటి ఎలీషా, శిఖ రాజారావు, జి. శామ్యూల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## శ్రీరామ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 4(ప్రభాతవార్త ):** వాహన చోదకులు నిర్నిత వేగంతో పయనిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మల్లేశ్వరి, సౌజన్యలు కోరారు. శనివారం గుంటూరు శివారు ఏటుకూరు బైపాస్ సమీపంలోని శ్రీరామ్



ఫైనాన్స్ కార్యాలయంలో వాణిజ్య వాహనదారులకు "శ్రీ ఆరంభం" పేరుతో ఉచిత వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుత ఎంవీఐలు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓవర్ లోడ్, రహదారి భద్రత, వాహనాలకు వెనుక రేడియం స్టిక్కర్లు ఏర్పాటు, వేగం నియంత్రణ, లైసెన్స్, బీమా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఓవర్ లోడ్ వల్ల ఇంజన్ సామర్థం దెబ్బతింటుందని, టైర్లు అరిగిపోతాయని సూచించారు. శ్రీ రామ్ ఫైనాన్స్ ఏపీ ఒరిస్సా స్టేట్ హెడ్, ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో తమ సంస్థ మొదటి బ్రాంచ్ స్థాపించి 54 సంవత్సరాలు అయిందని గుర్తు చేశారు. మొత్తం రూ.3 లక్షల కోట్ల టర్నోవర్ తో సంస్థ దినదినాభివృద్ధి చెందుతుందని సూచించారు. తమ సంస్థ చైర్మన్ త్యాగరాజన్ చిన్న లారీ యజమానులకు మేలు చేయాలనే సంకల్పంతో శ్రీరాం ఫైనాన్స్ స్థాపించారని వివరించారు. తమ సంస్థలో రుణ గ్రహీతలు అందరికీ బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్స్ నాగేంద్ర, ప్రసాద్, బిజినెస్ యూనిట్ హెడ్ మొగలేశ్వరావు , జోనల్ బిజినెస్ హెడ్ గోపాల్ రావు, జోనల్ సేల్స్ హెడ్ రమేష్, రీజినల్ బిజినెస్ హెడ్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పర్యవేక్షించిన మున్సిపల్ కమీషనర్

**తెనాలి మున్సిపాలిటీ, ఏప్రిల్4,(ప్రభాతవార్త):** మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, శనివారం పట్టణంలో అభివృద్ధి పనులు స్వయంగా పర్యవేక్షణకై విస్తృతంగా పర్యటించారు. భవనం వారి వీధి ,గోలి డొంక ,బోస్ రోడ్ లోని సీతాంబ హోటల్ ఏరియా లో జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను, కాలువ నిర్మాణ పనులను, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పనులు వేగవంతం చేయాలని, పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటులు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పట్టణంలోని 23,24, వార్డులలో పర్యటించారు. పినపాడు లోని పోతురాజు




వీధి, తాడిబోయిన వారి వీధులలో కాలువ నిర్మాణ్నా మంజూరైన ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదనీ సిబ్బందిని అడిగారు. రోడ్లపై గేదలు కట్టివేసి రోడ్లపై అపరిశుభ్రం చేయడాన్ని గమనించిన కమిషనర్ వారినుండి అపరాధ రుసుం విధించాలని శానిటరీ సెక్రటరీలను ఆదేశించారు. అనంతరం శాంతినగర్ ఒకటో లైన్ లోని కల్వర్టును పరిమిరోడ్లో గల ప్రధాన మురుగునీటిపారుదల కాలువను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రెండు గేట్ల మధ్య నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను, 23వ వార్డులోని రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ రోడ్డు నిర్మాణం పై ఇంజనీరింగ్ శాఖ అధికారులతో చర్చించారు. ఆయా ప్రాంతాల్లో మంజూరైన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. కమీషనర్ వెంట గుమ్మడి ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబు, ఎమినిటీ సెక్రటరీలు, శానిటరీ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంసెట్,నీట్ పరీక్షా విధానం పై అవగాహనా సదస్సు

**తెనాలి టౌన్,ఏప్రిల్4,(ప్రభాతవార్త):** ఎంసెట్ మరియు నీట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం, పరీక్ష విధానం పై అవగాహన కల్పించటానికి జెవిఎస్ క్రాంతి కోచింగ్ సెంటర్



ఆధ్వర్యంలో పట్టణంలోని జేఎంజే కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంసెట్ మరియు నీట్ పరీక్షల్లో ,150 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ఎంపీసీ లో ప్రథమ స్థానం సాధించిన వై. వెంకటలక్ష్మి అదేవిధంగా బైపిసి గ్రూపులో ద్వితీయ స్థానం సాధించిన ఎన్. కారుణ్య, తృతీయ స్థానం సాధించిన పావని దుర్గాబాయి లకు, పుస్తకాలు నగదు బహుమతులు పంపిణీ చేశారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించటానికి విద్యార్థుల కు కావలసిన పరిజ్ఞానం మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి కోచింగ్ సెంటర్ డైరెక్టర్, జెట్టి విజయ శేఖర్, జేఎంజే కళాశాల ప్రిన్సిపాల్ శాంత్రో సెక్టర్, టి. పద్మిని, ఎస్. లోకేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మోడల్ టెస్ట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు.

# కౌలు రైతు సంఘం జిల్లా మహాసభలనుజయప్రదం చేయండి

**పెదనందిపాడు ఏప్రిల్ 4(ప్రభాతవార్త) :** ఈ నెల 9వ తేదీ పెదకాకానిలో జరిగే కౌలు రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, కౌలు రైతు సంఘం పెదనందిపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు కందుల శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర ఒక ప్రకటనలో రైతులను కోరారు. శనగలు, మొక్కజొన్నలు మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వ మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# మొక్కజొన్న మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు ధర్నా

**పెదనందిపాడు ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)** ప్రభుత్వం మొక్కజొన్న ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని కోరుతూ నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పెదనందిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా వెంకయ్య చౌదరి నేడు ఒక ప్రకటనలో రైతు సంఘాల నాయకులను కోరారు.

# నూతనంగా నెట్‌కేఫ్ ప్రారంభం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణం శరభయ్య గ్రౌండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఏ ఎస్ నెట్ కేఫ్ ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. నియోజకవర్గ, పట్టణ, వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయాలను సమాజంలోకి తీసుకెళ్తాం

## -వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు

**యడ్లపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** రెండోవ రోజు కొనసాగిన నాటికల పోటీలు సుందరయ్య ఆశయాలను కళారూపాల ద్వారా సమాజంలోకి తీసుకెళ్తామని కళానిలయం స్థాపక అందుకే చేసినట్లు తెలుగు నాటక కళాపరిషత్‌ల సమ్మేళన సంఘం వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు చెప్పారు. యడ్లపాడులో పుచ్చలపల్లి సుందరయ్య కళా నిలయం 23వ జాతీయస్థాయి ఆహ్వాన నాటికల రెండోరోజు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండున్నర దశాబ్దాలుగా దాతలు, కళాభిమానులు తమ కళాసేవారాధనకు ఎంతగానో సహకరించడం వల్లనే ఏటికేడు నాటక రంగానికి పూర్వవైభవం తెచ్చేలా ఎన్నో మార్పులు చేసుకుంటూ వీటిని నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజుల పాటు రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన ఉత్తమోత్తమ ప్రదర్శలను ఎంపిక చేసి ఇక్కడకు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి నాటకం ప్రస్తుత సమాజంలోని సమస్యల్ని ఆవిష్కరిస్తూ వాటికి చక్కని పరిష్కారాన్ని ఇచ్చేవిగా రసజ్ఞ ప్రేక్షకులకు ఆలోచన కలిగిస్తున్నాయన్నారు. పరిషత్ నిర్వహణలోనూ, కళాకారులకు అందించే సహకారంలో ఎక్కడా రాజీ పడే ప్రశక్తి లేదన్నారు. దేశంలో తొలిసారిగా ప్రేక్షకులకు కూపన్‌లతో ప్రవేశం కల్పించి, రోజుకు 40 మందికి బహుమతులు అందిచడం, అలాగే అల్పాహారం ఆతిధ్యం అందించే ఏకైక పరిషత్ తమదే కావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా గ్రామస్తులే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కళాభిమానులు, నాటక పరిషత్తుల నిర్వాహకులు రోజుకు 2500 మంది రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ముందుగా పరిషత్ నిర్వాహకులు, న్యాయనిర్ణేతలు దాతలు కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించగా, అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులు తమ అభ్యుదయ గీతాలతో సుందరయ్యకు కళాంజలి సమర్పించారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు



జరుగుల రామారావు, నూతలపాటి కాళిదాసు, ఆలోకం పెద్దబ్బయ్య, అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, ఉపాధ్యక్షులు జరుగుల శంకర్రావు, ప్రధాన కార్యదర్శి ముత్తవరపు రామారావు, కార్యదర్శి నూతలపాటి మాధవరావు, సహాయ కార్యదర్శి చెరుకూరి సృజన, కోశాధికారి షేక్ బాజి, సభ్యులు నంబూరి శ్రీనివాసరావు, ముత్తవరపు పద్మారావు, పోపూరి



అనంతలక్ష్మి, చెన్నుపాటి హనుమంతరావు, కల్లూరి సులోచన, తోకల కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, కట్టా శ్రీహరి, సాంబశివరావు, పోపూరి శివరామకృష్ణ, జగన్, మాణిక్యమ్మ, మానుకొండ రామారావు ఉన్నారు. అనంతరం నాటిక ప్రదర్శనలు నిర్వహించారు.

# చేతి వ్రాత పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన ఎల్ఎంహెచ్ స్కూల్ విద్యార్థులు

**పెదనందిపాడు, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త)** ఒంగోలు పివిఆర్ పబ్లికేషన్స్ వారు పెదనందిపాడు లయన్స్ మాంటిస్సోరి పాఠశాలలో ఒకటి నుండి 10వ తరగతి విద్యార్థుల వరకు నిర్వహించిన చేతి వ్రాత (ఆంగ్లం) పోటీలలో 24 మంది విద్యార్థులు మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్స్ పత్రాలను సాధించారు. మరో 24 మంది విద్యార్థులు రెండవ బహుమతిగా సిల్వర్ మెడల్స్ ప్రశంసా పత్రాలను సాధించారు. గెలుపొందిన విద్యార్థులందరికీ ఒంగోలు పివిఆర్ పబ్లికేషన్ సంస్థ వారు మెడల్స్ ను ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పోటీలను గెలుపొందిన విద్యార్థులను పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి శేషగిరిరావు. అధ్యక్షులు అరవపల్లి కృష్ణ .సెక్రెటరీ కరస్పాండెంట్ ముద్దన నగరాజుకుమారి. ప్రిన్సిపల్ కిరణ్ జోష్. వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ సేభాష్టియన్. నరేష్ .బాజీ మున్ని. పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.



# గుంటూరు జిల్లా కలెక్టర్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ వందనా దేవి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా నూతన కలెక్టర్‌గా నియమిత లైన సాయి కాంత్ వర్మను శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ భీమనేని వందనా దేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతన కలెక్టర్‌ను ఆమె అభినందించారు.



# సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయంలో కాంట్రాక్ట్ పోస్టులకు ఏప్రిల్ 10న ఇంటర్వ్యూలు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయంలో కాంట్రాక్ట్ పోస్టుల భర్తీ కొరకు ఏప్రిల్ 10 తేదిన వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జగదీష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పోస్ట్ ల వివరాలను వెల్లడించారు. పిజిటి (బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, హిందీ, ఇంగ్లీష్) ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూ పాల్గొనదలచిన వారు పీయం శ్రీ కేంద్రీయ విద్యాలయం సత్తెనపల్లి 942026 న దరఖాస్తు చేసుకొనవచ్చును. ఆన్లైన్లో అప్లై చేసుకోనిదల్చిన వారు. SAMVIDA SATHI portal (https://samvida-sathi.kvs.gov.in) వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు...

# పర్చూరు తహశీల్దార్ కారు బీభత్సం

## - పసుమర్రు మలుపు వద్ద మరో ప్రాణం బలి! -మృత్యుపాశంగా పసుమర్రు మలుపు

**చిలకలూరిపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** అది రోడ్డు మలుపు కాదు, సాక్షాత్తూ ప్రాణాలు తీసే యమపాశంలా మారిందని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామ సమీపంలోని టర్నింగ్ వద్ద మృత్యుమృదంగం కొనసాగుతూనే ఉంది. తాజాగా జరిగిన మరో ఘోర ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.



**నెత్తురోడిన రహదారి:**

అసలేం జరిగిందంటే..

నాలుగు రోజుల క్రితమే ఇక్కడే ఒకే రోజు రెండు ప్రమాదాలు జరిగాయి. ఆ భయం జనాల కళ్లల్లోంచి ఇంకా పోకముందే, శనివారం పసుమర్రు మలుపు వద్ద మరో ప్రాణం గాల్లో కలిసిపోయింది. అతివేగంగా దూసుకొచ్చిన ఓ కారు.. ద్విచక్ర వాహనాన్ని అత్యంత బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న పసుమర్రు గ్రామానికే చెందిన మైల సుధాకర్ తీవ్ర గాయాలపాలై, రక్తపు మడుగులో గిలగిలలాడుతూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.

**కలకలం రేపుతున్న కారు వివరాలు**

:ఈ ఘోర ప్రమాదానికి కారణమైన కారు పర్చూరు మండలానికి చెందిన తహసీల్దార్‌ది కావడంతో స్థానికంగా ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రమాద తీవ్రతకు సుధాకర్ ప్రయాణిస్తున్న బైక్ నుజ్జునుజ్జు అయింది. కళ్లెదుటే తిరిగిన మనిషి విగతజీవిగా మారడంతో సుధాకర్ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పసుమర్రు గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

**డెత్ జోన్‌గా మలుపు:** అధికారుల నిర్లక్ష్యమే కారణమా?: వారంలో మూడు ప్రమాదాలు జరిగినా అధికారుల్లో ఏమాత్రం చలనం లేకపోవడంపై గ్రామస్థులు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతం తరచూ ప్రమాదాలకు నిలయంగా మారడానికి ప్రధాన కారణాలు:

**హెచ్చరికల లేమి:** అత్యంత ప్రమాదకరమైన మలుపు వద్ద కనీస సూచికలు, సిగ్నల్ బోర్డులు లేకపోవడం.

రాకాసి వేగం: ఇది ప్రధాన రహదారి కావడంతో, మలుపు ఉందన్న స్పృహ లేకుండా డ్రైవర్లు వాహనాలను మితిమీరిన వేగంతో నడపడం. రాత్రివేళ చీకటి, సరైన బ్లింకర్లు, రేడియం రిఫ్లెక్టర్లు లేకపోవడం వల్ల రాత్రి పూట వాహనదారులకు మలుపు సరిగా కనిపించకపోవడం.

**అధికారుల ఉదాసీనత:** వరుసగా యాక్సిడెంట్లు జరుగుతున్నా, ఆర్ అండ్ బీ , పోలీస్ శాఖలు శాశ్వత పరిష్కారం దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం. అధికారులు స్పందించి అక్కడ వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఎన్నిసార్లు మొత్తుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంకెంత మంది అమాయకుల రక్తం చిందితే ఈ అధికారులు నిద్ర నుంచి మేల్కొంటారేమో అని అంటున్నారు.

**స్థానికుల ఆవేదన, తక్షణ చర్యలే శరణ్యం:**

ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, పోలీసు మరియు రవాణా శాఖ అధికారులు మొద్దునిద్ర వీడాలి. పసుమర్రు మలుపు వద్ద ప్రమాదాల నివారణకు తక్షణమే స్పీడ్ బ్రేకర్లు, రేడియం రిఫ్లెక్టర్లు, డేంజర్ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు

## న్యాయపీఠంపై చిలకలూరిపేట యువతి యమున

**చిలకలూరిపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తండ్రి నడిచిన బాటలోనే నడుస్తూ, ఆయన ఆశయాలను తన లక్ష్యంగా మార్చుకుంది. చిలకలూరిపేట పట్టణానికి చెందిన యువ న్యాయవాది సాతులూరి యమున సివిల్ జడ్జిగా ఎంపికై, పట్టణ గౌరవాన్ని రాష్ట్రస్థాయికి తీసుకెళ్లారు.



**తండ్రి అడుగుజాడల్లో**

చిలకలూరిపేటలో ప్రముఖ న్యాయవాదిగా సేవలందిస్తున్న సాతులూరి భాగ్యరావు కుమార్తె యమున, చిన్నప్పటి నుండి తండ్రిని స్ఫూర్తిగా తీసుకున్నారు. కేఎల్ యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి పూర్తి చేసిన తర్వాత, బయట ఎక్కడో కాకుండా తన తండ్రి వద్దే జూనియర్ న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. గత రెండేళ్లుగా కోర్టు పరిసరాల్లో న్యాయశాస్త్రంలోని మెళకువలను క్షుణ్ణంగా అభ్యసించారు.

**ఓటమే విజయానికి సోపానం**

:లక్ష్యం పెద్దదైనప్పుడు ఆటంకాలు ఎదురవ్వడం సహజం. మొదటి ప్రయత్నంలో తృటిలో అవకాశం చేజారినా యమునా అధైర్యపడలేదు. తండ్రి ఇచ్చిన ప్రోత్సాహంతో, తన లోపాలను సరిదిద్దుకుని రెండో ప్రయత్నం లో పట్టుదలతో పరీక్ష రాశారు. ఫలితం.. ఆమెను నేడు న్యాయమూర్తిగా నిలబెట్టింది.

**తండ్రి కళ్ళల్లో ఆనందభాష్పాలు, భావోద్వేగాలుం**

కుమార్తె సాధించిన ఈ ఘనతపై తండ్రి భాగ్య రావు ఆనందానికి అవధులు లేవు. "ఒక న్యాయవాదిగా నా కుమార్తెను జడ్జిగా చూడటమే నాకు నిజమైన గర్వకారణం. ఆమె కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది" అంటూ ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.

**శుభాకాంక్షల వెల్లువ:**

సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి, కఠోర శ్రమతో సివిల్ జడ్జిగా ఎంపికైన యమునను చూసి చిలకలూరిపేట వాసులు మురిసిపోతున్నారు. పట్టణ ప్రముఖులు, తోటి న్యాయవాదులు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్వలి ఆమె నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ తరం యువతకు, ముఖ్యంగా విద్యార్థినులకు యమున విజయం ఒక గొప్ప స్ఫూర్తి అని కొనియాడారు.

# ఏపీ చీఫ్‌విప్ జీవీ విదేశి పర్యటన విజయవంతం

**వినుకొండ,ఏప్రిల్4,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కుటుంబసభ్యులతో కలిసి చేపట్టిన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా క్రైస్ట్‌చర్చ్‌లో జీ.వీ ఆంజనేయులు ఆయన కుటుంబసభ్యులను ఎన్నారై వింగ్



ప్రెసిడెంట్ నల్లదిమ్ము కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా వీడ్కోలు పలికారు. విదేశీ పర్యటనలో జీ.వీ తో పాటు ఆయన సతీమణి లీలావతి, కుమారుడు హరీష్, కోడలు సత్య హరీష్, మనవడు ఆర్యవీర్ పాల్గొన్నారు. వీడ్కోలుకు ముందు ఏర్పాటు చేసిన ఆత్మీయ అల్పాహార విందులో ప్రవాసాంధ్రులు జీ.వీ దంపతులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

# ఘనంగా సీతారాముల మహోత్సవాలు

**చిలకలూరిపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా పట్టణంలో చిన్న రథం తిరుణాల ఊరేగింపు సందర్భంగా ఆలయ కమిటీ పత్యేక ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకట కుమారి హాజరయ్యారు. అనంతరం కమిటీ దుశ్శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిటీ ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీరాములవారి ఊరేగింపును వెంకట కుమారి ప్రారంభించారు.

# అయ్యా ముఖ్యమంత్రి గారు...తిరుమల పవిత్రతను కాపాడండి..

## టీటీడీ చైర్మన్ ను వెంటనే తొలగించాలి. వైకాపా నేతల డిమాండ్.

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** దేశంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. శనివారం నియోజకవర్గంలోని గుంటూరు రూరల్ మండలం, నల్లపాడు



గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తిరుమల పవిత్రతను కాపాడుతూ బిఆర్ నాయుడుని వెంటనే చైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. వైయస్సార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ వ్యవహారశైలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. టిటిడి పవిత్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదని, ఉద్దేశపూర్వకంగానే తిరుమల పవిత్రతను గంగ కలిపేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఒక నీచుడిని వెంటబెట్టుకొని తిరుగుతున్నాడని ఇలాంటి వాళ్ల వల్ల ఆలయ పవిత్రత గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థాన క్షేత్రపాలక మండలి చైర్మన్ గా ఉన్న బిఆర్ నాయుడు ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన తీరు ఆవేదన కలిగిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బియర్ నాయుడు పై ఇన్ని ఆరోపణలు వచ్చిన చంద్రబాబు నాయుడు అతగాడిని వెనకేసుకురావడం ఆంతర్యమేమని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంతటి వారైనా, ఏ స్థాయిలో ఉన్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిని వదిలిపెట్టేది లేదంటూ ప్రగల్బాలు పలికే చంద్రబాబు నాయుడు బిఆర్ నాయుడు విషయంలో ఎందుకు వెనకడుకు వేస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తూ, అశ్లీల అసభ్యకర వ్యవహారాలకు పాల్పడుతున్న చైర్మన్ ను వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో వైసీపీ నేతలు నిరసన చేపట్టారు. శ్రీవారి పవిత్రతను కాపాడే పదవిలో ఉండి, బూతురోత కార్యక్రమాలకు పాల్పడటం సిగ్గుచేటని బలసాని విమర్శించారు. పవిత్ర పదవికి కళంకం తెచ్చిన చైర్మన్ వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన చైర్మన్ ను వెనకేసుకొస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరును నేతలు తీవ్రంగా ఖండించి, ధ్వజమెత్తారు. అకృత్యాలను ప్రశ్నిస్తున్న వారిపై కక్షపూరితంగా దాడులు చేస్తూ, కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్యని ఆవేదన వ్యక్తంచేశారు. టిటిడి చైర్మన్ పదవికి ఎలాంటి దురాల వాట్లు లేని వ్యక్తిని, దేవస్థానం పవిత్రతను కాపాడే మంచి వ్యక్తిని పదవిలో నియమించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలి

**మంగళగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వ్యవహారశైలిపై మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పిలుపు మేరకు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళగిరి పట్టణం ఘాట్ రోడ్డు లోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో వెంకటేశ్వర స్వామికి బీఆర్ నాయుడు టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నాడని ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైఎస్సార్సీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ హైందవ ధర్మం పట్ల, తిరుమల సంప్రదాయాల పట్ల అవగాహన లేని వ్యక్తులను టీటీడీ చైర్మన్ వంటి అత్యున్నత పదవిలో కొనసాగించడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించి టీటీడీ పవిత్రతను కాపాడాలని వైఎస్సార్సీపీ నాయకుల డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో



తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల సోమి రెడ్డి, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివ గోపయ్య తదితరులు పాల్గొన్నాయి.

# హ్యాకథాన్లు భవిష్యత్తులో స్టార్టప్‌లకు పునాది వేస్తాయి..

## మలినేని కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్లు

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** సాంకేతిక విద్యార్థులకు హ్యాకథాన్లు భవిష్యత్తులో స్టార్టప్‌లకు పునాది వేస్తాయని మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు పేర్కొన్నారు. మండలంలోని పుల్లడుగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం



ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 36 గంటల లాట్ హ్యాకథాన్ ఆన్ ఏఐ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు పాల్గొని మాట్లాడుతూ..విద్యార్థులు సాంకేతికతను వినియోగించి సమాజ సమస్యలకు పరిష్కారాలు అందించాలనే దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి హ్యాకథాన్లు భవిష్యత్తులో స్టార్టప్ లకు పునాది వేస్తాయని తెలిపారు. 36 గంటల హ్యాకథాన్ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచన, సమస్య పరిష్కరణ నైపుణ్యాలు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై ఆసక్తిని పెంపొందిస్తూ ఘన విజయాన్ని సాధించారని వివరించారు.ఈ హ్యాకథాన్‌లో మొత్తం 130 మంది విద్యార్థులు 28 జట్టులుగా పాల్గొన్నారని తెలిపారు. వ్యవసాయం, ఆరోగ్యం, స్మార్ట్ సిటీలు, భద్రత వంటి వివిధ రంగాల్లో ఉన్న వాస్తవ సమస్యలకు విద్యార్థులు ప్రోటోటైప్ విధానంలో వినూత్న పరిష్కారాలను రూపొందించి ప్రదర్శించారని చెప్పారు. వారి ఆలోచనల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం స్పష్టంగా కనిపించాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిత్య యూనివర్సిటీ ఇన్క్యుబాషన్ హెడ్ టి.చరణ్ సంజీవ్, టెక్కీ బోట్ సీఈవో వెంకటరెడ్డి హాజరై జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. వీరు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి, వాటి వినియోగిత, ఇన్నోవేషన్ మరియు మార్కెట్ అవకాశాలపై సూచనలు అందించారు. స్టార్టప్ ఎకోసిస్టమ్, ఇంక్యుబేషన్ అవకాశాలు మరియు ప్రాజెక్టులను ఉత్పత్తులుగా మార్చే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, టీమ్‌వర్క్, టైమ్ మేనేజ్‌మెంట్ మరియు ప్రాబ్లమ్ సాల్వింగ్ నైపుణ్యాల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈసీఈ హెచ్ఓడి డాక్టర్ డి. విజయసారథి మాట్లాడుతూ..ఈ హ్యాకథాన్ విజయవంతంగా నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చేస్తూ, లాట్ మరియు ఏఐ రంగాల్లో విద్యార్థులు మరింతగా పరిశోధన చేయాలని, రూపొందించిన ప్రోటోటైప్స్‌ను ప్రాక్టికల్ ఉత్పత్తులుగా అభివృద్ధి చేయాలని ప్రోత్సహించారు. ఈ పోటీలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు రూ.20 వేలు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. పాల్గొన్న విద్యార్థులందరిని కళాశాల చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు పుల్లడిగుంటలో

# ఉచిత కంటి వైద్య శిబిరం

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండలంలోని పుల్లడిగుంట గ్రామం సీతారామాంజనేయ స్వామి దేవాలయం వద్ద నేడు పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ముత్తినేని శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ముత్తినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దివంగత ముత్తినేని సీతారామయ్య, లక్ష్మీకాంతం దంపతుల జ్ఞాపకార్థం మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఉచితంగా కంటి వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో పిల్లలకు, పెద్దలకు, మరియు వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని తెలియజేశారు. అలాగే గుండెజబ్బులు, రక్తపోటు, మధుమేహం మరియు ఉబ్బసం వంటి వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా అర్హులైన వైద్యుల ద్వారా శస్త్రచికిత్సకై అర్హత ధృవపత్రం తీసుకుని అవసరమైన మందులతో పాటు కంటి వైద్య శిబిరానికి హాజరుకావాలని పేర్కొన్నారు. కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే రోగులు తమ ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఓటర్ ఐడి కార్డు జిరాక్స్ కాపీ మరియు కుటుంబ సభ్యులలో ఒకరి ఫోన్ నెంబర్ తీసుకొని హాజరు కావాలని చెప్పారు. ఈ వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. కంటి సమస్యతో బాధపడుతున్న రోగులు ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షలను నిరక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు కళ్ళను పరీక్షించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో రోగులకు ఉచిత భోజన వసతితో పాటు కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేసి ఐఓఎల్ అమరు స్తారని పేర్కొన్నారు. వివరాలకు 94970 42484, 96666 77504 మొబైల్ ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు

## బొంగరాల బీడు మహాప్రస్థానం అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం

**గుంటూరు విద్య, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మహాప్రస్థానం బొంగరాల బీడు గుంటూరు అభివృద్ధి కొరకు దాతలు సహాయ సహకారాలు అందజేయాలనీ



మహాప్రస్థానం అభివృద్ధి కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. మహాప్రస్థానం కోశాధికారి కల్లూరి రమణయ్య. గౌరవనీయులు మద్దినేని చెంద్రయ్య కుమారుడు తిరుపాలు ధర్మపత్ని సుబ్బులు దంపతులు మహాప్రస్థానం అభివృద్ధి కొరకు లక్ష రూపాయలు విరాళంగా చెక్కును కమిటీకి అంద చేసినట్లు వెల్లడించారు.కమిటీ సభ్యులు .కల్లూరి రమణయ్య, కూనల మాలకొండయ్య, మద్దినేని మాలకొండలరావు, నిమ్మగడ్డ అంకమ్మ చౌదరి , జంగాలపల్లి పార్థసారథి తదితరులు ఈ సందర్భంగా విరాళం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు

## నేడు బాబూ జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ, సామాజిక విప్లవయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని, దళిత జనోద్ధారకులు, సమసమాజ స్థాపకులు స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్119వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ సైన్యం రాష్ట్ర కార్యదర్శి ఏటుకూరు విజయ్ కుమార్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు గ్రామం, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఫంక్షన్



హాల్ లో శనివారం విజయ్ కుమార్ మాట్లాడుతూ.. పరిపాలనాధ్యక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్119వ జయంతి వేడుకలను నేడు దేశవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటుందని తెలిపారు. స్వాభిమానానికి, కార్యదీక్షకు, పోరాట పటిమకు, సంస్కర్త హృదయానికి, గొప్ప నాయకత్వానికి ప్రతీక అన్నారు. అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నమని కొనియాడారు. కుల రాజకీయ వివక్షతలపై ప్రత్యేకంగా బాపు నుంచి తిరుగుబాటు బావుటా అని విశ్లేషించారు. అగ్రశ్రేణి నాయకులకు సైతం స్ఫూర్తినిచ్చే ఆదర్శ వ్యక్తిత్వమని కొనియాడారు. నేడు గుంటూరు మార్కెట్ సెంటర్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బ్రాహ్మణ సేవా సమితి వారి ఉచిత సామూహిక ఉపనయనములు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** బ్రాడీపేట 1/ 13 లో ఉన్న బ్రాహ్మణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 24వ తారీకు నాడు ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహి స్తున్నట్లు బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు శ్రీగొల్లపూడి రామకృష్ణారావు తెలియజేశారు. బ్రాహ్మణ సేవా సమితి వారు ఎన్నో సంవత్స రములుగా ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహించున్నట్టు సమితి అధ్యక్షులు తెలియజేశారు. ఈ అవకాశం బ్రాహ్మణులకు మాత్రమే అని తెలియచేశారు ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితిలో ఉప నయనముల కరపత్రముల ఆవిష్కరణ జరిగినది. ఉపనయనములు చేసుకోదలుచుకున్న వారు దరఖాస్తు సమితి కార్యాలయంలో తీసుకొని ఏప్రియల్ 20 తారీకు లోగా బ్రాహ్మణ సేవ సమితి ఆఫీసులో అందజేయవలెను అని అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి కార్యదర్శి బొప్పూడి శివరామకృష్ణ ప్రసాద్ , కోశాధికారి కర్లపాలెం బాలకృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తితిదే ధర్మకర్తల మండలి చైర్మన్‌ను బర్తరఫ్ చేయాలి

## సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానముల పవిత్రతను అపవిత్రం చేసిన తితిదే ఛైర్మన్ ఆర్ నాయుడుని బర్తరఫ్ చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి



మురళీకృష్ణ డిమాండ్ చేశారు. పతిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానముల ధర్మకర్తల మండలి చైర్మన్‌గాఉంటూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన బిఆర్ నాయుడిని తక్షణమే ప్రభుత్వ బర్తరఫ్ చేయాలన్నారు. చేబ్రోలులోని చతుర్ముఖ బ్రహ్మేశ్వరాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి అంబటి మురళీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన బిఆర్ నాయుడిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెనుకేసుకురావడం సరైన విధానం కాదన్నారు. ప్రపంచ వ్యాప్త హిందూ భక్తులు, నెటిజన్ల విమర్శలను పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బిఆర్ నాయుడిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ మౌలాలి, దేవరకొండ గోపి, శ్రీరామిరెడ్డి, పీర్‌సాహెబ్, చింతలపూడి మురళీకృష్ణ,మరియరాణి, నియోజకవర్గంలోని వివిధ విభాగాల నాయకులు, ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనతోనే గుర్తింపు

## ఎస్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు

**పొన్నూరు, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** సత్ప్రవర్తనతోనే సమాజంలో ఏ వ్యక్తి అయిన గౌరవింపబడతాడని, ప్రతి విద్యార్థి ఆ విధంగా గుర్తింపు పొందేందుకు ప్రయత్నం చేయాలని ఎస్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు అన్నారు. స్థానిక సాయినగర్‌లోని స్కూల్‌లో శనివారం జరిగిన ఫేర్‌వెల్, థ్యాంక్స్ గివింగ్ పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ మనిషైనా సమాజంలో గుర్తింపు, గౌరవాలను పొందాలంటే తప్పనిసరిగా ప్రవర్తనే ప్రధానకారణమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించుకొని ముందుకు సాగాలి ్స న అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు, సామాజిక స్పృహ, లోకజ్ఞానం వంటి వాటిపై కూడా పట్టు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యసాధనతోనే ముందుకు సాగాలన్నారు. ప్రతి విద్యార్థి కలలు కనాలని, వాటిని సాకారం అయ్యేవరకు విశ్రమించకూడదని అబ్దుల్ కలాం చెప్పిన సూక్తిని గుర్తు చేశారు. సమస్యలు వచ్చినప్పుడు వాటిని చూసి పారిపోకుండా, వాటికి ఎదురు నడిచి అనుకున్నది సాధించాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకున్న విద్యార్థికి లక్ష్యం తప్ప ఏమీ కనబడకూడదన్న విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తొమ్మిద తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. పదవ తరగతి విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కృతజ ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా



పాఠశాలలో వారి అనుభవాలను, వ్యవహరించిన తీరు తదితర విషయాలపట్ల పలువురు విద్యార్థులు మాట్లాడారు. అనంతరం కరస్పాడెంట్ కొలిపర్తి బాపారత్నం, స్కూల్ ఇంచార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

# సహకరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు

### -తాజా మాజీ సర్పంచి చుండూరు వీరయ్య



**పొన్నూరు, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాళ్ళపాలెం సర్పంచిగా ఐదు సంవత్సరాలు ప్రజలందరి సహాయ సహకారాలతో కొనసాగడం, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధిలో తనవంతు భాగస్వామి కావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తాళ్ళపాలెం గ్రామం తాజా మాజీ సర్పంచి చుండూరు వీరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాళ్ళపాలెం సర్పంచిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మీరు రుణాన్ని ఎన్నటికీ తీర్చుకోలేనిదన్నారు. గ్రామ ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో గ్రామాన్ని ఎన్నడూ లేని విధంగా అతి తక్కువ సమయంలో అభివృద్ధి వైపు తీసుకెళ్ళడం జరిగిందన్నారు. రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయి, కానీ ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానం మాత్రం శాశ్వితంగా ఉంటుందన్నారు. నా ఐదేళ్ళ ప్రయానాన్ని అత్యంత తృప్తిగా, నిబద్ధతతో నిర్వహించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఐదేళ్ళ కాలంలో తనకు సహకరించిన వార్డు సభ్యులకు, అన్ని శాఖల అధికారులకు ప్రతి ఒక్కరికీ కృజుతలు తెలిపారు.

# కళలకు కాణాచి తెనాలి పేరు సార్థకం చేసిన "కాటూరి ఆర్ట్ గ్యాలరీ"

**తెనాలి టౌన్ ఏప్రిల్4(ప్రభాతవార్త):** ఖకళలకు కాణాచి తెనాలిఖ అనే పేరు ని సార్థకం చేస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో శిల్పకళా నైపుణ్యంలో



ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిన కాటూరి ఆర్ట్ గ్యాలరీ అధినేత కాటూరి వెంకటేశ్వరరావు ఆయన తనయుడు రవిచంద్ర, శ్రీహర్ష లను ప్రత్యేకంగా అభినందించాల్సిన అవసరం ఉందని మాజీమంత్రి రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నన్నపనేని రాజకుమారి పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని ఆటో నగర్ లో గల కాటూరి ఆర్ట్ గ్యాలరీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా, అంబేద్కర్ విగ్రహాల ప్రత్యేక ప్రదర్శనను దళిత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి, ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అదే విధంగా,ఉగాది2026 సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శిల్పి కాటూరి రవిచంద్ర అందుకున్న సందర్భంగా, సూర్య శిల్పశాల సిబ్బంది రవిచంద్ర ని పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి,నన్నపనేని రాజకుమారి,వీరవల్లి మురళి,కనగాల నాగభూషణం పాల్గొన్నారు.ఈ సందర్భంగా నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ,"కళలకు కాణాచి తెనాలి" అనే పేరును నిలబెట్టే విధంగా కాటూరి కుటుంబం చేస్తున్న శిల్పకళా సేవలు అభినందనీయమని అన్నారు. ప్రతి శిల్పంలో జీవం కనిపించేలా ఉండటం వారి ప్రత్యేకత అని పేర్కొన్నారు. కాటూరి రవిచంద్ర తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ శిల్పకళను అభివృద్ధి చేస్తూ రాష్ట్ర స్థాయిలో ఉగాది పురస్కారం అందుకోవడం గర్వకారణమని తెలిపారు.అలాగే అంబేద్కర్ విగ్రహాలను విభిన్న పరిమాణాలు, భంగిమలలో ప్రదర్శించడం ఎంతో ఆకర్షణీయంగా ఉందని ప్రశంసించారు. కాటూరి వెంకటేశ్వరరావు శిల్పకళా వారసత్వాన్ని ఉన్నత స్థాయిలో కొనసాగిస్తున్న రవిచంద్ర, శ్రీహర్షలను అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి అవార్డులు కూడా అందుకోవాలని ఆకాంక్షించారు.ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల ప్రతిరూపాలను అచ్చు గుద్దినట్టు యథార్థంగా రూపొందించడం గొప్ప శిల్పకళ అని అన్నారు. కాటూరి ఆర్ట్ గ్యాలరీ వారు ఈ కళను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే సామర్థం కలిగినవారని అభిప్రాయపడ్డారు. అలాగే ఉగాది పురస్కారాన్ని అందుకున్న కాటూరి రవిచంద్రని అభినందించి సత్కరించారు.వీరవల్లి మురళి మాట్లాడుతూ, దాదాపు 35 సంవత్సరాలుగా శిల్పకళలో కాటూరి వెంకటేశ్వరరావు అంకితభావంతో చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. వారి కుమారులు రవిచంద్ర, శ్రీహర్షలు కూడా శిల్పకళలో ప్రతిభను కనబరచడం హర్షనీయం అన్నారు. రవిచంద్ర,ఉగాది పురస్కారాన్ని అందుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయస్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కాటూరి వెంకటేశ్వరరావు, కాటూరి రవిచంద్ర మాట్లాడుతూ, సూర్య శిల్పశాల మరియు కాటూరి ఆర్ట్ గ్యాలరీలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రయాణంలో భాగమైన సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోర్టు ఆదేశాలతో నిలిచిన కన్యకాపరమేశ్వరి దేవస్థాన పాలకవర్గ ఎన్నికలు

**తెనాలి మున్సిపాలిటీ, ఏప్రిల్4,(ప్రభాతవార్త):** పట్టణంలోని బోస్ రోడ్డులో వేంచేసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పాలకవర్గ ఎన్నికలను కోర్టు ఆదేశాలతో నిలుపుదల చేశారు. ఏప్రియల్ 26న పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాల్సిన తరుణంలో, దేవస్థాన కమిటీ జీవితకాల సభ్యుడు గుండా పిచ్చయ్య కోర్టును ఆశ్రయించడంతో తెనాలిలోని 11వ జిల్లా అదనపు కోర్టు మధ్యంతర ఆదేశాలతో తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు ఎన్నికల అధికారి సాధు ప్రతాప్ తెలిపారు. పాలకవర్గ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల లిస్టులో అవకతవకలు జరిగినట్లు,గత కమిటీ నిర్ణయాల్లో తేడాలు ఉన్నట్లు దేవస్థాన కమిటీ జీవితకాల సభ్యుడు గుండా పిచ్చయ్య న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన పాలకవర్గానికి నామినేషన్ల ప్రక్రియ శనివారంతో ముగియనుండగా,మొత్తం 41 నామినేషన్లు వచ్చినట్లు, ప్రధానంగా మూడు ప్యానల్ లు ఈ పోటీలో పాల్గొంటున్నట్లు ఎన్నికల అధికారి సాధు ప్రతాప్ తెలిపారు. గత పాలకవర్గం నూకల వేణుగోపాలరావు సారధ్యంలో మళ్లీ పోటీకి నిలువగా వారికి ప్రత్యర్థిగా మాజీ మున్సిపల్ చైర్మన్ పెండేలా వెంకట్రావు సారధ్యంలో మరొక ప్యానల్ పోటీకి



దిగింది అయితే అనూహ్యంగా పట్టణంలో ప్రముఖ ఆర్యవైశ్య నాయకుడు శశి ప్రొవిజన్స్ అధినేత ఉప్పల వరదరాజులు తన వర్గంతో మూడో ప్యానెల్ తరఫున పోటీలో నిలబడటం విశేషం. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి సాధు ప్రతాప్ మాట్లాడుతూ కోర్టు ఆదేశాలతో ఎన్నికలను నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**తెనాలి టౌన్, ఏప్రిల్4,(ప్రభాతవార్త):** మాజీ మంత్రి,శాసనమండలి సభ్యులు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ జన్మదినం సందర్భముగా,శనివారం పట్టణంలోని చెంచుపేట స్టేట్ బ్యాంక్ ఇండియా వద్ద,రోటరీ క్లబ్ అఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యం లో,కీర్తిశేషులు ఆలపాటి శివరామకృష్ణయ్య చలి వేంద్రాన్ని, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా, ఎంఎల్సి



ఆలపాటి చేతులమీదుగా, బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ అంటేనే మనందరికీ ముందుగా సేవ గుర్తుకు వస్తుందని సమాజంలో రోటరీ క్లబ్ ఒక భాగమైందని సామాజిక సేవలో తమ బాధ్యతను గుర్తించి ప్రజలకు సేవా భావంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న రోటరీ క్లబ్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించాలని సమాజానికి స్ఫూర్తినిచ్చే వారి సేవకు వెలకట్టలేమన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ , ఫాస్ట్ ప్రెసిడెంట్ ఈదర శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు కోగంటి రోహిత్, పాలడుగు శ్రీనివాసరావు, వేంపాటి వేణు, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకపఠనంతో విజ్ఞానం పెరుగుతుంది

### జిల్లా గ్రంథాలయచైర్మన్ వందనాదేవి

**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్4,(ప్రభాతవార్త):** పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని, గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని,నేటి ఆధునిక యుగంలో కూడా విద్య, వైజ్ఞానిక సమాచారం గ్రంథాలయాల ద్వారానే సమాజానికి చేరుతుందని, గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనాదేవి పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని కొత్తపేటలో గల మహిళా,బాలల గ్రంథాలయాన్ని సందర్శించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులకు పుస్తక పఠనాన్ని అలవాటు చేసి తద్వారా నేటి పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడటానికి కావలసిన సమాచారం మరియు వారి



మనోవికాసానికి గ్రంథాలయాలు తోడ్పడతాయన్నారు.ఈ సందర్భంగా, గ్రంథాలయంలోని పుస్తక విభాగము ప్రత్యేక విభాగం డిజిటల్ లైబ్రరీ సెక్షన్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత సిబ్బంది పాల్గొన్నారు.

